

# ఆది భారతీయులు

## History Of the Untouchables

పిల్లి రాంబాబు

34
12858

ప్రథమ ముద్రణ : ఏప్రియల్

ప్రతులు : 1000

హక్కులు : రచయిత్రివి

వెల : 35/- రూపాయిలు

ప్రతులకు : శ్రీమతి పిల్లి విజయకుమారి
"రాజగృహ"
అఫీషియల్ కాలని
రామచంద్రపురం - 533 255.

కవర్ పేజి : ఆర్. కృష్ణరావు, రామచంద్రపురం

డి. టి. పి. &
ఆఫ్‌సెట్ ప్రింటింగ్ : చంద్రాగ్రాఫిక్స్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్
రామచంద్రపురం.

కవర్ పేజి డిజైనర్ : ఫోటోమ్యాజిక్, మండపేట

# ఆది భారతీయులు


రచయిత

పిల్లి రాంబాబు

యుగయుగాలుగా దాస్యశృంఖలాలతో మగ్గిపోతున్న పీడిత వర్గాలను
నా జీవిత కాలంలో పాలకులుగా చూడాలి. అదే నా జీవిత లక్ష్యం

\- అంబేద్కర్

అంకితం.........



72,858

కీ॥శే॥ పిల్లి సాహేబు

"ఆది భారతీయులు" స్ఫూర్తి ప్రదాత, నిరంతర శ్రమ జీవి, శాంతి

కాముకులు మానాన్న గారి పాదపద్మములకు ప్రేమతో...

# కృతజ్ఞతలు

"ఆదిభారతీయులు" గ్రంథ రచనకు, నా ఉన్నతికి కారకులు నా తల్లిదండ్రులు శ్రీ పిల్లి సాహేబు, శ్రీమతి పిల్లి లీలావతి గార్లకు ప్రేమతో పాదాభి వందనం. అంబేద్కరిజాన్ని, బుద్ధిజాన్ని, దళితయిజాన్ని, హేతువాదాన్ని రంగరించి చిన్నతనం నుండి నాకు ఉగ్గుపట్టి, అంబేద్కర్ ఆశయాలబాటలో నన్ను ముందుకు నడిపిస్తున్న ఆదర్శమూర్తి శ్రీ గెల్లా భాస్కరరావు గార్కి, దళితసేవలో నాకు మార్గదర్శకులు స్వర్గీయ శ్రీ తిరుకోటి నరసింహమూర్తి గార్కి, గ్రంథరచనలో సహకరించిన మిత్రులు శ్రీ కొల్లపు కామేశ్వరరావు గార్కి, శ్రీ ఇనకోటి శ్రీనివాస్ గార్కి, శ్రీ గంటి గంగరాజు గార్కి,

గ్రంథరచనకు అమూల్యమైన సలహాలనిచ్చి, వెన్నుతట్టి ముందుకు నడిపించి, ముందు మాట వ్రాసి యిచ్చిన ప్రముఖ రచయిత అన్న శ్రీ బొనిగల రామారావు గార్కి, గురుతుల్యులు ప్రఖ్యాత కవి శ్రీ సవేరా మాష్టారు గార్కి,

గ్రంథరచనకు హార్ధికంగా, ఆర్థికంగా సహకరించిన శ్రీ నామాడి ఆనంద్ గార్కి, కె. ముత్యం, సాహసి బాలయోగి, సుదర్శనరావు, రామారావు, వాసుదేవరావు గార్లకు,

ప్రూఫులు దిద్ది, రచనలో భాషా పరమైన సహాయ సహకారాలను అందించిన నా సహధర్మచారిణి శ్రీమతి పిల్లి విజయకుమారికి,

కవర్‌పేజి చిత్రాన్ని వేసిన కె. కృష్ణారావు గార్కి, ఫొటోల సేకరణలో సహకరించిన శ్రీ చిన్నారి విజయభాస్కరరావు గార్కి, పుస్తకాన్ని సకాలంలో ముద్రించి, అందంగా డిజైన్ చేసిన శ్రీ చంద్రాగ్రాఫిక్స్ & ఆఫ్‌సెట్ ప్రింటర్స్ వార్కి నా కృతజ్ఞతలు.

- రచయిత

# రచయిత గురించి

చారిత్రక మూలాల్ని, ముఖ్యంగా ఈ దేశానికి నిజమైన వారసుల చరిత్ర పునాదుల్ని పెకిలించి మరుగున పడ్డ వారసత్వాన్ని, చరిత్రని వెలికి తేవడంలో ఈ చరిత్రకారుడు పడిన తపన, నిరంతర పఠనం, విశ్లేషణ, వివరణ మనకు అక్షరం అక్షరంలో అద్భుతంగా కనిపిస్తుంది.

హైందవ చరిత్రకారులు (ఆర్య చరిత్రకారులు) ఉన్మాదంలో గుట్టలుగా సృష్టించిన సాహిత్యం నుండి రహస్యాల్ని ఛేధించగలిగాడు ఈ చరిత్రకారుడు. "సింహాల నుండి చరిత్ర కారులుద్భవించే వరకు వేట, వేటగాని యొక్క ఘనత గొప్పగా చాటుకుంటూనే ఉంటాడు" అనే ఆఫ్రికన్ సామెతను అక్షరాలా పాటిస్తూ ఈ చరిత్రకారుడు సింహాలనుండి ఉద్భవించాడు. అందువలననే సింహాల యొక్క, వేటగాని యొక్క అసలు నిజమైన చరిత్ర వెలుగు చూచింది.

చారిత్రక గ్రంథాలతో పాటు పురాణాల నుండి, ఇతిహాసాలనుండి, మత గ్రంథాలనుండి అనేక సాక్ష్యాధారాలు చూపగలిగాడు ఈ చరిత్రకారుడు. అటవిక, అజ్ఞాన, అంధకార యుగం నుండి ఆది భారతీయులు ఎలా జీవించారు? వారియొక్క గత వైభవం ఎలాంటిది? ఈ దేశానికి నిజమైన వారసులు ఎవరు? అనే కోణంలో ఈ గ్రంథం నిశితంగా, లోతుగా చర్చిస్తూ ముందుకు సాగింది. ఈ దేశానికి నాగరికతను సృష్టించి, నడకను నేర్పిన ఆది భారతీయులు అంటరాని వారిగా తయారుచేయబడడానికి, ఈ కులాల సృష్టి వెనుక బ్రాహ్మణుల కుతంత్రాన్ని విడమర్చి చెప్పారు ఈ చరిత్రకారుడు. హైందవ మతోన్మాదం బౌద్ధ ఆరామాల్ని, చైత్యాల్ని ఎలా కూల్చి వేశాయి, తమ హిందూ సంస్కృతిని ఎలా సృష్టించుకున్నారు అనే విషయం విపులంగా చర్చించారు. చరిత్రకారుడికి కావలసిన నిగ్రహం, విషయ పరిశీలన ఈ చరిత్రకారుడికి చాలా ఎక్కువగా ఉన్నాయి.

గ్రంథాలయాల్లో గుట్టల క్రింద ఉన్న చారిత్రక గ్రంథాలలో దళితుల గురించి, అందునా అంటరాని వారి గురించి ఒకటి, రెండు గ్రంథాల కంటే ఎక్కువ లభించవు. అలాంటి ప్రతికూల పరిస్థితులలో కూడ ఈ చరిత్రకారుడు నిరుత్సాహం చెందక అడుగు ముందుకే వేశాడు. అది చాలా సంతోషించాల్సిన విషయం.

ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ "దళితుల గురించి, వారి స్థితి గతుల గురించి వివరించిన ఒక్క గ్రంథం కూడ ఈ దేశంలో లేదు. మహా అయితే వారిపై ఇప్పటి వరకు వెలువడిన సాహిత్యం మొత్తం కలిపి అరడజను కరపత్రాలకు మించి లేదు" అన్నారు. అలాంటి పరిస్థితి ఈ రచయితకు ఎదురై ఉంటుంది. అయినప్పటికి అనేక మంది ప్రముఖ చరిత్ర కారులను క్రోడీకరిస్తూ, తన కోణంలో విశ్లేషిస్తూ అతి క్రొత్త క్రొత్త సూత్రీకరణలను ఆవిష్కరించగలిగారు.

ఈ గ్రంథం ప్రతి ఒక్కరూ చదవవల్సిన అవసరమున్నది. ఈ రచయిత యొక్క మేధస్సులో ఉన్న పదును, ఆలోచనలో ఉన్న కసి నుండి మరిన్ని చారిత్రక పరిశోధన గ్రంథాలు వెలువడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ....

బొనిగల రామారావు

# ఒక్కసారి చదవండి

భారతదేశంలో దళితుల చరిత్ర సువిశాలమైనదే కాదు, విశిష్టమైనది. అనంతమైనది కూడ. ఏ చరిత్రకారుడైనా ఎవరిచరిత్ర వ్రాసినా అది దళితులలో ముడిపెట్టవలసిందే. కారణం ... "చరిత్రపుట్టుక" కి కారకులై చరిత్రను సృష్టించినవారీ దళితులు. భారతదేశంలో ఘన చరిత్ర, సంస్కృతిగల మొట్టమొదటి చారిత్రక నిర్మాతలు ఈ దళితులు. భారతదేశ చరిత్రను వ్రాయడం మొదలుపెడితే అది దళితులతోనే ప్రారంభం కావాలి. అలా ప్రారంభం కాకపోతే దానికి పరిపూర్ణత వుండదనేది చరిత్రకారుల అభిప్రాయం. కాని ఇంతవరకూ వచ్చిన చరిత్ర గ్రంథాలలోగాని, పురాణేతిహాసాలలో గాని దళితుల గురించి ఛాయా మాత్రంగానైనా కనిపించదు. ఒకవేళ దళితుల గురించి గ్రంథాలలో చెప్పినా అది హీనంగానో, నీచంగానో, చోరులుగానో, రాక్షసులుగానో అటవిక మూకలుగానో, సేవకులుగానో, బానిసలుగానో, అస్పృశ్యులుగానో అంటరాని వారుగానో, ఇతర అనాగరికులుగానో మాత్రమే వర్ణించబడినది. అలనాటి శిలాశాసనాలు, పురావస్తు ఆధారాలు, మరెన్నో ఆధారాంశాలు దళితుల మహోన్నతిని కళ్ళకు కట్టినట్లు చెపుతున్నా వాటిని మరుగున పరచి, లేదా వాటికి వక్రభాష్యాలు పలికి దళితుల చరిత్రను హీనంగా తీర్చిదిద్దారు.

> సింహాల నుండి ఒక చరిత్రకారుడు జన్మించేంతవరకు వేట
> వేటగాని చరిత్ర ఘనంగా చాటుకుంటూనే వుంటాడు .... ఆఫ్రికన్ సామెత

హైందవ సమాజం కొన్ని తరాల పాటు దళితులకు విద్యను నిషేదించినది. బహుశా మన చరిత్రను మనం వ్రాసుకున్నపుడు వారి హీన చరిత్ర భయటపడుతుందని భయమో లేదా వారు ఉదర పోషణకు కల్పించుకున్న దైవిక సృష్టి, ఆర్యగ్రంథాల భండారం బయట పడుతుందని భయమో నిషేదానికి కారణం కావచ్చు. కాని అరచేతిని అడ్డంపెట్టి సూర్యుడ్ని ఎంతకాలం ఆపగలరు? దళిత జాతులకు నిత్య సూర్యుడై వెలుగొందుతున్న బాబాసాహెబ్ అంబేడ్కర్ ఇచ్చిన స్ఫూర్తితో దళితులు విజ్ఞాన ఘనులై, చరిత్రకారులై హైందవుల అబద్ధాల పుట్టలను, వారి నిజస్వరూపాన్ని భయటపెడుతుంటే, మరో కొత్త కోణంలో ఈ సనాతన హైందవ మూకలు దళితులపై విరుచుకుపడుతున్నాయి.

అయినా చరిత్ర అట్టడుగు పొరల్లో శిథిలాలుగా పేరుకు పోయిన దళితుల మహోన్నత చరిత్ర పుంఖానుపుంఖాలుగా లభ్యమవుతుంటే హైందవ విషసంస్కృతి కోటలు ఇప్పుడిప్పుడే బీటలు వారుతున్నాయి. గొప్పగా ప్రచారమవుతున్న బ్రాహ్మణ గ్రంథాలు చంధస్సుకి, అలంకారాలకు, సౌందర్యవర్ణనకే మాత్రమే పరిమితమైనాయి. ఇవి ప్రపంచ జనబాహుళ్యానికి విజ్ఞాన వీచికలు కావు. సరికదా అజ్ఞానం వైపే ప్రజలను నడిపిస్తున్నాయీ గ్రంథాలు.

మాల,మాదిగల ఉన్నతమైన చరిత్ర సంస్కృతులను ఎందుకు మరుగున పరిచారు? ఎందుకు వక్రీకరించారు? అని ప్రశ్నించుకుంటే, మనదేశంలో అసత్యాలకు నిలయాలుగా నిలిచిన చరిత్ర రచనకి అంకురార్పణ చేసినది వలస పాలకులు. వాళ్ళు బొత్తిగా పరాయి దేశీయులై ఇక్కడున్న నాగరిక సమాజాలను కూలద్రోసి ఈ దేశాన్ని తమకనుకూలంగా ప్రభావితం చెయ్యాలని, ఈ దేశాన్ని వాళ్ళు పరిపాలించాలని ప్రయత్నించారు. వాళ్ళు ప్రయత్నం పూర్తిగా సఫలమైంది అందుకే దళితుల చరిత్రను వక్రీకరించి వ్రాశారు. మరోకారణమేమంటే, ఆనాటి దళిత విధ్వంసకర సంఘటనలను చరిత్ర రూపంలో నమోదు చేసినది రాజు ఆస్థాన సభ్యులో, ఆస్థాన కవులో, లేదా రాజులు ప్రభు వర్గీయులు పోషించిన మత ప్రవక్తులో అయి వుండడంచేత ఈ వక్రీకరణ జరిగింది. వాళ్ళు తప్పనిసరిగా ఆనాటి యుద్ధాలను, పరిపాలనాంశాలను మతపరమైన అర్థంతో వర్ణించారు. అలా వర్ణించడానికి కారణం వాళ్ళకున్న మత విశ్వాసాలు లేదా మత సేవా మహత్యం కారణంగా పరలోకంలో దివ్య సుఖాలు పొందవచ్చని చెప్పి తమ పోషకుల్ని మెప్పించడానికై కావచ్చు.

దళితుల చరిత్రను హైందవులు వ్రాయరు. వ్రాసినా అది అసత్యాల పుట్టగానే వుంటుంది, ఉన్నది. సత్యాలను సత్యాలుగా వ్రాసే చారిత్రక ధీరులు బ్రాహ్మణులలో లేరు. అటువంటి ధీరులు దళితులలోనే వున్నారు బ్రాహ్మణులు సృష్టించుకున్న దైవికాన్ని ప్రశ్నించడానికి వారు ససేమిరా ఒప్పుకోరు. ఏమంటే వారి జీవనం కల్పిత గ్రంథాలపై, సృష్టించబడిన దేవుళ్ళపై ఆధారపడి వుంది కనుక. దళితుల చరిత్రను దళితులు వ్రాస్తేనే వాస్తవాలు వెలుగు చూస్తాయి. ఈ తరుణంలో దళితుల చరిత్రను, భారతదేశంలో వారి మహోన్నతమైన రాజరిక స్థానాన్ని, సంస్కృతిని, అజేయమైన వారి జీవన విధానాన్ని దళితులకు అందించాలనే సదుద్ధేశ్యంతో "ఆది భారతీయులు" పేరుతో

ఈ పుస్తకాన్ని మీ ముందుంచుతున్నాను.

గతం పునాదులపైనే భవిష్యత్ నిర్మాణం జరుగుతుంది. గతాన్ని దర్శించి భవిష్యత్‌ను చూడాలి. ఒకప్పుడు అద్వితీయంగా, దేదీప్యమానంగా వెలుగొందిన మాల,మాదిగలు ఇతర దళితకులాలు నేటి సమాజంలో హీనస్థితికి ఎలా దిగజార్చబడాయో, ఏవిధంగా తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకోగలమో తెలుసుకోవాలంటే వారి చరిత్రను వారు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. గత చరిత్ర పునాదులపై అందమైన భవిష్యత్ నిర్మాణాన్ని కొనసాగించడానికి ప్రతి దళితుడు వారి గతాన్ని తెలుసుకోవాలి.

"చరిత్ర తెలియనివాడు చరిత్రను సృష్టించలేడు"... డా॥ బి.ఆర్.అంబేద్కర్.

దళితుల చరిత్రను వ్రాయడానికి నాకు సుమారు నాలుగు సంవత్సరాల కాలం పట్టింది ఒక వ్యక్తి చరిత్ర వ్రాయడానికో, ఒక పురాణ గాథ వ్రాయడానికో చరిత్రకారుడు కష్టపడనవసరంలేదు. కాని చెల్లా చెదురుగా ఉన్న దళితుల చరిత్ర వ్రాయడానికి సామాజిక స్పృహ వుండాలి. చరిత్ర రచనకు సామాగ్రిని సేకరించడం, విశ్లేషించడం, సమన్వయించడం, సూత్రీకరించడం, సాక్ష్యాలను చూపించడం ఇవన్నీ కష్ట నష్టాలతో కూడుకున్నవి. అయినప్పటికి అధికమైన వ్యయప్రయాసలకోర్చి నా దళితుల చరిత్రను వారికందించాలనే లక్ష్యంతో నా యీ మొదటి ప్రయత్నాన్ని నా దళిత జనం ముందు ఉంచుతున్నాను. చరిత్రకారులు, విజ్ఞులు, మేధావులు ఇచ్చే సలహాలను మనఃపూర్వకంగా స్వీకరించగలవాడను. సదా నన్ను దళిత హస్తాలతో ఆశీర్వదించి దళిత సేవకు నా వంతు ప్రయత్నాన్ని చేసేలా ముందుకు నడిపిస్తారని ఆశిస్తూ.......

మీ

**పిల్లి రాంబాబు**

రచయిత

# ఇందులో...


1. సుదూర పయనంలో 01

1. మహా ప్రళయం
2. సంచార జీవితం నుండి స్థిర నివాసానికి
3. లోహయుగం
4. చారిత్రక ఆధారాలు
5. పురావస్తు ఆధారాలు
6. నీగ్రాయిడ్ జాతి
7. హాటన్ విభజన
8. మాతృ స్వామిక వ్యవస్థనుండి అమ్మ దేవతలు
9. గిరిజనులు దళితులు ఒకే సంతతివారు
10. ద్రావిడ బాషా కుటుంబం
11. నదీ నాగరికత

2. సింధునాగరికతా నిర్మాతలు దళితులే 14

12. అటవిక యుగం నుండి నాగరికతా యుగంలోనికి
13. నదీనదాల్లోనే నాగరికత
14. సింధూవర ప్రసాదం సింధూ నాగరికత
15. శతృ దుర్భేధ్యమైన నగర నిర్మాణం
16. సింధూ నాగరికత వైభవం
17. సింధూ నాగరికత దళితుల వారసత్వం

3. సింధూ నాగరికత - ద్రావిడులు 24

18. శివభక్తులైన దళితులు

4. ద్రావిడులు - నాగులు 28

19. డా॥ అంబేడ్కర్ పరిశోధన

20. సి.ఎఫ్ ఓల్డ్‌హోం పరిశోధన

21. కల్నల్‌టాడ్ పరిశోధన

22. భారతదేశమంతటా పరివ్యాప్తమైన నాగులు

23. ఆంధ్రాలో నాగుల విస్తృతి

24. నాగులు గూర్చి వివిధ అభిప్రాయాలు

25. నాగుపాము కుదురు చిహ్నం

26. చక్రవర్తులుగా వెలుగొందిన నాగులు

27. మహాభారత - నాగులు

28. నాగులు బౌద్ధావలంభకులు

29. నాగులు నిష్క్రమణ

**5. కిరాతులు (లేదా) మోన్‌ఖ్మేరులు 41**

30. శంబరుడు

**6. దాసులు (లేదా) దస్యులు 45**

31. శూద్రులెలా అయ్యారు?

**7. నాటి ద్రావిడ - నాగవంశీయులే నేటి దళితులు 48**

**8. ఆర్యులరాక - సింధూ నాగరికత విధ్వంసం 51**

32. ఆర్యులు ఎవరు?

33. ఆర్యుల వలస

34. ఆర్యులు ఎప్పుడు వచ్చారు?

35. సింధూనాగరికత విధ్వంసం

36. సింధూనాగరికతను వినాశనం చేసింది ఆర్యులేనా?

37. గోమాంసాన్ని భక్షించినది బ్రాహ్మణులా? దళితులా?

38. చోరులు ఆర్యులా? ద్రావిడులా?

39. బ్రాహ్మణులు గోమాంసాన్ని ఎందుకు మానుకున్నారు?

9. కులాల సృష్టి వెనుక బ్రాహ్మణుల కుతంత్రం 67

10. హిందూ మతోన్మాదం 70

41. రామాయణ కథానాయకుడు రావణుడే
42. విదేశీ దండయాత్రికులకు బ్రాహ్మణుల ఆహ్వానం
43. బ్రాహ్మణుల శాంతి ప్రియత్వం
44. బౌద్ధ ఆరామాలపై హిందూ దేవాలయాలు
45. మధుర కృష్ణుని జన్మస్థలమా?
46. ఆంధ్రాలో బౌద్ధంపై హిందువుల ఉన్మాదం

11. బౌద్ధం పునరుద్ధరణ 85

47. గురుకులాల ఆర్యులవి - విశ్వవిద్యాలయాలు మావి
48. సతీసహగమనాన్ని, బాల్య వివాహాలను ప్రోత్సహించినది బ్రాహ్మణులే
49. కళలకు ప్రేరణ బౌద్ధమే
50. బౌద్ధం జాతీయమతం
51. అశోకుని కాలంలో బౌద్ధం
52. మౌర్యవంశం దళితులదా?
53. ఆంధ్రాలో బౌద్ధ వికాసం
54. అంబేడ్కర్ బౌద్ధం పునరుద్ధరణ
55. దళితులు బౌద్ధాన్ని ఎందుకు స్వీకరించాలి?
56. బౌద్ధ మతావలంభన - దళితుల ఉద్ధరణ
57. అన్యమతావలంబన దళితులకు తీవ్రనష్టం
58. అంబేడ్కర్ బౌద్ధ స్వీకరణకు పూర్వ సంఘటనలు

12. అంబేడ్కర్ బౌద్ధ దీక్షకు నాగపూర్‌ను ఎందుకు ఎంచుకున్నారు? 101

13. ముగింపు 103

# సుదూర పయనంలో....

## మహాప్రళయం

అనంత విశ్వం దైవ సృష్టికాదు. దేవతల మాయాజాలం అంతకంటేకాదు. బ్రహ్మసృష్టి అసలే కాదు. వైదిక పురోహితుల మంత్ర తంత్రాల మర్మం కానే కాదు. సమస్త నిర్జీవ, జీవసృష్టి దైవమయం అని చెప్పే ఋక్కులు రోజులు చెల్లి పోయాయి. విశ్వ సృష్టికి కారణాలను అంతఅంతరాలనుండి వెలికి తీసే మానవుని విజ్ఞాన వికాసం వెలుగు చూసింది. మానవుడే మహా శక్తి సంపన్నుడుగా దర్శనమిస్తున్నాడు. బిగ్ బ్యాంగ్ (మహా ప్రళయం) ఫలితంగా సుమారు 4,600 మిలియన్ సంవత్సరాలు పూర్వం భూమి (స్టాన్లీ మిల్లర్), ఆభూమిపై 10లక్షల సంవత్సరాలు పూర్వం జీవం, 40,000 సంవత్సరాలు పూర్వం మానవుడు పరిణామం చెందాయి (ఛార్లెస్ డార్విన్). మానవుడు భూమిపై సంచరించడం మొదలుపెట్టి 5లక్షల సంవత్సరాలైనది. మానవ సమాజ వికాసం జరిగి 12,000 సంవత్సరాలైంది.

నాటి అటవిక మానవుడికి, నేటి నాగరిక మానవుడికి మధ్య పోలికలు ఏ కోశాన కానరావు. నవీన మానవుడిగా రూపొందడానికి వానర మానవుడు దిక్కులు పిక్కటిల్లేలా ఎన్ని ఆకలి కేకలు వేశాడో, ఎన్ని ఆపదలను ఎదుర్కొన్నాడో ప్రాణరక్షణకోసం పరుగులెత్తుతూ అంధకారంలో గొంతులు చించుకుని ప్రాణాలను కాపాడుకున్నాడో, ఎన్ని ఆటుపోటులను ఎదిరించి పోరాడినాడో చూసిన ప్రకృతికే తెలియాలి. కొండ గుహల్లో, చెట్ల తొర్రల్లో, వృక్షాలమీద నివశించి భయంకర క్రూరమృగాల నుండి రక్షణ కల్పించుకున్నారు. అడవిలో దొరికే ఆకులని, కాయలని, పండ్లని, కందమూలలని, పచ్చి మాంసాన్ని ఆహారంగా సేకరించి తింటూ నవీన మానవునికి రక్త మాంసాలను ప్రోది చేసాడు. వరదలు, తుఫానులు, భూకంపాలు, దావానాలు, కరువు, రోగాలు వంటి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని శక్తి వంతుడుగా ఆవిష్కరింపబడ్డాడు. తరానికి 30యేళ్ళు లెక్కిస్తే ఇప్పటికి పదహారు వేలు తరాలు పైగా గడిచిపోయాయి. ఇందులో అధిక భాగం ఈ మృగప్రాయ అటవిక మానవుడు ఆహార సేకరణకే సరిపుచ్చుకోవలసి

వచ్చింది. ఈ అటవిక యుగంలో మానవుడికి కంటిమీద కునుకులేదు. క్షణం క్షణం ప్రతీక్షణం భయంతోనే కాలాన్ని వెళ్ళ బుచ్చుతూ తన భవిష్యత్ ప్రణాళికను మనసునందే రూపొందించుకున్నాడు. అతనికి తెలియదు తాను పడ్డ శ్రమ ఒక నవ్య నూతన సమాజ వికాశానికి దారి తీస్తుందని అతనికి తెలియదు. ఈ ప్రకృతి శక్తులను సైతం తాను జయిస్తానని. సుఖం, దు ఖం, బాధ, ప్రేమ, సంతోషం, ప్రమాదం ఏమి కలిగినా రకరకాల శబ్దాలతో, అరుపులు, కేకలుతో వ్యక్తం చేయడం తప్ప తనకు భాషా పరిజ్ఞానం లేదు. ఆనాడు నరులంతా వానరులు. ఆనాడు నరులు లేరు. వానరులున్నారు. ఈనాడు నరులు, వానరులు కూడ వున్నారు.

## పాతరాతియుగం

అటవిక మానవునికిది సంచార యుగం. దట్టమైన అరణ్యాలలో కొండల వెంబడి, గుట్టల వెంబడి ఆహారం కోసం, ఆశ్రయం కోసం, రక్షణ కోసం మానవుడు చేసిన సుదూర పయనం ఏ గమ్యానికి చేరుతుందో, ఏ నాగరికా ప్రపంచపు అంచులను తాకనుందో తనకేమి ఎరుక. ఆనాటి మానవుడు రెండింటికి భయపడేవాడు. ఒకటి వాతావరణం, రెండు కౄర జంతువులు. ఆకాశం విజృంభించి చండ ప్రచండంగా ఉరిమినా మెరిసినా తల్లడిల్లిపోయేవాడు. దిక్కులు వెదుకుతూ రక్షణ ప్రాంతాలకు పరుగెత్తేవాడు. ఆ ఉరుములు, మెరుపులు ఏమిటో అవి ఎందుకు వస్తున్నాయో తనకు తెలియదు. ఆనాడు దేశమంతా అడవుల మయం. అడవిలో విచ్చలవిడిగా తిరిగే కౄర జంతువులకు భయపడిపోయేవాడు. దుస్తులు లేవు. విపరీతమైన చలికి గజగజవణికేవాడు. వేటాడిన జంతువుల చర్మాన్ని, పెద్దపరిమాణంగల ఆకులను తన శరీరానికి ఆచ్ఛాదనంగా ఉపయోగించేవాడు. అడవుల దహనం అయ్యేటప్పుడు అగ్నికి తీవ్ర భయకంపితుడయ్యేవాడు. కాని అదే నిప్పు తన జీవితగతిని సమూలంగా మారుస్తుందని ఊహించలేదు. తరువాతి కాలంలో చెకుముకి రాళ్ళతో నిప్పురవ్వల్ని సృష్టించి, తన ఆధీనంలో ఈ ఆరణి (నిప్పు)ని ఉంచుకుని, తనకు అవసరమైప్పుడల్లా నిప్పుని వినియోగించుకున్నప్పుడల్లా తన ఆనందానికి అవధులు లేవు. ప్రగాఢమైన

ఆత్మ విశ్వాసం తనలో కలిగించి, దేనికైతే ఇంతకాలం భయపడ్డాడో దానిని తన వశం చేసుకున్నాడు. ఇక అన్ని శత్రులను జయించగలననే విశ్వాసం తనను ముందుకు నడిపించింది. మొక్కవోని దీక్షతో అంచెలంచెలుగా తన జీవితానికి పునాదులు వేయనారంభించినాడు. కొండ గుహల్లో తలదాచుకున్నప్పుడు మంటను మండించి క్రూర మృగాలనుండి రక్షణ పొందాడు. వేటాడిన జంతువును ఇక పచ్చి మాంసాన్ని కాక దానిని కాల్చుకు తిన్నాడు. వేటాడానికి పదునైన అంచుగల పనిముట్లను తయారు చేసుకుని గుంపుగుంపులుగా కదిలి తన సామూహిక శక్తితో కొదమ సింహాలను సహితం ఎదిరించి పోరాడగల్గాడు. పాతరాతియుగం సుమార కాలం నడిచింది.

## సంచార జీవితం నుండి స్థిర నివాసానికి

కొత్త రాతియుగంలో మానవుడు తన జీవితాన్ని సంపూర్ణముగా మార్చు కున్నాడు. కొత్తరాతియుగం స్వల్పం. అది క్రీపూ. 2500 నుండి 900 సంవత్సరాలు అంటే దాదాపు 1500 సం॥లు వరకు కొనసాగింది. ఆదిమ మానవుడు ఆహార సేకరణ నుండి ఆహార ఉత్పత్తి దశకి ఎదిగాడు. సంచార జీవితాన్ని వదలి స్థిర నివాసానికి చేరు కున్నాడు. జంతువులను వేటాడి తినడమే నేర్చిన మానవుడు ఇప్పుడు వాటిని మచ్చిక చేసుకుని తన ప్రయోజనాలకు వాడుకున్నాడు. మేక, గొర్రె, పిల్లి, కుక్క మొదలైన వాటిని మచ్చిక చేసుకున్నాడు. నదీ తీరు వెంబడి తన పిడి ఆహారు కోసం సంచరించే మానవుడు, ఆ తీరు వెంబడి వున్న అడవి ప్రాంతాన్ని వ్యవసాయ భూమిగా మార్చాడు. తనకుపయోగపడే గోధుమ, జొన్న, బార్లీ గింజలను సేకరించి వ్యవసాయాన్ని ఆరంభించాడు. ప్రముఖ చరిత్రకారుడు "గార్డెన్‌చైల్డ్" తన "మేన్ మేక్స్ హిమ్‌సెల్ఫ్" అనే గ్రంథంలో, ఆదిమ మానవుడు పంటలు చేసే రాతి పనిముట్లు, రాతి గొడ్డళ్ళు, పదునెక్కిన రాతి ఉలి, ధాన్యం నలపడానికి గుండ్రని రాయి, బిల్లు, మట్టి పాత్రలు కొత్తరాతియుగంలోనే తయారు చేసుకున్నాడని వ్రాశాడు.

## లోహయుగం

రాతి పనిముట్లని ఉపయోగించిన కాలాన్ని పాత, కొత్త రాతియుగాలన్నారు.

వ్యవసాయం, వేట, ఇతర పనులు రాతి పనిముట్లతో చేయడం వ్యయప్రయాసలతో కూడినది, కష్టమైనది. ఈ తరుణంలోనే మానవుడు లోహాలను కనిపెట్టడం జరిగింది. ఇది ఎలా జరిగిందో తెలియదు. ఇందుకోసం చారిత్రకాధారాలు కూడా లభ్యం కావడం లేదు. కాని మొట్ట మొదట కనిపెట్టిన లోహం "రాగి" అని తెలుస్తుంది. రాగికి తగరం, తుత్తునాగం కలిపి తరువాత కంచును తయారుచేసారు. ఇది లోహయుగ ఆరంభదశ. లోహాలతో తయారుచేసిన బాకులు, గొడ్డళ్ళు, కొడవళ్ళు, కత్తులు, ఉలి మొదలైనవి రాతి పనిముట్ల కంటే పదునైనవి. దీనినే తామ్రశిలాయుగం అనికూడ అంటారు. ఆనాటి లోహ పరికరాలు మైసూరులో బ్రహ్మగిరి, నర్మదానది వద్ద లభ్యమైనవి.

మానవుని సమాజ వికాస పరిణామ క్రమంలో నిప్పుని కనిపెట్టడం మొదటి మెట్టయితే, "చక్రం" కనిపెట్టుట రెండవ మెట్టు. ఆనాటి మానవ జీవిత అవసరాలను ఇది ఎంతో సులభతరం చేసింది. కుండలు, మట్టిపాత్రల తయారీలో ఈ చక్రం ప్రధాన భూమికను పోషించినది. నేడు చక్రం వల్ల ప్రయోజనం మనకి తలియనిది కాదు. స్థిర నివాసాలు ఏర్పరచుకున్న గణాలు (కుదురు) పల్లెవాసాలుగా మార్పు చెందాయి. ఎత్తైన ప్రాంతాల్లో చిన్న చిన్న పూరిపాకలు వేసుకుని నివశించసాగారు. ఇదే మొదటి "పల్లెవాసాలు". ఈ పల్లెలు నదీ తీర ప్రాంతాల్లో ఎక్కువగా వెలిసాయి. వ్యవసాయానికి, నీటికి ఇవి అనుకూలప్రాంతాలు. పల్లె ప్రజలు సన్నిహితంగా వుంటూ రాబోయే ప్రమాదాలను సమిష్టిగా ఎదుర్కొనేవారు ఆహారాన్ని వంటచేసుకుని తినడం నేర్చారు. మట్టి పాత్రలను వదలి, అందంగా నగిషీలతో తయారు చేసిన లోహ పాత్రలను వినియోగించారు.

ప్రకృతి వైపరీత్యాలతో, క్రూరజంతువులతో కఠోర జీవితాన్ని సాగించిన కాలం అది మానవునికి లేదిప్పుడు. భయాన్ని పూర్తిగా పారద్రోలాడు. తన ఆనందానికి, తన సౌందర్యానికి సమయం దొరికింది. గుల్లలు, ఎముక, రాయిలతో చేసిన పూసలను ఆభరణాలుగా అలంకరించుకున్నాడు. ఆకులను, జంతు చర్మాలను వదిలి, పత్తిని వడికి తయారు చేసిన నూలు వస్త్రాలను ధరింపసాగాడు. పల్లెవాసాలు కొన్ని సర్దుబాట్లు,

కట్టుబాట్లు, నియమాలను విధించుకున్నాయి. శ్రమ విభజనను అలవర్చుకున్నారు. సమాజ ఏర్పాటులో శక్తి యుక్తులలోను, వయస్సులోను పెద్దవాడిని నాయకుడిగా ఎన్నుకున్నారు. అతి ఆధ్వర్యంలో గణాలు ముందుకు నడిచాయి. వీరిది "మాతృస్వామిక వ్యవస్థ. తల్లి ఆరాధ్యదైవం వారికి.

మానవుడు నాగరిక జీవితాన్ని అలవర్చుకుంటున్న తరుణంలో కొన్ని అంశాలు తనకు అర్థం కాకుండా వున్నాయి. రాత్రి, పగలు, నిద్ర, కలలు, పుట్టుక, మరణం, ప్రకృతి వైపరీత్యాలు, క్రమం తప్పకుండా వచ్చే ఋతువులు ఇవన్నీ ఆదిమానవుడిని ఆలోచనల్లోకి నెట్టివేశాయి. ఈ ప్రకృతిని మానవాతీతమైన శక్తులుగా పూజింపసాగాడు. తన ఊహకందని విషయాలన్నింటిని ఈ విధంగానే నమ్మసాగాడు. క్రమేపీ తన ఆదాయ వనరులైన చెట్లని, జంతువులని కూడ ఆరాధించడం నేర్చుకున్నాడు.

అటవిక మానవుడు తన సుదూర పయనంలో ఎన్నో కొత్త మార్గాలను అన్వేషించాడు. మరెన్నో క్రొత్త పుంతలను తొక్కాడు. ఎన్నో విషయాలను అవగాహన చేసుకున్నాడు. కాని తన జీవిత సారాన్ని, తన అనుభవాలను, తను పడిన శ్రమను బద్రపరిచి భావితరాలకు అందించడానికి తనకు భాష తెలియదు. తాను సముపార్జించిన విజ్ఞాన విపంచికి లిపిలేదు. నగరాలు ఏర్పడిన దశలోనే లిపి ఏర్పడినది (భాషపై ఉన్న అనేక అభిప్రాయాలను గ్రంధపరంగా ఇక్కడ వివరించబడలేదు). మానవుని ఈ సుదీర్ఘ యాత్రకు క్రీ॥పూ. 1,050 నుండి 1100 వరకు దాదాపు 1000 సంవత్సరాల కాలం పట్టినది.

ఆదిమానవుని జీవిత యాత్ర ఈ విధంగా జరిగిందనడానికి రెండు ముఖ్యమైన ఆధారాలున్నాయి.

మొదటిది : ఆదిమానవుడు వదిలివేసిన వస్తు సామాగ్రి.

రెండవది : ఈనాటికీ దళితుల జీవితాల్లో పెన వేసుకున్న ఆచార వ్యవ హారాలు.

## చారిత్రక ఆధారాలు

అటవిక మానవుడు అంచెలంచెలుగా నాగరికతవైపు పయనించినప్పటికి తన నాగరికతను లిఖిత రూపకంగా ఏమీ మిగుల్చుకోలేక పోయాడు. ఈ దశలో చరిత్ర కారులకు కొంచెం కష్టమే అయినప్పటికి ఈనాడు పురావస్తుశాఖ మనకు ఎన్నో ఆధారాలను సమకూర్చి పెట్టింది. పొరలుపొరలుగా గల భూమిలో పూర్వీకుల అవశేషాలు ఎన్నో లభ్యమవుతాన్నాయి. భూమి పొరలే కాగితాలుగా, శిలాజాలే అక్షరాలుగా లిఖిత పూర్వక నిదర్శనాలుగా మన ముందున్నాయి. ఆది మానవులు పోయినా వారు ఉపయోగించిన పనిముట్లు పుంఖానుపుంఖాలుగా లభ్యమవుతూనే వున్నాయి. కర్రతో చేసినవి మన్నులో కలిసి పోయినా, లోహం, రాయి, మట్టితో తయారు చేసినవి చారిత్రక ఆధారాలుగా నిలిచివున్నాయి. చరిత్రకారులకు ఇవి ఆణి ముత్యాల్లాంటివి.

## పురావస్తు ఆధారాలు

రాతియుగాలకు చెందిన చెకుముకి రాతి పనిముట్లు, ఆయుధాలు పంజాబ్‌లోని (పశ్చిమ పాకిస్తాన్) సోహన్ నదీ ప్రాంతంలోను, ఎముకతో తయారు చేసినవి కాశ్మీర్ తదితర ప్రాంతాల్లోను, గుహల్లోను, ఎత్తైన నదీ ప్రాంతాల్లోను, హిమాలయ పర్వత ప్రాంతంలో, నర్మదా నదీ లోయల్లో, లోహ పరికరాలు బ్రహ్మగిరి, నర్మదా ప్రాంతాలలో విశేషంగా లభ్యమైనాయి. నదీ తీరాల వెంబడి, సమతల మైదానాల్లో పరిశోధకులు జరిపిన త్రవ్వకాల్లో పురాతన జనపదాల అవశేషాలు ఎన్నో బయల్పడ్డాయి. ఇవి చారిత్రక పూర్వముగా పరిస్థితులకు విశ్వసనీయమైన ఆధారాంశాలు. ఆదిమానవుని జీవిత క్రమాన్ని ఇవి కళ్ళకు కట్టి చూపిస్తున్నాయి. ఆంధ్రదేశంలో సహితం ఇవి విశేషంగా లభ్యమయినాయి. గిద్దలూరు వద్ద 11రకాల పనిమూట్లు, బిలాసర్‌గామ్ గుహలలో పనిముట్లతో పాటు దంతహారాలు కూడా లభించినాయి. కర్నూలు జిల్లా మానేరు నదీలోయలో శిలాపరికరాలు 28 వరకు లభ్యమయినాయి. మరొక ఆశ్చర్యకం మైన విశేషమేమిటంటే పాతరాతియుగంనుండి చారిత్రక యుగం వరకు అన్ని దశల

పనిముట్లు నాగార్జున కొండ వద్ద దొరికాయి. (నాగార్జున కొండ దళితుల చారిత్రక ప్రదేశంగా, బౌద్ధ విహార కేంద్రంగా ప్రసిద్ధి).ఇలా భారతదేశమంతటా రాతియుగం నాటి అవశేషాలు అధికంగా లభించడాన్ని బట్టి ఆది మానవుని జీవిత క్రమాన్ని రూపొందించవచ్చు).

## సామాజిక ఆధారాలు

పూర్వీక మానవుని జీవిత గమనాన్ని అర్థం చేసుకోవడానికి, ఈ భరతగడ్డపై వీరి వారసులు దళితులేనని చెప్పడానికి సామాజిక ఆధారాలు ఎన్నో మన ముందున్నాయి. భారత దేశపు చారిత్రక, సాంస్కృతిక, నిర్మాతలు ఈనాటి దళిత జాతులేనని, ముఖ్యంగా అశ్పృస్యతా కళంకంతో చూడబడుతున్న మాల, మాదిగలే అని చెప్పడంలో ఎటువంటి సందేహము లేదు. ఈ ప్రతిపాదన ఊహాత్మకమైనది కాదు. భారతదేశంలో దళిత కులాల వారిగా చెప్పబడే వారియొక్క జీవన, సాంస్కృతిక, సామాజిక దృక్పదాన్ని పరిశీలిస్తే ఈ ప్రతిపాదన ఎంత పటిష్టమైనదో తెలున్తుంది. ఇదే విషయాల్ని అనేక మంది చరిత్రకారులు ముక్త కంఠంతో ఒప్పుకున్న విషయం.

ముందుగా మానవజాతులను వర్గీకరణ చేసిన డెనికర్, హక్సలే, బొవాస్, హటన్, గుహ మొదలైన వారి అభిప్రాయాలను పరిశీలిస్తే ఇప్పటి దళితులకు పూర్వీక మానవులకు ఉన్న సంబంధం అవగతమవుతుంది. ఇందులో హూటన్, గుహ వర్గీకరణలు ఆధునికమైనవి.

## నీగ్రాయిడ్ జాతి

భారతదేశానికి చెందిన ఆదిమ జాతులవారు నీగ్రాయిడ్ తరహాకు చెందినవారు కావచ్చు. వీరిని ఆస్ట్రలాయిడ్స్‌కు చెందినవారని కొందరు, ఇండో-ఆస్ట్రలాయిడ్స్ అని మరి కొందరన్నారు. కొన్నివేల సం॥ల నాడు భారతదేశంలో ఈ జాతులు నివశించినాయి. నల్లని మేని ఛాయగల ఈ ఆదిమ జాతులు భారతదేశమంతటా నివశించారని హటన్ వర్గీకరణ తెలుపుతుంది.

భారతదేశంలోని బ్రాహ్మణులు తదితర అగ్రవర్ణాల వారు "కాకసియనులు" గాను, నల్లని మేనిచ్ఛాయగల ఆదిమ జాతులను నిమ్నజాతులుగాను పేర్కొన్నారు. నిగ్రాయిడ్లు మానవుని పరిణామదశలో ఒక ముఖ్యమైన శాఖ అని బోయాస్ అభిప్రాయం.

## హటన్ విభజన

హటన్ ఇండో ద్రవిడయన్ జాతివారిని తిరిగి 5 శాఖలుగా విభజించారు.

ఎ. క్లాసిక్ ఇండో ద్రవిడయన్ : ఉత్తర భారత దేశమంతటా నివశించారు.

బి. ఆర్మినాయిడ్స్ : భారత దేశం పశ్చిమ వాయువ్య దిశలలో నివశించేవారు.

సి. ఇండో నార్డిక్ : భారతదేశంలోని పశ్చిమోత్తర హిమాలయాలు

డి. ఆస్ట్రలాయిడ్స్ (లేదా) ఎడ్డాయిడ్స్ : భారతదేశం మధ్య, దక్షిణ ప్రాంతాలు

ఇ. నీగ్రిటాయిడ్స్ : దక్షిణ భారత దేశంలో కొన్ని చోట్ల.

ఈ శాఖల వారందరికి దాదాపుగా పొడవుతల, బిరుసురోమాలు, బల్లపరుపు ముఖం, ఎపికాంతిక్ ముడత, బ్రాకిసెఫలైజేషన్ లక్షణాలు వున్నాయి. సరిగ్గా ఈ లక్షణాలు నేడు భారత దేశంలో నివశించే నిమ్న జాతీయులకు అచ్చు గుద్దినట్లు కొన్ని కొన్ని ప్రాధమిక మార్పులతో సరిపోతున్నాయని హటన్ అభిప్రాయపడ్డాడు. దీనిని బట్టి భారత దేశంలో మొట్టమొదటి మానవుల సమూహాలు దళితులవేనని తేటతెల్లమవుతుంది.

మానవ జాతుల వర్గీకరణ ఈ విధంగా దళితుల మాతృభూమిని నిర్ధారిస్తూ వుంటే ఇక వారు సామాజిక కార్యక్రమాలను ఎలా వెంట తెచ్చుకున్నారో చూద్దాం.

దళితులు ఆర్యేతరులు. వీరు ఇనుపయుగవాసులు. అని డా॥అయ్యంగార్ ఉవాచ. రాతియుగంలో కనిపించే రాతి పనిముట్లు, లోహయుగంలోని లోహపు పనిముట్లు వీరు క్రమానుగుణంగా వినియోగించడం గమనించదగినది. పార, పలుగు, కత్తి, గొడ్డలి

ధాన్యాన్ని నలిచే రాతి పనిముట్లు దళితుల యిండ్లలో ఉండడం గమనార్హం. అటవిక యుగంలో మచ్చిక చేయబడిన జంతువుల పేర్లే వీరికుదురు చిహ్నాలుగా మారి తరువాత వారి యిండ్ల పేర్లయినాయి. పులి, పిల్లి, నక్క, పోతుల, దున్న, మోరె (నెమలి) మొదలయినవి. నాగరిక సమాజం వీళ్ళ చేత వేట మాన్పించిప్పుడు ఆపేర్లు ఇంటి పేర్లయినాయి. రావి, చింత,మర్రి, వేప వంటి వృక్షాల పేర్లుకూడ దళితుల ఇండ్ల నామాలుగానే ఉన్నాయి. జంతువులుండని దళితుల ఇళ్ళు ఈనాటికి లేవు.

వ్యవసాయం, నేతపని, చేపల వేట, కుమ్మరి, కమ్మరి, మంగలి, వంటి కుల వృత్తులు సహితం దళితకులాల్లోనే వున్నాయి. ఈ వృత్తులు చేసే కొందరు అగ్రకులాల పంచన చేరినా పూర్వం వీరంతా కులరహిత దళితులే. నేతపని పూర్వం మాలలు చేసేవారు.(మాలనేత సాలినేత). ఈ నాటికి కొన్ని జిల్లాల్లో, కొన్ని రాష్ట్రాల్లో మాలలే నేత వృత్తిమీద ఆధారపడి జీవిస్తున్నారు. చేపల వేట యానాదులు ఈనాటికి కుల వృత్తిగానే స్వీకరిస్తున్నారు. మంగలి పని మాలలు నిర్వహిస్తూ వుండడం గమనార్హం.

## మాతృస్వామిక వ్యవస్థనుండి అమ్మదేవతలు

ఆర్యేతరులైన దళితులు మాతృస్వామిక వ్యవస్థగలవారు. తల్లి ప్రధాన పాత్రను పోషిస్తుంది. పిల్లలను కనే స్త్రీలాగే ప్రకృతి కూడ ఫలసాయాన్ని ఇస్తుంది కాబట్టి ప్రకృతిని కూడ దేవతగా భావించేవారు. ఆర్యుల రాకతో పశుపోషణ·పురుషుల చేతిలోకి వెళ్ళి పితృస్వామిక సమాజం ఏర్పడిన తరువాతే మగదేవుళ్ళు వచ్చారు. అంటే ఆర్యుల దండయాత్రలకి పూర్వం దళితులంతా అమ్మదేవతలను పూజించారనేది స్పష్టం. ఇది మాతృస్వామిక వ్యవస్థకు చిహ్నాం. ఈ అమ్మ దేవతల పేర్లు, దళిత స్త్రీల పేర్లు ఒకే విధంగా కానవస్తాయి. గంగమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, నూకాలమ్మ, మైసమ్మ, పైడితల్లి, పోలేరమ్మ, సత్తెమ్మ మొదలగునవి. సమ్మక్క, సారక్క, లనే దళిత స్త్రీలు దేవతలుగా ఈ నాటికి కొనియాడబడుతున్నారు. ఇక్కడ మగదేవుళ్ళు కనిపించరు. వీరు ఆర్యుల పితృస్వామిక వ్యవస్థతో పాటు సృష్టించబడ్డారు. తరువాత పాత దేవతలను కొత్త దేవుళ్ళకు భార్యలను చేసారని డి డి.కోశాంబి అభిప్రాయం. దళిత వాసాల్లో అమ్మ దేవతల గుళ్ళు

కనిపిస్తాయి. అగ్రకులాల ఆవాసాల్లో కృష్ణుని, రాముని గుళ్ళు కనిపిస్తాయి. అమ్మ దేవతల పూజలు ఆనాడు స్త్రీలకే పరిమితం. బోనాల పండుగ ఇందుకు నిదర్శనం. ఈ అమ్మదేవతలకు జరిగే జాతరలు కూడ దళితులే నిర్వహిస్తూ వుండడం పరిశీలించదగ్గది. వీళ్ళెవరూ ఆర్యుల దేవుళ్లు కాదు. ఇటువంటి జాతరలు వారు చేయరు. కొంతమంది అమ్మ దేవతలను ఆర్యులు తమ దైవ సంతానంలో కలిపేసుకున్నారు. ఇందుకు మంచి ఉదాహరణ పార్వతి. శివుడి భార్యగా పార్వతి మనకు తెలుసు. కొన్ని ప్రాంతాల్లో ఈ దేవత కాళిక, దుర్గ రూపంలో, నాలుగు చేతులు, కోరలు, రక్తంతో తడిసిన నాలుక వంటి అటవిక లక్షణాలతో దర్శనమిస్తుంది. ఇవేవీ బ్రాహ్మణ దేవతల లక్షణాలు కావు (శివుడు కూడా అనార్యదేవుడే. దీనిని ముందు ముందు చర్చించాను). ఆర్య గణాలు అనార్యులను లొంగదీసుకున్న వైనం ఇది సూచిస్తుంది. పార్వతికి ఒక కొడుకు కుమారస్వామి వాహనం నెమలి (కుదురు చిహ్నం). మరొక కొడుకు వినాయకుడు ఏనుగుతల, ఎలుక వాహనం (కుదురు చిహ్నం). శివుడి వాహనం నంది. అటవికులకు ఆరాధ్య దైవం. దీనిని బట్టి ఈనాటికి అనార్యులైన దళిత దేవతలే పూజింపబడుతున్నారని అనవచ్చు. బుద్ధుడిని కూడ విష్ణువు అవతారంగా మార్చాలని ఆర్యులు ప్రయత్నించారు. కాని ఆనాటి దళితులు నాగరికులు కావడంతో అది సాధ్యపడలేదు. బౌద్ధమతం స్వతంత్రంగానే వెలుగొందుతుంది.

సామాజిక కట్టుబాట్లలో భాగంగా కులపెద్దలను, నాయకులను ఎన్నుకోవడం కనిపిస్తుంది. పెద్దమాల, పెద్దమాదిగ పేర్లతో ఈ నాయకులు పిలువబడతారు. ఇది అటవిక యుగంలో గణనాయకుని ఎన్నుకునే వారసత్వానికి నిదర్శనం. ఆనాడు సమూహం లేదా కుదురు లేదా గణం ఈనాడు ఉమ్మడి కుటుంబాలుగా దళితుల్లో కొనసాగుతున్నాయి.

## గిరిజనులు, దళితులు ఒకే సంతతివారు

గిరిజనులు, దళితులు (అటవిక మానవుని వారసులు) ఈ దేశ మూల వాసులు అని చెప్పడానికి తగినన్ని ఆధారాలున్నాయి. గిరిజనుల్లో చెంచులు, యానాదులు,

కొండరెడ్లు, సవరలు, గోండులు, కోయలు వీరి వృత్తులను, ఆచారాలను పరిశీలిస్తే వీరిద్దరూ ఒకరేనని చెప్పవచ్చు. చెంచులు సంచార జీవితాన్ని గడుపుతూ, గుహల్లో వుంటారని, చెట్ల ఆకులను ధరిస్తారని, చర్మంతో కుట్టిన టోపీని పెట్టుకుంటారని, విల్లంబులతో వేటాడతారని, వెదురుని రాపాడించి నిప్పును తయారు చేస్తారని ఫెరిస్తా అనే చరిత్రకారుడు వర్ణిస్తాడు. ఇవి అటవిక మానవుని లక్షణాలకు ఏమాత్రం తీసిపోవు. జంతువుల వేట, రాతి ఆయుధాలు, విల్లంబులు వంటి రాతి యుగ లక్షణాలను గిరిజనులలో చూడవచ్చు. ఒకప్పటి పనిముట్లు ఇప్పుడు ఆయుధాలైనాయి.

యానాదులు పక్షులు, తాబేళ్లు, చేపలు మొదలైన వాటిని వేటాడుతారు. వీరు సోదె చెబుతుంటారు. మంచి ఆరోగ్య వంతులు. వీరిలో ఐకమత్యం ఎక్కువ. కోయలు నిజాయితీ పరులు. వీరు ధైర్య సాహసాలకు పెట్టింది పేరు. నృత్యాల్లో ఆరితేరిన వారు. పోడు వ్యవసాయం, వేట వీరి ప్రధాన వృత్తులు. ఇక సవరులు, మేదరులు హస్తకళలలో నేర్పరులు. బుట్టలు, చాపలు అల్లడం వృత్తిగా జీవిస్తున్నారు. ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి అనే గ్రంథంలో కంబంపాటి సత్యనారాయణగారు పై విషయాలనే చెపుతూ గిరిజనులు, దళితులు ఉమ్మడి కుటుంబంవారని నిర్ధారించారు.

వీరిద్దరూ ఒకే మూలం వారైనప్పుడు వీళ్ళమధ్య ఇప్పుడున్న అంతరం ఎలా ఏర్పడినది? అనే ప్రశ్న ఉదయిస్తుంది. ఇది చాలా సులభంగా విడిపోయే చిక్కుముడి కోతినుండి మానవుడు పరిణామం చెంది, నాగరికుడైనప్పటికీ కోతి జాతి అలాగే మిగిలిపోయింది. అదే విధంగా అనాగరిక గణాలు నాగరిక సమాజాలుగా మారుతున్న తరుణంలో అనాగరికి గణాలు అట్లాగే జీవనం కొనసాగిస్తున్నాయి. అంతేగాక భారతదేశంలో దట్టమైన అడవులు, పర్వతాలు, లోయలు వుండుటవల్ల ఒక గణం మరొక గణంలో కలిసే అవకాశం లేకపోయింది. ఇవి విడివిడిగా స్వతంత్రంగానే నివశించాయి. అటవిక దశల్లోని మూడొంతుల లక్షణాలు భారత ఉపఖండంలోని దళితులకు సరిపోతున్నాయని మోర్గాన్ పండితుడు వివరించారు. కాబట్టి ఆర్యులకు ముందు సమాజ తొలిరూపాల్లో ఈనాటి గిరిజనులు, దళితులే ఇక్కడ నివశించారనేది చారిత్రక సత్యం.

## ద్రావిడ భాషా కుటుంబం

దళితులు, గిరిజనులు ఆది భారతీయులు అని చెప్పడానికి మరొక చారిత్రక ఆధారం "భాష". సంస్కృతం, గ్రీకు, లాటిన్, వెల్టిర్, గోతిక్ భాషలు ఆర్యభాషలు, విలియమ్ జోన్స్ ప్రకారం దళితులది ద్రావిడ భాషా కుటుంబం. రాస్మస్ రాస్క్, ఫ్రాన్సిస్ డబ్ల్యు ఎలిస్, బిషప్ కాల్వెల్ అనువారలు ద్రావిడ భాష ఆర్యేతర భాషని తమ పరిశోధనల ద్వారా వెల్లడించారు. ద్రావిడ భాషలో దాదాపు 20 భాషలున్నాయి. ఆర్య భాషల కంటే ముందుగానే ఇవి వాడుకలో ఉండి నేటికి ప్రజల భాషలుగా, అధికార భాషలుగా చెలామణి అవుతున్నాయి. వీటిని వివిధ ప్రాంతాల్లో దళితులు, గిరిజనులు అసంఖ్యాకంగా వాడుతున్నారు. బ్రాహుయీ, కుడుక్, కుయ్, కువి, కూచి, మండ, పర్జీ, నాయికీ, పెంగో, కొలామి, గోండీ, గదబ, తెలుగు, తమిళం, మళయాళం, కొడగు, తొద, కుట, కన్నడం మొదలైనవన్నీ ద్రావిడ భాషకు చెందినవి. కోయలు, సవరలు, గోండులు మొదలైన గిరిజన తెగలు గోండు భాష మాట్లాడుతారు. హిమాలయ పర్వత ప్రాంతాల్లోని కిరాలు కిరా భాషను వినియోగిస్తారు. కొండ సవరలు తెలుగు-ఒరియాల మిశ్రమ భాషను మాట్లాడుతారు. వీరి భాషలో జంట పదాలుంటాయి. ఉదాహరణకి జెలు-మెలు, తంగ్లీ-మంగ్లీ మొ॥నవి. యతి ప్రాశలు, పోల్చుట, పొడుపుకథలు వీరి భాషలో ఎక్కువగా కనిఇస్తాయి. ఈ విధంగా భాషాపరంగా కూడా ఈ ప్రజలే ఈ దేశ మూల వాసులని అవగతమవుతుంది.

## నదీ నాగరికత

నదీ తీరాల్లోనే నాగరికతలు వర్ధిల్లినాయని అందరికీ తెలిసిన విషయమే. (నదీ నాగరికతలు గూర్చి ముందు అధ్యాయంలో వివరించాను) దళిత నివాసాలు ఈ నాటికి నదీ తీరం వెంబడి ఉండటం గమనించ తగ్గది. దళితుల్లో ఒకరైన జాలర్లు ఇందుకు ఉదాహరణ. వ్యవసాయం కోసం, వేటకోసం ఈ ప్రాంతం అత్యంత అనుకూలం. పల్లి, చేపల, పీతల వంటివి నీటిలో వేటాడే జంతువుల పేర్లే వారి ఇంటి పేర్లుగా మారినాయి.

పై వివరణలను బట్టి పాతరాతియుగం, కొత్తరాతియుగం, లోహయుగం కాలం నాటి వివిధ చారిత్రక, సామాజిక, సాంస్కృతిక ఆదారాలను బట్టి, బాషలు, ఆచారాలు, కట్టుబాట్లు, నైతిక విలువలు, వృత్తులు, దేవతలు ఇలా అన్ని రకాల జీవన సంస్కృతులు నేటికి దళితుల జీవితాల్లో పెనవేసుకుని వుండడాన్ని బట్టి ఈ దేశ మూల వాసులు దళితులేనని తేలిన సత్యం. అంతే కాకుండా దళితుల భాషలు ఆర్యేతర భాషలని, ఆర్యులకు పూర్వం ఈ దేశంలో ఉన్నది ఆర్యేతరులు అని వారి చరిత్ర, సంస్కృతులు ఆర్యేతరమైనవని ఆర్య గ్రంధాలే నొక్కి చెపుతున్నాయి.

చారిత్రక పూర్వ యుగం నుండి ఈ విధంగా ఈ దేశ వారసులు గురించి ఆధారాలు, ఋజువులు లభ్యమవుతూ వుంటే "సింధునాగరికత" ఈ దళితుల ప్రాశస్త్యాన్ని, వారి నాగరికతను వారి వైభవాన్ని, ఈ దేశ పూర్వ పరిపాలకులుగా వారి వైశిష్టతని, ఈ భారతదేశపటంపై వారి పరివ్యాప్తిని ప్రబలంగా నిరూపిస్తుంది.



# సింధు నాగరికతా నిర్మాతలు దళితులే

## అటవిక యుగంనుండి నాగరికతా యుగంలోనికి

పాతరాతి, కొత్తరాతి యుగాలలో సుదూర కాలం పాటు అటవిక జీవనాన్ని గడిపిన ఆదిమానవుడు నాగరికత వైపు దృష్టి మరల్చాడు. ఈ సుదూర కాలంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొన్నాడు. నేటివలె మనిషికి, మనిషికి మధ్య వైరుధ్యం లేదు. ఆనాడు మనిషికి-ప్రకృతికి మద్యే వైరుధ్యం వుంది. ఒక వైపు ప్రకృతి మీద ఆధారపడుతూనే మరొక వైపు ప్రకృతితో భీకర పోరాటం చేసాడు. ఇంతకు ముందువలె వైపరీత్యాలకు భయపడటం లేదు. వాటిని ఎదిరించగల ధీశాలుడయ్యాడు. ఇందుకు తను ఆధునీకరించుకున్న ఆయుధాలు, సమిష్టి జీవనం అమితంగా తోడ్పడ్డాయి. సమిష్టి జీవనం కోసం అటవిక గణాలు, జనపదాలు, కుదుర్లు, పల్లెవాసాలు మొదలగు జనసమూహాలు అన్నీ ఒక చోట చేరి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నాయి. ఈ స్థిర నివాసాలే భారతదేశంలో అతి ప్రాచీనమైన మహోన్నతమైన సింధూ నాగరికతను నిర్మింపచేసాయి.

5000 సంవత్సరాలనాటి సింధూ నాగరికత 80 యేళ్ళ క్రితం వరకు ఇతిహాసపు చీకటిలోనే వుండిపోయింది. సర్ జాన్ మార్షల్, కనింగ్హాం, ఆర్.డి బెనర్జీ ప్రభుతులు పురావస్తు తవ్వకాల్లో ఈ నాగరికతను కనుగొనే వరకు భారతీయులకు ఈ నగరం గూర్చి తెలియదు. అప్పటివరకు హిందూ వలసవాడ చరిత్రకారులు గంగానది పరివాహక ప్రాంతంలో కేవలం 1000 సంవత్సరాలనాడు ఏర్పడిన "పాటలీ పుత్రాన్నే" మహానగరంగా వర్ణిస్తూ వచ్చారు. 1121-22 మధ్య కాలంలో సింధూ మైదానంలో సింధూనది ఒడ్డున జరిపిన తవ్వకాల్లో దళితులు నిర్మించిన రెండు ప్రాచీన మహానగరాలు బయల్పడ్డాయి. దళిత మేధా సంపత్తికి, దళితుల వైభవానికి సాక్షీభూతంగా నిలచిన ఈ రెండు మహానగరాలు ప్రపంచ నాగరికతలకే తలమానికం అయ్యాయి.

రెండు మహానగరాల్లో మొదటిది మొహంజదారో, ఇది ప్రస్తుతం పాకిస్తాన్‌లో సింధు రాష్ట్రంలో లర్ఖానా జిల్లాలో ఉంది. రెండవది హరప్పా. ఇప్పుడిది పంజాబ్‌లో

మౌంట్‌గోమరి జిల్లాలో రావినది ఒడ్డున వుంది. ఈ రెండు మహానగరాలు కాక సింధూనది ఒడ్డున దాదపు 70 నగరాలు వరకు పురావస్తు తవ్వకాల్లో వెలుగు చూసాయి. వాటిలో చండీఘర్‌కి సమీపంలోని రూపార్, గుజరాత్‌లోని లోథాల్, రాజస్థాన్‌లోని కాళీబంగన్, సింధూరాష్ట్రంలో కోట్‌ధిజి మొదలైనవి. హరప్పా నాగరికత సింధూ రాష్ట్రం, బలూచిస్తాన్, అవిభక్త పంజాబ్, ఉత్తర రాజస్థాన్, కథియవాడ్, గుజరాత్‌లను కలుపుకుని సువిశాల భూభాగమంతటా విస్తరించినది. వీటన్నింటిని కలిపి సింధూ నాగరికత అని, ఈ నగరాల్నింటిలోను జీవన సరళి, సంస్కృతి హరప్పాని పోలి వుండట వల్ల హరప్పా నాగరికతని, మొహంజదారో నాగరికతని పిలవడం జరుగుతుంది. దీనిని నాగరికత అని ఎందు కంటున్నామంటే అంతకు ముందు ప్రజలెవరూ ఇంతటి నాగరికతతో జీవించలేదు కనుక.

స్థిర నివాసాలు ఏర్పరచుకున్న జనవాసాలు పెద్ద గ్రామాలుగా వెలిసాయి. జనాభాలకు అవసరాలు పెరిగాయి. తదనుగుణంగా కొత్త వృత్తులు జనించాయి. కమ్మరి, కుమ్మరి, మంగలి, చాకలి, వడ్రంగి, నేత వంటి వృత్తులు నాగరిక సమాజంలో ఊపిరి పోసుకున్నాయి. కులాలు, మతాలు లాంటి విష సంస్కృతి అప్పుడు లేదు. వృత్తి మాత్రం వుంది. అవసరాలకు మించి గోధుమ, జొన్న, మొక్కజొన్న, బార్లీ, సజ్జలు, కొర్రలు, రాగులు ఇత్యాది ఆహార ధాన్యాలను పండించారు. వరిని మొట్టమొదట సింధు ప్రజలైన దళితులే పండించారు. ఇప్పుడు అందరూ వ్యవసాయం చేయనవసరం లేదు. ఆహార ధాన్యాలకు వస్తువుల మార్పిడి జరిగింది. మానవుడు తన భౌతికావసరాలు తీర్చుకోవడంలో తృప్తి పడలేదు. అంతకు మించిన అవసరాలను తీర్చుకోవడం కోసం అన్వేషణ ప్రారంభించాడు. తన జ్ఞానానికి మరింత పదునుపెట్టి పనిముట్ల తయారీలో, వస్తు ఉత్పత్తిలో నవీన పద్ధతులను కనుగొన్నాడు.

## నదీనదాల్లోనే నాగరికత

నదులకు నాగరికతలకు ఉన్న సంబంధమేమిటి? అని ప్రశ్నించుకున్నప్పుడు, ప్రపంచంలోని తొలి నాగరికతలన్నీ నదీ తీర ప్రాంతాల్లోనే విస్తరించాయి.

మెసపుటేమియాలోని టైగ్రిస్, యూఫ్రేటస్ నదులు, ఈజిప్టులోని నైలునది, చైనాలోని హ్వాంగ్‌హూ (ఎల్లోనది), ఇండియాలోని సింధూనదులు నాగరికతలకు జీవం పోసాయి. దాదాపు క్రీ.పూ. 3500 సం॥లోనే మెసపుటేమియాలోని నగరాలు అవతరించగా, ఆ తరువాత ఈజిప్టు, భారతదేశంలోని ఇటువంటి నాగరికతలు వెలిసాయి. మరికొంతకాలానికి చైనా నాగరికత రూపు దిద్దుకుంది. అమెరికా తొలినాగరికత క్రీ.పూ. 1500వరకూ అవతరించలేదు. ఈ నాగరికతలన్నీ విడి విడిగా, స్వతంత్రంగా వేటికవే అవతరించాయనడంలో సందేహంలేదు. ఇవన్నీ వ్యవసాయం నుండి పుట్టిన నాగరికతలు గనుక వీటి మధ్య అనేక సారూప్యాలు కూడా వున్నాయి.

## సింధూవరప్రసాదం సింధూనాగరికత

నైలునదీ వరప్రసాదమైన ఈజిప్టులాగే, సింధూ నాగరికతకు సింధూనది వరప్రసాదం. క్రీ.పూ. 3000లో అవతరించిన భారతీయ సింధూ (దళిత) నాగరికత చారిత్రాత్మకమైనది. 1.3 మిలియన్ చ.మీ సువిశాల మైదానంలో, సుమారు 70 నగరాలతో నిర్మితమైన ఈ నాగరికత మహోజ్వలంగా వెలుగొందినది. వ్యవసాయానికి ఈ నదీ పరివాహక ప్రాంతం అత్యంత అనుకూలమైనది. ప్రతి సంవత్సరం సింధూనదికి వచ్చే వరదల వల్ల సారవంతమైన ఒండ్రు నేలలు ఏర్పడి తేలికపాటి వ్యవసాయానికి అనువుగా వుండేది. వ్యవసాయ, వస్తు ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు రవాణా చేయడానికి కూడ ఈ నది అనుకూలం. 20,000 చ.మైళ్ళు పరివాహక ప్రాంతం, సింధూనది సముద్రంలో కలిసే వరకు గల సమతల మైదానం ఇవన్నీ సింధూనది కేంద్రంగా నాగరికత అభివృద్ధి చెందడానికి అపురూపమైన భౌగోళికాంశాలు దోహదం చేసాయి.

## శత్రుదుర్భేద్యమైన నగర నిర్మాణం

నేటి సంస్కృతికి ఏమాత్రం తీసిపోని సింధు నాగరికతా వైశిష్ట్యం భారతావనిలో నలుచెరుగులా విస్తరించినది. భారతీయ నాగరికతకు సింధూ ప్రజలు చేసిన సేవ ఏ

కాలంలోను కనిపించదు. సింధూ ప్రజలు శత్రుదుర్భేధ్యమైన ఆధునిక భవంతులలో నివశించారు. నగర నిర్మాణంలో సింధూ ప్రజల వాస్తు అనుపమానమైనది. నిర్దిష్టమైన గణాంకాల ప్రకారం నగర నిర్మాణం జరిగినట్లు కనిపిస్తుంది. అద్భుతమైన కోటలు, రాజప్రసాదాలు, దుర్గాలు, సంపదలతో తులతూగే ప్రజలు ఎంతో విలాసవంతంగా జీవించారు. ఎత్తైన ప్రదేశంలో కోట, కోటచుట్టూ పెద్ద ప్రాకారం వుండేది. బహుశా కోటలో ప్రభుత్వ కార్యకలాపాలు జరుగుతుండేవేమో. ప్రధాన వీధులు ఉత్తర, దక్షిణాలుగా, ఉప వీధులు తూర్పు పడమరలుగా విశాలంగా నిర్మించి వున్నాయి. రాజవీధులు పదిమీటర్ల వెడల్పుతో ఉండి, పౌర నివాసాలు ఈ వీధులకు ఇరువైపుల నిర్మించబడ్డాయి. వీధి దీపాల ఏర్పాటు వుంది. కోటతో సహా అన్ని నివాసాలు కాల్చిన ఇటుకలతో నిర్మించబడ్డాయి. రెండంతస్థుల భవనాలు, చిన్న నివాసాలు, అన్నింటిలోను స్నానాల గదులున్నాయి. మందమైన గోడలో గల ఇంటికి గిలాభాలు, రంగులు వేయబడి వున్నాయి. చెక్కతో చేసిన తలుపులున్నాయి. వంటగదిలో మట్టిజాడీలు, మురికి నీరు పోవడానికి మట్టి గొట్టాలు, ప్రతి ఇంటికి పెరటిలో నుయ్యి, రొట్టెలు కాల్చుకోవడానికి పొయ్యి, బండ, రోలు, ఇంటి ఆవరణలోనే కుక్క, మేక వంటి పెంపుడు జంతువులు వున్నాయి. దీనిని బట్టి ఇప్పుడున్న ఆధునిక జీవితాన్ని 5000 సంవత్సరాలకు పూర్వమే సింధూనాగరికత పేరుతో దళితులు అనుభవించారని తెలుస్తుంది.

మొహంజదారోలోని దుర్గం సింధూ ప్రజల పనితనానికి నిదర్శనంగా నిలిచి, స్మశాన శిధిల అవశేషంగా మిగిలి పోయింది. దుర్గంలోని స్నానవాటిక భువిలో స్వర్గంగా వెలుగొంది ఆర్యుల దౌష్ట్యానికి కన్నీటి వాటికగా మిగిలిపోయింది. స్నానవాటిక చుట్టూ వున్న గదులు వస్త్రాలు మార్చుకోవడానికి కావచ్చు. స్నానవాటికకు పశ్చిమాన 27 బ్లాకులు వున్నాయి. ఇది హరప్పాలోని ధాన్యాగారాన్ని పోలివుంది. హరప్పాలోని ధాన్యాగారం నదికి దగ్గరగా నిర్మించబడిన దీర్ఘచతురస్రాకారపు కట్టడం. ధాన్యాన్ని రవాణా చేయుటకు, నిలువ చేయడానికి దీనిని ఎంతో కౌశల్యంతో నిర్మించారు.

"లోధల్" అనే పట్టణంలో శిధిలాల్లో కనుగొన్న ఓడలు ఆగే రేవు స్థలం ఈ

నాగరికతకు గొప్ప ఆకర్షణ. డాక్టర్ ఎస్.ఆర్.రావు పురావస్తు తవ్వకాలలో దీనిని గుర్తించి ఓడనుండి సామాన్లు దించే చోటుగా దీనిని వర్ణించారు. అలలకు, ఉప్పెనలకు తట్టుకునే విధంగా ఈ రేవు నిర్మాణం జరిగింది. ఇసుక దిబ్బలు, చవిటి పర్రలు, సముద్ర సంబంధ వస్తువులు ఇక్కడ కనుగొనడంతో సముద్రయానానికి ఇది నిదర్శనం. లంగరు వేయడానికి ఉపయోగించే రంధ్రాలున్న రాళ్ళు ఇక్కడ లభించాయి. పూసల పరిశ్రమ ఒకటి ఇక్కడున్నట్లు గుర్తించారు. ఇక్కడ గల పౌర నివాసాలు హరప్పా ప్రణాళికనే ప్రతిబింబిస్తున్నాయి.

ఇటువంటి వైభవోపేతమైన సంస్కృతీ నిర్మాతలు ఆర్యేతరులైన దళితులేనని చెప్పినపుడు ఆశ్చర్యం కలుగుతంది. కొందరు బహుశా నమ్మకపోవచ్చు. ఎందుకంటే- ఆర్యుల దృష్టిలో సమాజపు పై మెట్టులో మరొకరుండడం వారికి ఆత్మహత్యా సదృశ్యం. దళితుల చరిత్రను కావాలని తుడిచిపెట్టి కాల్పనికమైన ఇతిహాసాలను వీరికి వ్యతిరేకంగా సృషించారు. దాచినా దాగని వీరి చరిత్ర ఇతిహాసాలలో ఆర్యేతర వ్యతిరేకతనుండి పురావశేషాలను బట్టి వెలికి తీయాల్సిన అవసరం వుంది. దళితులు తమ చరిత్రను బధ్రపరుచుకోవాలనే జిజ్ఞాస లేదు. ఎందుకంటే- తమ అపురూపమైన చరిత్ర, సంస్కృతి ఆర్యుల కుటిల దౌష్ట్యానికి కుప్పకూలి పోతుందని వారు ఊహించి ఉండరు. దళిత శిధిల అవశేషమోడులు మళ్ళీ చిగురించడానికే వారి చరిత్రలు వెలుగు చూస్తున్నాయి.

క్రీస్తు పూర్వము 300 ప్రాంతంలో మొగస్తనీస్ అనే గ్రీకు యాత్రికుడు చంద్రగుప్తుడి దర్బారుకు వచ్చి పాటలీ పుత్ర నగరంలో తను చూసిన నగర నిర్మాణం, ప్రజల విలాసవంతమైన జీవితాలు, రాజకీయ, వాణిజ్య, సైనిక ఏర్పాట్లను గూర్చి వర్ణిస్తాడు. అతని వర్ణన హరప్పా వర్ణనను స్ఫురింప చేస్తుంది గాని, ఋగ్వేదంలోని ఆర్యుల జీవితాన్ని కాదు. సింధూ ప్రజల యొక్క ఇంతటి ఐశ్వర్య సంపదలకు కారణం ఏమిటి? అటవిక యుగం నుండి సింధూ నాగరికత అంతటి ఉత్కృష్ట దశకి ఎలా చేరుకున్నారు? ఈ ప్రశ్నలకి చరిత్ర ఇచ్చే వివరణ ఏమిటో పరిశీలిద్దాం.

# సింధూనాగరికతా వైభవం

సింధూనాగరికతా వైభవానికి వ్యవసాయము, వ్యాపారము రెండూ కారణమయ్యాయి. వ్యవసాయంలో వీరు అదనపు ఉత్పత్తులను సాధించి వుండాలి. నాటిన విత్తనానికి 60-80 గింజలు అదనంగా ఉండేదని అంచనా. సింధులిపిలో నాలుగు పళ్ళున్న ముళ్ళ కర్ర లాంటి సంకేతం వుంది. ఇదే పరికరం పురావస్తు తవ్వకాలలో అనేకం లభ్యమయినాయి. బహుశా ఇది తేలికపాటి వ్యవసాయానికి వినియోగించి వుండవచ్చని చరిత్రకారుల అభిప్రాయం. నదికి సహజమైన అడ్డుకట్టలుండి వ్యవసాయ భూమిని పెంచాయి. వరి, గోధుమ, బార్లీ, సజ్జలు, ఆవాలు, బఠానీలను పండించేవారు. రంగాపూర్,లోథల్ పట్టణాల్లో మట్టికుండలో వరి ఊక, వరినారు లభ్యమయినాయి. వ్యవసాయంతో పాటు మేకలు, గొర్రెలు, మూపురాలున్న ఎద్దులు, పెంపకం, పిల్లులు, కుక్కలు, పందులు వీరి పెంపుడు జంతువులుగాను ఉన్నట్లు తెలుస్తుంది. హరప్పా ముద్రికలపై మూపురం వున్న ఎద్దు బొమ్మ వుంది. ఇవి అనేకం లభ్యమయినాయి. కొన్ని ముద్రికలపై అమ్మతల్లి, వృక్షముకూడ వున్నాయి.

పత్తిని పండించినది తొలుత సింధు ప్రజలే. గ్రీకులు దీనిని సింధన్ అని పిలిచేవారు. ప్రత్తి నుండి నూలు వడకడం, బట్టలు నేయడం కూడ వీరికి మరొక వృత్తి. దీనినే సౌచిక వృత్తి అంటారు. హరప్పా శిథిలాలలో సూదులు, కంచు, రాగి బొత్తములు బయల్పడినాయి. సూచీవానకర్మను చతుష్షష్ఠి కళలలో ఒకటిగా వాత్స్యాయనుడు పేర్కొంటాడు.

ఆటవస్తువులు, అలంకరణ వస్తువులు, పూసలు, మట్టి, గుజ్జుతో తయారు చేసినవి విస్తారంగా లభించాయి. పలుచటి రేకుతో తయారు చేసిన పాత్రలు, ఈటెలు, బాకులు, బాణపు మొనలు, గొడ్డళ్ళు, క్షురికలు మొదలగు అవశేషాలు వాటిని తయారు చేసే కమ్మరి కొలుములు కూడా కనుగొన్నారు.

సింధుప్రజల నగర జీవితానికి వారి వ్యాపారమే కీలకం. సింధూ - మెసపటేమియాల మధ్య వ్యాపార సంబంధాలుండేవని చెప్పడానికి అనేక పురావస్తు

ఆధారాలున్నాయి. లోథల్ పట్టణంలోని ఓడరేవు వద్ద లభించిన త్రాసులు, తూకపు తొట్టెలు, రాళ్ళను బట్టి వ్యాపారంలో వీరి దక్షతను గమనించవచ్చు. మొహంజదారో యొక్క ముద్రికలు మెసపుటేమియాలోను, బాబిలోనియాలోను, దొరకడం వల్ల వ్యాపారం పెద్ద ఎత్తున నడిచేదని నిర్ధారించవచ్చు. ఆహార ఉత్పత్తులతో పాటు, పూసలు, నూలు వస్త్రాలు, టెర్రాకోట్ విగ్రహాలు జలమార్గం ద్వారా రవాణా చేసేవారు. వేటిని దిగుమతి చేసుకున్నారో ఇతమిద్ధంగా తెలియదు.

ఈజిప్టు, మెసపుటోమియా, సుమేరియాలవలె కాక సింధూ ప్రజలకు సాహిత్య పరమైన ఆధారాలు లేవు. అమ్మతల్లి ముద్రికలను బట్టి స్త్రీ దేవతలను వీరు ఎక్కువగా పూజించేవారని తెలుస్తుంది. పశుపతి ముద్రికలు కూడ లభించాయి.(దీనిని ముందు ముందు వివరించాను). వృక్షాలను కూడ పూజించేవారని వారి ముద్రికలను బట్టి తెలుస్తోంది.

ఈవిధంగా వ్యవసాయం, వ్యాపారము ఈ రెండూ సింధూనాగరికత వర్ధిల్లడానికి జీవగర్రగా నిలిచాయి. సింధూలోయ అవశేషాల నేలమట్టం 30 నుండి 50 అడుగులు పెరిగింది. కాబట్టి అది 1000 సంవత్సరాలపైనే నిలిచింది. అని భావిస్తే ఆ కాలాన్ని క్రీ.పూ. 3000-1750 వరకు నిర్ధారించారు. ఈ నాగరికత ఉచ్ఛదశలో ఉన్న కాలం క్రీ.పూ. 2000.

## సింధూ నాగరికత - దళితుల వారసత్వం

ఈ నాగరికత గూర్చి నేనెందుకు ఈ సుదీర్ఘ వివరణ ఇవ్వవలసి వచ్చిందంటే, సింధూ ప్రజల యొక్క ప్రతి ఆచరణ, ఆచారం, వస్తు సామాగ్రి, జీవన విధానం అన్నీ దళితుల జీవన గమనంలో ప్రవహిస్తూనే వున్నాయి. సింధూ వారసత్వం నేటి మాల, మాదిగలో అణువణువునా కనిపిస్తుంది. సింధూ జన్యు వారసత్వం యుగయుగాల నుండి తరతరాలవరకు దళితులకూ సంక్రమిస్తూనే వుంది. వారి ఆచార వ్యవహారాలు నేటికీ మాల, మాదిగలలో సంపూర్ణంగా నిలిచివున్నాయి. దళితుల చరిత్ర, సంస్కృతి విశాలమైనవి. దీనిని ఎక్కడ నొక్కినా అసంపూర్తిగానే మిగిలిపోతుంది.

భారతీయ చరిత్ర, సంస్కృతులకు ఆర్యగ్రంథాలే ప్రమాణం అని మనం అనుకున్నపుడు, ఆ గ్రంథాలే "సింధునాగరికతా నిర్మాతలు ఆర్యేతరులు" అని గట్టిగా చెవుతున్నాయి. ఈ ఆర్యేతరులు దళితులేనని చెప్పడంలో కూడ ఏ విధమైన అభ్యంతరాలు లేవు. సింధూ నాగరిక సమాజంలో దాస్యమూలేదు. కులాలూ లేవు. మతమూ లేదు. వీరి సమిష్టి, శ్రమైక జీవనాలే ఈ నాగరికత మహోన్నతంగా వెలుగొందడానికి కారణం.


సింధు ప్రజలు దైవాంశ సంభూతంగా కొలిచే అమ్మ దేవత పూర్వీక మానవుడి నుండి సింధూ నాగరికత వరకు ఆ తరువాత ద్రావిడులలో, నాగులలో, ఈనాటి దళితులలో మనకు కనిపించే వారసత్వానికి నిదర్శనం (లోగడ దీని గురించి వివరించాను). సింధూ స్త్రీలు ఉపయోగించే పూసలు, కంఠి, మురుగులు, కాళ్ళకు ఖాది మొదలైన భూషణములు దళిత స్త్రీలు, ఆదిమజాతులైన గిరిజనులు, లంబాడీలు ఉపయోగిస్తున్నారు. సింధు ముద్రలపైగల జంతువులు, వారి నివాసాలలో కనిపించే జంతువులు రాతియుగం నుండి దళిత యుగం వరకు ఒకే రకమైన సాంప్రదాయం కనిపిస్తుంది. ఇతర వృత్తులు ఎలా కొనసాగుతున్నాయో ఇంతకు ముందు వివరించడం జరిగింది. సింధూజాతిలోగల మాతృస్వామిక వ్యవస్థ ఆర్యులలో కనిపించదు. ఆర్యుల దృష్టిలో స్త్రీకి స్థానం లేదు. ఇది కూడా దళితుల వంశవృక్షంలో మనకు కనిపిస్తుంది. వ్యవసాయం, వ్యాపారం, మంగలి, చాకలి, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి మొదలైన వృత్తుల వారు హైందవ కుల విషవలయంలో చిక్కుకుని "అగ్రకుల" ముద్ర వేసుకున్నప్పటికీ ఆదిలో వీరంతా దళితులేనని గుర్తుంచుకోవాలి. దళితులలో గల మట్టి పాత్రల వాడకంలో కూడా సింధూ వారసత్వం కనిపిస్తుంది.

సింధూ జాతి ప్రజల ఆచార సాంప్రదాయాలు, సాంస్కృతిక లక్షణాలు, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, వృత్తులు మొదలగునవన్నీ భారతదేశంలో ఈనాడు దళితులుగా ముద్రపడిన వారందరికి నూటికి నూరుపాళ్ళు సరిపోతున్నాయి. సింధూ ప్రజల వారసత్వపు లక్షణాలు దళితులకు అన్వయించేటప్పుడు అవి సూక్ష్మలక్షణాలే కావచ్చు.




72,858


కాని వాటిలో తరతరాలకు సంక్రమించే స్థూల సాంప్రదాయం వుంది. సంస్కృతి వుంది. అన్నింటికి మించి "అనార్య" గుర్తింపు వుంది. సింధూ నాగరికతా నిర్మాతలైన ద్రావిడులు తదనంతరకాలంలో ఎలా పరిణమించారు? అనే విషయాన్ని మరింత పరిశోదిస్తే ఈ దళితుల పూర్వ వైభవం ఎలా ఉండేదో మనకు మరింత ద్యోతకమవుతుంది.




సింధూ ప్రజలు నిర్మించిన మొహంజాదారోలోని అద్భుతమైన కోట



శిథిల రూపంలో కూడా నిత్య నూతనంగా కనిపించే సింధూప్రజల స్నాన వాటిక.



మొహంజాదారో లోని తీర్చిదిద్దిన వీధులు, మురుగునీటి కాలువ వ్యవస్థ.



సింధూ శిథిలాలలో లభ్యమైన "వృషభపు" ముద్రిక. సింధూజాతి పూజించిన ఈ వృషభం తరువాత శివుడికి వాహనమైన నందిగా మారింది.



సింధూ ప్రజల "టెర్రాకోట" విగ్రహాలు.

# సింధూనాగరికత - ద్రావిడులు

సింధూ జాతి ప్రజలనే భాషాపరంగా "ద్రావిడులు" అని పిలవడం పరిపాటి. సింధూ సంస్కృతే ద్రావిడ సంస్కృతి. ద్రావిడ సంస్కృతే దళిత సంస్కృతిగా పరిణామం చెందినది. భారతదేశ ప్రాచీన చరిత్రను వ్రాసేవారికి దళితులు, దాసులు/దస్యులు, ద్రావిడులు, నాగులు ఈ పదాలు సుపరిచితాలే. సింధునాగరికతపై ఆర్యుల దండయాత్ర తరువాత ఋగ్వేదంలో కనిపించే అనాస:, కృష్ణవర్ణ, మృధ్రవచ:,అపవ్రత: అనే వర్ణాలను బట్టి వీరందరూ ఆర్యుల విరోధులని, ఈ దేశమూలవాసులని అవగతమవుతుంది. భారతదేశంలో రెండే జాతులున్నాయి.

1. రాతియుగంలో పూర్వీక మానవులు భాషాపరంగా ద్రావిడులుగా మారి సింధూ నాగరికతను నిర్మించినవారు.

2. సింధూనాగరికతపై దాడిచేసి దానిని ధ్వంసం చేసిన ఆర్యులు.

ఆర్యుల గూర్చి తరువాత చర్చిద్దాం. ఇక ద్రావిడులు భాషాపరంగా ద్రావిడులు ఇలా అయ్యారనేది చూద్దాం. ద్రవిడ అనే పదం తమిద అనే పదాన్ని సంస్కృతీకరించడం వల్ల ఏర్పడిందని అంబేద్కర్ తన అస్పృశ్యులెవరు అనే గ్రంధంలో వివరించారు. తమిళ సంస్కృతంలో దమిళ అయింది. తరువాత దమిల్ల ద్రవిడ గా మార్పు చెందినది. (వాశిష్టీ పుత్ర శ్రీ శాతకర్ణి (క్రీ.శ.2వ శతాబ్ధి) ప్రాకృతం, తమిళభాషలలో వేసిన ద్విభాషా నాణెంను బట్టి ద్రావిడులైన ఆంధ్ర-తమిళ ప్రజలకు మధ్య ఉండే సంబంధాన్ని ఊహించగలం) ఈ ద్రవిడ భాషను ఉపయోగించినవారే ద్రావిడులయ్యారు. ద్రవిడ భాష ఆర్యులు రాకముందు యావద్భారతదేశం మాట్లాడిన ఆర్యేతర భాష. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు ప్రజలు వినియోగించిన భాష. దేశమంతా నాగులు మాట్లాడిన భాష. (ఉత్తరాదిన ద్రావిడులు నాగులుగా రూపొందారు. తరువాత అధ్యాయంలో వివరించాను) తరువాత ఉత్తరాదిన నాగులు తమిళాన్ని వదలి సంస్కృతాన్ని స్వంతం చేసుకున్నారు. దక్షిణాదివారు సంస్కృతాన్ని అంగీకరింపక ద్రావిడభాషనే మాట్లాడారు. దీనిని బట్టిచూస్తే సింధూవాసులు భాషాపరంగా ద్రావిడులుగా పరిణామం చెందారనేది సత్యం.

తమిళ పదానికి ద్రావిడ పదమే మూలమని కొందరి సంస్కృత పండితుల అభిప్రాయం. తమిళమే ప్రాచీనమైనది అని చెప్పే పరిశోధనలు కూడా ముందుకొచ్చాయి. మధ్యధరా సముద్రతీరంలోని క్రీటు ద్వీపము (క్రీటు-కిర-కిరాతుల గ్రామం నాగుల ఏలుబడి) ప్రాచీన నాగరికతకు పుట్టిల్లు ఈ నాగరికతా నిర్మాతలైన ఆదిమ తెగలను తెర్మిలై అని పిలిచేవారు. ఆసియా మైనరులోని లిసియనులను త్రిమిలి అని పిలిచే వారు. తెర్మిలై-త్రిమిలి పదాలే దక్షణ భారత దేశంలో తమిళ రూపమున అవతరించాయి. ఏమైనప్పటికి ఈ సిద్ధాంతాల వల్ల ద్రవిడ, తమిళ పదాలు ఒకే భాషా జన్యాలని తెలుస్తుంది.

ద్రావిడ జాతులలో కొన్ని శాఖలు మిక్కిలి ప్రాచీన కాలమున వాయువ్య సరిహద్దుల గుండా భారత దేశమున ప్రవేశించారనేది కొందరి చరిత్రకారుల తీర్మానము. బెలూచిస్థాన్‌లోని బ్రాహుము భాషను ఈ సిద్ధాంతానికి నిదర్శనంగా చూపిస్తారు. అదీగాక ఆంధ్ర, ములక, పష్లవాది జాతులు ఒకప్పుడు పక్షానదీ తీరంలో నివశించినట్లు బ్రహ్మాండాది-పురాణములలో చెప్పబడింది. చారిత్రక యుగంలో పైన చెప్పబడిన ఈ జాతులు దక్షణాపదమున నివశిస్తున్నారు గాన ద్రావిడులు దక్షణ భారతదేశానికి వలస వచ్చారనేది బలపరుస్తుంది.

కాని, భారతదేశమునుండే అందునా దక్షణా పదమునుండే ద్రావిడులు ఉత్తరాపదానికి, మద్యధరా ప్రాంతానికి వలస వెళ్ళారనేది హీరాన్ పండితుడి అభిప్రాయం. ఈ సిద్ధాంతానికి కూడా చాలా బలవత్తరమైన పుపపత్తులున్నాయి. ప్రచీన ఈజిప్టియన్లు పంట్ దేశమునుండి వచ్చినట్లు తెలుస్తుంది. ఈజిప్టునేలిన తొమ్మిదవ రాజవంశము వారికి పాటలా జన్మస్థలము. ఈజిప్టునకిది తూర్పున ఉన్నది. పెక్కునదులతో కూడిన సారవంతమైన డెల్టా ప్రాంతమని తెలుపబడింది. ఈ ప్రాంతం సింధూ ముఖ ద్వారం. సింధూనది ముఖ ద్వారమునే పాటలానగరమన్నట్లు గ్రీకులు తెలిపారు. మహాభారతంలో నాగమాతయైన కద్రువ తనకుమారులను సముద్రం మీదుగా రమణీయకదేశము గొనిపొమ్మని గరుత్మంతుని ఆదేశించినది. కల్నల్ విల్‌ఫర్డ్ పరిశోధనలు ప్రకారం ఈ రమణీయకదేశమే ఈజిప్టు. గ్రీకుల పాటలీదేశమే మన ఇతిహాస

పురాణాలలోని పాతాళలోకం పాతాళలోకమే నాగలోకం ఈ అంశాల పరిశీలనను బట్టి నాగజాతి ప్రజలు కొందరు భారతదేశమునుండి ఈజిప్టునకు వలస వెళ్ళారనేది ఒక అభిప్రాయం.

ద్రావిడ జాతులలో మాతృదేవతారాధన చాలా విశిష్టమైనది. సింధూ ప్రజల అరాధ్య దైవము అమ్మతల్లి సర్వసృష్టికి కారణభూతురాలని, సమస్త సృష్టి ఆమె నుండే ఉద్భవించినదని భావించి పూజించేవారు. ఈ అమ్మతల్లియే నేడు దక్షణభారతదేశంలో గ్రామ దేవతగా పరివ్యాప్తిలో ఉన్నది. ఈమె ఆలయంలో శూద్రులే పూజారులుగా ఉండటం ఒక విశేషం. ద్రావిడుల అమ్మతల్లి భావనే పౌరాణిక మతమున త్రిమూర్తులు సహితం మూలమైన పరాశక్తిగా, దేవిగా ప్రవేశించినదనడానికి సందేహంలేదు. అమ్మతల్లి పరంగా సింధూ ప్రజలు ద్రావిడులు అని స్పష్టంగా ఋజువు అవుతున్న విషయం. ఈ భావనను మరికొన్ని ఉదాహరణలు పరిశీలిస్తే ఈ దళితుల వారసత్వం స్పష్టంగా తెలుస్తుంది.

## శివభక్తులైన దళితులు

మెడలో నాగుపాము (నాగుల చిహ్నం), తలపై గంగ (గంగమ్మతల్లి దళిత దేవత), చేతిలో త్రిశూలం (అటవికులు వేటకు ఉపయోగించినది), పులి చర్మం అచ్ఛాదనంగా గల శివుడు అనార్యతెగకు చెందినవాడుగా వెంటనే గుర్తించవచ్చు. ఈ శివుడు సింధూనాగరికతనుండి పశుపతి పేరుతో పూజింపబడినట్లుగా సింధూ శిథిలాలలో మూడు తలల పశుపతి ముద్రికలు అనేకం కనుగొన్నారు. పశుపతి నామధేయంగా, లింగారాధన పేరుతో ద్రావిడులు, నాగులు శివుడుని ఆరాధ్యదైవంగా కొలిచారు. శివుడికి గల ఈ ప్రజాకర్షణ వల్లే వైదిక యుగంలో ఆర్యులు శివుడిని తమ ముక్కోటి దేవుళ్ళు ఖాతాలో కలిపేసుకున్నరన్న విషయాన్ని అలా వుంచితే, ద్రావిడులలో లింగారాధన ప్రముఖంగా కనిపిస్తుంది.ఈ సాంప్రదాయమే క్రీటు ద్వీపములో శిలా స్తంభమును ప్రతిష్టించి ఆరాధించెడివారు. ఈ స్తంభ పూజా సాంప్రదాయాలకు అనుగుణంగానే

అశోకుడు బౌద్ధ క్షేత్రాలలో శిలా స్తంభాలను ప్రతిష్టించాడు. కొన్ని స్తంభాలు ఆయన ప్రతిష్టించినవికావు. జనాదరణ పొందిన నాటికే ఉన్న స్తంభాలపై శాసనాలు చెక్కించినాడు. నేటి దేవాలయాల ముందు నిలిపే స్తంభ ప్రతిష్ట ద్రావిడుల ఆచారమే ఈ స్తంభపూజ లింగారాధనకు మరొక రూపం. లింగారాధకులనే వైదికార్యులు శిశ్నదేవులు అని నిందించారు. శివలింగ పూజకు లింగారేధనే మూలం. సింధు ప్రజలలో వృషభారాధన కనిపిస్తుంది. ఆతరువాత ఈ వృషభం (నంది) శివుని వాహనమైనది. ఈ అంశాలన్నీ ద్రావిడులు శివభక్తులుగా మారిన వైనాన్ని నిరూపిస్తాయి.

ఈ విషయానికి మరింత బలాన్ని చేకూరుస్తూ కులం పునాదులులో కత్తి పద్మారావుగారు ఋజువులను చూపిస్తారు. వీరశైవుల్లో ఎక్కువమంది శివభక్తులున్నారు. వీరు బ్రాహ్మణ అగ్రవర్ణాధిపత్యాన్ని ఎదిరించినవారు. బిచ్చ బాబయ్య అనే మాలవాడు గొబ్బూరు అనే అగ్రహారంలో ఉండేవాడు. అతడిని ఆవూరి బాపనయ్యలు యీసడించి హింసించబోగా, ఆ ఊరిని శివుని ప్రసాదం విస్ఫులింగాలై తగలబెట్టిందని శ్రీశివభక్తమతంలో ఉన్నది. దీనిని బట్టి శివభక్తులైన దళితులు బ్రాహ్మణులపై పెద్దయుద్ధం చేశారని తెలుస్తుంది.

శివ భక్తుడైన మాదర దూడయ్య అనే మాల కులస్తుడు స్నానం చేసిన సరస్సులో మునిగితే కుష్ఠువ్యాధి వంటివి కూడ మాయమౌతాయని కథ వుంది. దీనిని బట్టి కూడ ఆనాడు దళితులు వీరశైవంలో ప్రసిద్ధి పొందిన వారని తెలుస్తుంది.

ఈవిధంగా సింధూ నాగరికతలోని పశుపతి, మహాయోగిగా, పురాణాలలో దిగంబరుడుగా, నేడు శివుడుగా రూపాంతరం చెందినారు. ఈ శివారాధనలో దళితుల వారసత్వం బాగా స్పష్టమవుతుంది. ఏది ఏమైనప్పటికి భారతదేశ రంగస్థలంపై అనార్యజాతులైన సింధూ నాగరికతా నిర్మాతలు ద్రావిడులు-నాగులు-కిరాతులు-నేటి దళితులు వీరందరి ఒకే మూలం అని ఋజువవుతున్న విషయం. ఇక ద్రావిడులు నాగులుగా ఎలా అయ్యారనేది చర్చిద్దాం.

# ద్రావిడులు - నాగులు

ద్రావిడులు-నాగులు ఒకరేనన్నది చారిత్రాత్మకంగా ఋజువవుతున్న విషయం. సామాజిక, సాంస్కృతిక, పురాతత్వ పరిశోధనలనేకం ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. పూర్వీకులు వదిలేసిన అంశాలనుండి, ఈ దేశ నాగరికతా వాసులపై ఆర్యులు సంధించిన ఇతిహాసాల నుండి ఈ మూలవాసుల యొక్క నాగరికతా వైభవాన్ని వెలికి తీయడానికి చారిత్రక ఆధారాలు మెండుగా ఉన్నాయి. నాగులు అత్యంత ఆధునికమైన, నాగరిక, రాజరిక జీవితాన్ని గడిపారనేది సత్యం. నాగుల పరివ్యాప్తిని బట్టి, శాసనాలను బట్టి, ఇతరత్రా ఆధారాలను బట్టి నాగజాతియొక్క విశిష్టత ద్యోతకమవుతుంది. నాగులు గూర్చి మేధావుల, పరిశోధకుల అభిప్రాయాలను పరిశీలిద్దాం.

## డా॥బి.ఆర్.అంబేద్కర్ పరిశోధన

ద్రావిడులు, నాగులుగా ఎందుకు విడిపోయారు? లేదా ద్రావిడులు-నాగులు ఒకరే ఎలా అయ్యారు? అనే ప్రశ్నలు ఇక్కడ ఉదయిస్తాయి. అంబేద్కర్ తన అత్యంత పరిశోధనాత్మక అస్పృశ్యులెవరు అనే గ్రంథంలో అ ప్రశ్నలకు చక్కటి సమాధానాలను వివరించారు. ఆర్యుల భారతదేశ దండయాత్ర తరువాత ఆర్యులతో నాగులకేర్పడిన సంబంధాన్ని నాగులపైన, వారి భాషపైన గుర్తించాలి. ఈ ప్రభావం ఉత్తరాదిన ఒకలాగ, దక్షిణాదిన ఒకలాగ ఉండటం చిత్రం. ఉత్తరాదిన నాగులు తమ మాతృభాష (ద్రావిడ భాష)ను వదిలిపెట్టి ఆర్యుల సంస్కృతాన్ని స్వతం చేసుకున్నారు. దక్షణాదివారు సంస్కృతాన్ని అంగీకరించలేదు. దక్షణాది వారికి మాత్రమే ద్రావిడులు అన్నపేరు స్థిరపడడానికి ఇదే కారణం దక్షణాది వారిని ద్రావిడులు అన్నందున నాగులు, ద్రావిడులు వేరనుకోరాదు. ఒకే ప్రజలకు రెండు పేర్లు మాత్రమే. నాగ అనేది జాతిపరమైన పేరయితే ద్రావిడ అన్నది భాషాపరమైన పేరు.

## పి.ఎఫ్.ఓల్డ్‌హోం పరిశోధన

దళితుల పూర్వీకులుగా చెప్పబడే ద్రావిడులు-నాగులు సంబంధం గూర్చి సి.ఎఫ్.ఓల్డ్ హోం పరిశోధనలు ప్రకారం, ప్రాచీనకాలం నుండి ద్రావిడులతో చేర, పాండ్య, చోళ అనే మూడు తెగలున్నాయి. చేర లేక సేర (ప్రాచీన తమిళంలో సెరాయ్) అనేది ద్రవిడ భాషలోని నాగ శబ్దానికి సమానార్థం. చేరమండలం, నాగ ద్వీపం నాగుల దేశాన్ని గురించి చెపుతున్నాయి. దక్షణాది ద్రావిడులు అసుర సంతతి వారని తెలుస్తుంది. వీరు గాక గంగానదీ లోయలో నాగదేవత సంతతి వారమని ఇప్పటికి చెప్పుకుంటూ వుంటారు. గంగానదీలోయలో అధిక భాగాన్ని చేరజాతి (నాగులు) పరిపాలించారనేది నిజం అంటే ఈ నాగులు ద్రావిడ చేర జాతికి చెందిన వారని నిర్ధారణ అవుతుంది.

చేర జాతీయులకున్న అనేక వింత ఆచారాల్లో ఒకటి, లిచ్ఛవుల తోటి, నేపాలులోని నేవారులతోటి గల సంబంధాన్ని తెలుపుతుంది. ప్రతి అయిదారిళ్లకు ఒక రాజును ఎన్నుకొని నుదుట రాజతిలకం దిద్ది రాజుగా ప్రతిష్టించడమే ఈ ఆచారం. లిచ్ఛవుల, నేవారీల సాంప్రదాయాలనేకం ద్రావిడులకు సరిపోతాయి. వీరంతా సర్పాలను పూజించేవారు. కాశ్మీర్‌లో నీల్‌నాగ్‌గా, నేపాల్ కర్కొటక నాగ్‌గా పిలిచినా వీరంతా ఒకే మూలం. లిచ్ఛవుల రాజధాని వైశాలిని కాపాడే దైవం నాగదేవతే. లిచ్ఛవులు నేవారీల, తమిళుల వైవాహిక సంబంధాలను బట్టి వీరందరి మూలం ఒకటేనని తెలుస్తుంది. నేవారీలలోను, పంజాబ్‌లోని అరట్టాలు, బాహికుల్లోను ఆస్తి హక్కు తమ మగ సంతానానికి కాక సోదరి సంతతికి చెందేది. ద్రావిడులలోను ఈ ఆచారం వుంది. అనేక విషయాల్లో ద్రావిడులు నేవారీల దాయాదులనిపిస్తుందని ద్రవిడ రచయిత శ్రీబాలకృష్ణ నాయర్ అన్నారు.

## కల్నల్‌టాడ్ పరిశోధనలు

చంబల్ నదీతీరంలో కంస్వా వద్ద కల్నల్ టాడ్ కనుగొన్న ఒక శాసనంలో ఉత్తర, దక్షిణ భారత దేశాల్లోని నాగజాతి వారిని కలిపే ఎన్నో అంశాలు ఉన్నాయని

ధృవీకరించారు. ఈ శాసనంలో అన్ని తెగలలోకి అతిబలమైన సార్య వంశపురాజైన సవీంద్రుడు తాఖ్యపాలుడని రాసి వుంది. దీనిని బట్టి తాఖ్యకు చెందిన నాగులను సార్య జాతిగాకూడ పిలిచేవారని తెలుస్తుంది. చేర(నాగ)జాతికి గల ప్రాచీన తమిళనామం సెరాయ్‌ని పోలి వుంది. ఆ కారణంగా సార్య లేదా తాఖ్య సట్లెజ్ లోయలకు చెందిన సరాజ్ జాతీయులు, గంగా లోయలోని చేరులు లేదా సెరాయ్‌లు, చేర జాతీయులు లేదా కేరళ జాతీయులు వీరంతా నాగదేవతారాధకులై వుండేవారు. హిమాలయ ప్రాంతంలోని సట్లెజ్ నది, బియాస్ నదీ లోయల మధ్య సార లేదా సియోరాజ్ అనే ప్రాంతం వుంది. ఇక్కడ నాగుల చిల్లర దేవుళ్ళను ప్రధాన దేవతలుగా కొలుస్తారు. ఎగువ చీనాబ్ లోయలో సియొరాజ్‌గా వ్యవహరించే మరో ప్రాంతం వుంది. ఇక్కడ కూడ నాగపూజ జరుగుతుంది. సరాజ్, సియొరాజ్, సియొరి, సార్య ఇవన్నీ గంగానదీ లోయలో నివశించే చేరజాతి, సేర, సేంద్రక, చింధక, సింధ, సింధూ మొదలగునవి ప్రాచీన ద్రావిడులలోని శాఖల పర్యాయపదాలు.

పైన పేర్కన్న పరిశోధనలే కాకుండా అనేక పరిశోధనలు, శాసనాలు కూడ ద్రావిడులు-నాగులు ఒకే సంతతివారని ఋజువు చేస్తున్నాయి. వీరు భారత దేశమంతటా వ్యాప్తి చెంది రాజ్యాలను నిర్మించి రారాజులుగా వెలుగొందారు.

## భారతదేశమంతటా పరివ్యాప్తమైన నాగులు

భారత దేశంలో విస్తారమైన ప్రాంతాన్ని నాగులు పరిపాలించారని, సాంస్కృతికంగా, సామాజికంగా ఉన్నత స్థాయికి చెందిన వారని చరిత్రపై అవగాహన ఉన్నవారికెవరికైనా తెలిసే విషయం. క్రీస్తు శకం 3వ శతాబ్ధంలోను, 4వ శతాబ్ధపు ఆరంభంలోను ఉత్తర భారతదేశాన్ని ఎందరో నాగరాజులు పాలించారని పురాణాలు, శాసనాలు, నాణేలు ద్వారా లభించే ఆధారాలు ప్రబలంగా నిరూపిస్తున్నాయి. భార శివ వంశస్తులలో భావనాగ, పురాణనాగరాజులలో అలహాబాద్ స్తంభాలపై చెక్కిన శాసనాలు పేర్కొనే అచ్యుత గణపతినాగ లేదా నాగసేన, చంపావతి నాగుల నాణేలు ఇవన్నీ

నాగుల ప్రశస్తిని, వ్యాప్తిని తెలుపుతున్నాయి. లాహోరు రాగి ముద్రలపై పేర్కొన్న నాగభట్ట అతని కొడుకు మహారాజు మహేశ్వర నాగ ప్రత్యేక నాగ వంశాన్ని స్థాపించినట్టు వుంది. స్కంద గుప్తుని కాలంలో అంతర్వేది పాలకునిగా సర్వనాగుడు పనిచేశాడు. దాదాపు క్రీశ 6వ శతాబ్దం వరకు సౌరాష్ట్ర, భరుకచ్ఛ ప్రాంతాల్లో నాగులు ప్రముఖ స్థానాల్లో ఉన్నారు.

క్రీస్తు శకం 10-12 శతాబ్దాల మధ్యకాలంలో భోగావతి, నాగవంశ పాలకులమని చెప్పుకున్న సేంద్రక లేదా సింధ (సింధూ) వంశస్థులు మధ్య భారతదేశం ముఖ్యంగా బస్తరు అంతటా విస్తరించారు. క్రీశ 10వ శతాబ్దానికి చెందిన ఒక శాసనంలో పశ్చిమ గంగుల రాజు ఎరెయప్ప పక్షాన వీర మహేంద్రునితో బేగూర్కు చెందిన నాగత్తురులు యుద్ధంచేసి అసమాన పరాక్రమం ప్రదర్శించారని వ్రాసి వుంది. నవశశాంక చరిత్రలో సాక్ష్యాధారాలను బట్టి చూస్తే సింధూరాజు పరమారను పెండ్లాడిన శశిప్రభ తండ్రి, నర్మదాతీరంలో రత్నావతిని పాలించిన నాగరాజు ఈ శతాబ్దంవారే.

## ఆంధ్రాలో నాగుల విస్తృతి

క్రీస్తు శకం తొలి శతాబ్దాలలో ఆంధ్ర దేశం దాని పరిసర ప్రాంతాలు నాగుల ఏలుబడిలో ఉన్నాయని చెప్పుటకు ఎన్నో ఆధారాలు లభ్యమవుతున్నాయి. ప్రధాన శాతవాహన వంశస్థుల్లో చివరి వాడైన పులుమావికి సామంతుడైన స్కందనాగుడు బళ్ళారి ప్రాంతాన్ని పరిపాలించాడు. ఆంధ్ర సంస్కృతిని బాగా ప్రభావితం చేసినది నాగులు. కన్నబెన్న (కృష్ణానది) ప్రాంతమే నాగలోకమని శంఖపాల జాతకం తెలుపుతుంది. అమరావతి, నాగార్జునకొండ శిల్పాలలో రాజుల, రాణుల శిరో వేష్టనాలమీద పాము పడగ చిహ్నాలుండడం వారు నాగజాతి వారనడానికి నిదర్శనం. సింహళ రాజుకుమారుడు బుద్ధుని దంతాన్ని తీసుకెళ్ళిన కథలో కృష్ణానదీ ముఖద్వార ప్రాంతపు నాగరాజు ప్రసక్తి వస్తుంది. అమరావతి శిథిలాలలో "నాగబు" పేరుతో నాగుల వైభవాన్ని తెలిపే రాతి పలక దొరికినది. విశాఖ పట్టణం నుండి మద్రాసు వరకు గల తీర ప్రాంతాన్ని కోరమాండల్

తీర ప్రాంతం అంటారు. ఇది నాగభూమి నాగులు విస్తారంగా ఉన్న ఈ సేర మండలమే కోరమండల్‌గా మారినది. మహారాష్ట్ర నాగుల రాష్ట్రమని తెలిసిన విషయమే.

ఈ విధముగా భారతదేశమంతటా నాగులు అఖండమైన రాజసంతో విస్తరించి వెలుగొందారనేది పరమ సత్యం. నాగుల చరిత్ర ఘనమై, స్థిరమై, నాగుల ఏలుబడిలో ప్రజలు సుఖ, సంతోషాలతో, శాంతికాములుగా, ఐశ్వర్యములతో, బౌద్ధమతావలంబకులుగా జీవించారని చారిత్రక ఆధారాలు వెల్లడి చేస్తున్నాయి.

## నాగులు గూర్చి వివిధ అభిప్రాయాలు

నాగజాతి ప్రసక్తిని, నాగుల ప్రాచీనతను, నాగుల వైశిష్ట్యాన్ని గూర్చి ప్రప్రథమంగా శతపథ బ్రాహ్మణం(11,2,7,12), ఋగ్వేదము చెపుతున్నాయి. ఋగ్వేదములో ఫణిజాతి ప్రసక్తి ఎక్కవగా వుంటుంది. సంస్కృతంలో ఫణి, నాగ శబ్ధములు పర్యాయపదాలు. అందుచే ఫణిజాతియే క్రమంగా నాగజాతిగా పౌరాణిక వాఙ్మయంలోనికి దిగుమతి అయ్యింది. ఋగ్వేదంలో ఆర్యులదైవమైన ఇంద్రునికి అతనికి విరోధియైన సర్పదేవత అహివిత్రునితో పరిచయం అవుతుంది. ఆ తరువాత ఈ సర్పదేవత ప్రసిద్ధుడైనట్లు తెలుపుతుంది. ఋగ్వేదంలో ఆర్యుల శత్రువులుగా పిలువబడ్డ వారు ఫణులు మరియు దాసులు లేదా దస్యులు. ఫణులు ధనవంతులని, లోభులని, ఆశాపరులని వేదంలో వర్ణించారు. వైదిక వాఙ్మయంలో దస్యులను, అనేక అనార్యజాతులను పేర్కొన్నారు. తరువాత కాలంలో ఫణిక (వ్యాపారస్తుడు), పణం(నాణెం), పణ్యం (సరుకులు), ఆపణము(బజారు) అని వర్ణించబడ్డాయి. ఈ వర్ణనలను బట్టి ఫణులు లేదా నాగులు సింధూ నాగరికత యొక్క వ్యాపారస్తులని స్పష్టంగా విధితమవుతుంది. ఆర్యుల దేవుడైన ఇంద్రుడు వీళ్ళ ఆస్తిని కొల్లగొట్టి, వాళ్ళను రాక్షసులని, ఆర్యులకు శత్రువులని ప్రకటిస్తాడు. ఒక సందర్భంలో శునక రూపంలో సరమా అనే స్త్రీని ఇంద్రుడు ఫణుల దగ్గరికి పంపి తనకు పశువులను కప్పంగా ఇవ్వాలని, లేకపోతే తీవ్ర పరిణామాలుంటాయని బెదిరిస్తాడు. ఒకవైపు ఋగ్వేదం నిండా దాసులను, నాగులను, ద్రావిడులను దూషిస్తూనే మరొకవైపు ఆర్యులు అదే దాసరాజులనుండి

దక్షిణలు పొంది వారికోసం యజ్ఞాలు చేసారని రాహుల్ సాహు కృత్యావాన్ తన ఋగ్వేద ఆర్యులు గ్రంథంలో వివరించారు. ఫణులలో అగ్రగణ్యుడైన బృజువు చాలా ఉదార స్వభావుడని ఆర్యుడయిన భరద్వాజుడు పొగిడాడు. తరువాత కాలంలో భరద్వాజుడు చెప్పిన సత్యాన్ని సర్ధిచెప్పడానికి బ్రాహ్మణులు నానాతంటాలు పడ్డారు.

సింధూ ప్రజలలోని ద్రావిడులలో నాగులు వాణిజ్య వృత్తి గలవారు. యాస్కుని నిరుక్తము ప్రకారం ఫణిర్వణిగ్మపతి నాగులు దుర్గాలు, పురాలు నిర్మించడంలో సిద్ధహస్తులనియు, వ్యాపారంలో ఆరితేరిన వారనియు ఋగ్వేదమే చెపుతుంది. సింధూ మహానగరాల ఐశ్వర్యానికి ఈ వాణిజ్యమే మూలమని అందరూ అంగీకరించిన విషయం. సింధూ ప్రజల నిర్మాణ కౌశల్యానికి సైతం ఆ నగరములే నిదర్శనములు.

సింధు ప్రజలను ఆర్యులు (వశిష్టుడు) శిశ్నదేవులు అన్నారు


మా శిశ్నదేవా అపిగుర్ ఋతం న:

అనగా శిశ్నపూజకులు మా యజ్ఞమందు జోక్యం కలిగించుకోకుండా వుందురుగాక (ఋ.7-21-5). శిశ్నదేవులు అంటే లింగారాధన చేయువారు. శివుడిని పశుపతి పేరుతో పూజించిన వైనంలోగడ చూశాం. ఆవులను, ఎద్దులను వీళ్ళు పవిత్రంగా చూడడం జరిగింది. అంతేగాని ఆర్యులవలె గోహత్య చేయడం వీరికి తెలియదు. (ముందు ముందు దీనిని గూర్చి చర్చించాను). ఆంధ్ర, తమిళనాడు తదితర రాష్ట్రాలలో పొంగల్ పండుగనాడు ఎడ్ల పందాలు, వాటిని పూజించడంను బట్టి అనార్యులకు పశు సంపదపై ఉన్న ఆసక్తిని తెలియచేస్తాయి.

## నాగుపాము కుదురు చిహ్నం

సింధూ ప్రజలలో నాగారాధన ఎక్కువగా కన్పిస్తుంది. నాగుపామును దైవాంశ సంభూతంగా కొలిచిన వీరు సర్పం కుదురు చిహ్నంగా గలవారు. అందుకే వీరు జాతిపరంగా నాగులయ్యారు. పైన చెప్పబడిన పశుపతి నాగభూషణుడే కదా. నేటికి కూడ ఉత్తరాది, దక్షణాదిత్యులలో నాగపూజ ఎక్కువగా జరుగుతుంది. "రామాయణంలో దక్షణ భారతదేశం" అనే వ్యాసంలో దక్షిణాదికి చెందిన ప్రముఖ పండితుడు దీక్షితర్

ఇలా అన్నారు. భరతదేశంలో వాయువ్యాన తక్షశిల మొదలు ఈశాన్య అస్సాం వరకు, దక్షిణాదిన సిలోన్ వరకు నాగులు అసంఖ్యాకంగా ఉన్నారు. (శ్రీలంక, సయాంలలోని బౌద్ధ శాసనాలు నేటి కరాచిలోని వజ్రసైకత ప్రాంతం దగ్గరలో మజేరికా అనే పేరిట నాగుల దేశం ఉండేదని చెప్తుంది) ఎంతో శక్తివంతులైన ఈ నాగులు సిలోన్‌లోని కొన్ని భాగాలను, మలబారు తీరాన్ని ఆక్రమించారు. దక్షణాదికి చెందిన యక్షుల సమకాలికులై వారి తదనంతరం ప్రఖ్యాతి పొందిన జాతి నాగులు క్రీస్తు శకం తొలి శతాబ్దాలనాటి తమిళ వాఙ్మయంలో నాగునాడు అనే ప్రాంతం గురించి తరచూ ప్రస్తావించడం జరుగుతుంది. మలబారులో నేటికీ నాగపూజ జరుగుతుంది. దక్షిణ తిరువాన్కురులోని నాగర్‌కోయిల్ దేవాలయం నాగపూజకు అంకితమైనది.



నాగుల కుదురు చిహ్నం

ఈ వివరణలను బట్టి భారతదేశము మరియు దాని ప్రక్క దేశాలలో నాగులు ఒక జాతిగా ప్రబలంగా విస్తరించినారని తెలుస్తుంది. నాగులు బౌద్ధాన్ని అవలంభించి, దానిని దశదిశలా వ్యాపింపచేసి ఈ దేశ ఔన్నత్యాన్ని వెలుగెత్తి చాటారు. ఈ నాటికి శ్రీలంక బౌద్ధ దేశమే ఆఫ్ఘనిస్తాన్‌లో బౌద్ధ విస్తరణ అప్రతిహాసంగా సాగింది. బావిలోనియా బుద్ధ విగ్రహాలు ఈ దేశంలోనే ఎక్కువ (ఇటీవల మత ఛాందసులు వీటిని కూల్చివేసారు) నాగులు సముద్రయానం చేసేవారు. సింధూ నాగరికతలో బయల్పడిన ఓడలరేవు ఇందుకు తార్కాణం. ఈ సముద్రయానమే నాగులను, బౌద్ధాన్ని వ్యాపింపచేసినది. ఈ సముద్రయాన వ్యాపారమే వీరి ఐశ్వర్యానికి, నాగరాజ్యాల స్థాపనకు, సింధూ నాగరికతకు, వీరి ఉన్నతికి ప్రధాన కారణం. నాగకన్యలు సౌందర్యానికి పెట్టింది పేరు అజంతా, ఎల్లోరా శిల్ప సౌందర్యం వర్ణనకు అందనిది. నాగకన్యల సుందర సుకుమారత్వమే ఈ శిల్ప సౌందర్యానికి ప్రేరణ అని ప్రతీతి. శిల్పాలకు నాగకిరీటములు ఉండుట ఇందుకు నిదర్శనము.

# చక్రవర్తులుగా వెలుగొందిన నాగులు

నాగులు అనాగరికులు కారు. అనామకులు అంతకంటే కారు. అటవిక యుగంనుండి సర్పాన్ని కుదురు చిహ్నంగా వంశపారంపర్యంగా చేనుకుని నాగరికులయ్యారు. భోగభాగ్యఐశ్వర్యాలతో జీవించారు. విజ్ఞానంలో, పరిపాలనలో, వ్యాపారంలో విజ్ఞానవంతులుగా, రాచరిక రీవితో, కళా పిపాసులుగా, బౌద్ధమతావలంభన ము తో శాంతిమూర్తులుగా ఆనంద కుసుమాలను వెదజల్లిన నాగులు భారతావనికి ముద్దుబిడ్డలయ్యారు.

రాజ కుటుబీకులకు నాగులకు మధ్య వైవాహిక సంబంధాలుండేవని చరిత్ర చెపుతోంది. కాబట్టి నాగులు నాగరాజులుగా, చక్రవర్తులుగా ఈ దేశంలో కొనసాగారని తెలుస్తోంది. కదంబులరాజు కృష్ణవర్మ వేయించిన దేవగిరి శాసనం కదంబుల కులం నాగుల నుండి ఆవిర్భవించినదేనని చెప్తుంది. క్రీ.శ. 9వ శతాబ్ధి రాయకోటి నాటి శాసనం అశ్వద్ధామకు నాగకన్యకు జరిగిన వివాహం గూర్చి, వారి సంతానమైన స్కందశిష్యుడు పల్లవ వంశాన్ని స్థాపించిన సంగతిని గూర్చి వివరిస్తుంది. ఇదే శతాబ్దానికి చెందిన మరో పల్లవ శాసనం వీరకుచ్చుడనే పల్లవరాజు నాగకన్యను వివాహం చేసుకుని, ఆమెద్వారా రాజలాంఛనం పొందాడని చెప్తుంది. వాకాటకరాజు ప్రవరసేనుడి కుమారుడు గౌతమీపుత్రుని వివాహం భారశివనాగవంశానికి చెందిన రాజు భావనాగుని కుమార్తెతో జరిగిందన్నది చారిత్రక సత్యం. నాగకులంలో జన్మించిన కువేరనాగ అనే రాకుమారిని చంద్రగుప్తుడు వివాహం చేసుకున్నాడు. తొలి చోళ రాజుల్లో ఒకరు ఒక నాగ రాకుమారిని పరిణయమడాడాడని తమిళకవి కొక్కిలి వ్రాసాడు. తన నిరుపమాన సౌందర్యంతో రాజేంద్ర చోళుడు కులీన కుటుంబానికి చెందిన నాగకన్య మనసు దోచాడని ఒక గాథ వివరిస్తుంది నవశశాంక చరిత క్రీ.శ. పదవ శతాబ్దం తొలి సంవత్సరాల్లో పరిపాలించిన పరమార రాజు సింధు రాజుకు నాగరాకుమారి శశిప్రభకు జరిగిన వివాహాన్ని విపులంగా వివరిస్తుంది. విక్రమ శకం 1030(క్రీ.శ 973) నాటి హర్షని శాసనంలో విగ్రహరాజు 9వ శతాబ్దంలో పరిపాలన సాగించాడని నాగులు, ఇతర రాజకుమారులలో ఇతడు వీరునిగా ప్రసిద్ధి చెందాడని శాసనం పేర్కొంటుంది. క్రీ.శ. 921లో ఒరిస్సాలోని భౌమరాజవంశీకుడైన సనతికారుడు వేయించిన శాసనం బట్టి అతని కుమారుడు నాగ కుటుంబంలోని త్రిభువన

దేవిని పెండ్లి ఆడినట్లు వెల్లడిస్తుంది. శాతవాహనులు వారి వారసులు చూతుల శాతకర్ణి వంశజులు నాగకన్యలను వివాహం చేసుకున్న సందర్భాలనేకం. హాలుని రాజ్య కాలంలో పైశాచీ భాషలో బృహత్కథ వ్రాసాడని చెప్పే గుణాఢ్యుడు ఒక నాగరాజుకి బ్రాహ్మణ కన్యవలన కలిగిన సంతానం. శాతకర్ణి భార్య నాగనిక నాగజాతి పడుచు, మగధరాజు బింబిసారుడు శిశునాగ రాజవంశానికి చెందిన వాడని పురాణ సాంప్రదాయం అయితే ఈ శిశునాగ వంశాన్ని బ్రాహ్మణులు హీనంగా వక్రీకరించారు. శార్యులనుండి వియ్యమందుకున్న నాగముండా అనే స్త్రీ చరిత్రలో కనిపిస్తుంది. నాగ అనేది జాతిని సూచించగా, ముండా అనేది ఈ నాటికి బీహార్‌లో ఉండే ఒక దళిత తెగ. నాగుల చరిత్రను అధ్యయనం చేసిన వారికి, భారతదేశంలో మొట్టమొదటి సర్వసత్తాక రాజ్యాలను ఏర్పరచినది నాగులేనని సిద్ధాంతీకరించవచ్చు.

## మహాభారతం - నాగులు

దళితుల పూర్వీకులుగా చెప్పబడే నాగులు గూర్చి అధ్యయనం చేయడానికి మహా భారతాన్ని ముడిపెట్టే ముందు దాని విశ్వసనీయత ఏమిటో చూడాల్సిన అవసరం వుంది. భారతం ఒక పుక్కిట పురాణం. బ్రాహ్మణులు తమ ఆధిపత్యం కోసం, వారి ఉదర పోషణ కోసం, వారి ఆర్థిక అవసరాలు తీర్చుకోవడం కోసం, వారి శతృవులను (ద్రావిడులు, నాగులు, దస్యులు) చరిత్ర హీనులుగా చేయడం కోసం అల్లిన కల్పిత గాథే మహా భారతం. ముఖ్యంగా ఆర్యుల దమన నీతికి ఎదురు తిరిగిన వారిని చట్టపరంగా అణచివేయడానికే క్షత్రియ వంశీయుల మధ్య ఈ కథను నడిపించారు. చరిత్రలో, ఆర్య గ్రంధాలైన పురీణేతిహాసాలలో మహా యుద్ధాలుగా చెప్పబడినవన్నీ ఈ దేశమూలవాసులను అణచి వేయడానికి జరిగిన ఆర్య-అనార్య యుద్ధాలే. శంబర యుద్ధం, దాశరాజ్ఞయుద్ధం (దాసుల యుద్ధం) దీనికి నిదర్శనం. ఈ కోవకు చెందినదే మహా భారతంలోని కురుక్షేత్రయుద్ధం. ఈ కురుక్షేత్రం మనం చెప్పుకునేటంత (ఆర్యులు బాకా ఊదినంత) పెద్ద ఎత్తున మహాగా జరుగలేదు. కురుక్షేత్ర యుద్ధం జరిగిన కాలం, అందలి శ్లోకాలు, పాత్రదారులు, యుద్ధానికి ఉపయోగించిన వస్తు, నర, జంతు సముదాయాలను, కురుక్షేత్రం జరిగిన ప్రాంతం వీటన్నింటిని విశ్లేషిస్తే ఈ మహాభారతం యొక్క బండారం, బ్రాహ్మణుల వక్రనీతి, యుద్ధానంతర ధర్మరాజు చేత చేయించిన అశ్వమేధయాగం నుండి

బ్రాహ్మణులు దండుకున్న ఆస్తిపాస్తులు అన్నీ బయటపడతాయి. డా॥అంబేడ్కర్, డి.డి. కోశాంబి, సుక్తాంకర్, హాప్కిన్స్ మొదలగు ఎంతోమంది మేధావులు, చరిత్రకారులు, పురాతత్వ వేత్తలు మహాభారతాన్ని ఒక కల్పితగాధగా తమ పరిశోధనాత్మక గ్రంథాల్లో ఋజువు చేశారు.

భగవద్గీత అనే ఒక తంతుద్వారా, కేసెట్ల రూపంలో గ్రంథాల రూపంలో, కథలు, గాథలు వంటి అనేక రూపాల్లో ఈ మహాభారతాన్ని పల్లెపల్లెకు, గల్లిగల్లికి ప్రచారం సాగించి ప్రజామోదం పొందేటట్టు చేసిన ఈ మహాభారతగాథ రాజ్య కాంక్ష కోసం కురు-పాండవులకు జరిగిన యుద్ధం కానే కాదని విస్పష్టమవుతుంది. అంబేడ్కర్ తన భగవద్గీత-ఒక పరిశీలన` అనే గ్రంథంలో భారీఎత్తున జరిగిందన్న యుద్ధంలో 18 అక్షౌహిణుల సంఖ్యగల భటులు పాల్గొన్నట్లు వర్ణించబడినది. ఒక అక్షౌహిణి అంటే 21,870 రథాలు, 21,870 ఏనుగులు, 65,610 గుర్రాలు, 1,09,350 కాల్బలం. ఆరోజుల్లో ఇంతటి సైనిక బలం ఉన్నట్లులేదు. కోశాంబి ప్రకారం 18రోజులపాటు జరిగిన ఈ యుద్ధంలో 50లక్షల మంది హతులయ్యారని, 1,30,000 ఏనుగులు, రథాలు అంతకు మూడు రెట్లు గుర్రాలు ఉపయోగించబడ్డాయని ఈ ఇతిహాసం చెబుతుంది. ఇంత పెద్ద ఎత్తున యుద్ధం జరగాలంటే దేశజనాభా 20రెట్లు ఉండాలని అంచనా వేస్తే బ్రిటిష్ కాలం వరకు భారతదేశ జనాభా 20 కోట్లు కాలేదని కోశాంబి గుర్తు చేస్తాడు. ఈ విధంగా భారతంలో ఏ అంశాన్ని కదిపినా అశాంతం వక్రీకరణ కానవస్తుంది. దీనినిబట్టి మహాభారతం యొక్క విశ్వసనీయత ఏమిటో స్పష్టంగానే తెలుస్తుంది.

మహాభారత కథలో చాలా ప్రముఖంగా దర్శనమిచ్చే చిహ్నం నాగుపాము. నాగుల కుదురు చిహ్నం. నాగజాతిని అంతం చేయడానికి జనమేజయుడు యజ్ఞం చేస్తుండగా యజ్ఞకర్మకాండలో భాగంగా వైశంపాయనుడు చెప్పిన కథ మహాభారతం అంటే నాగులను హతమార్చడానికి జరిగిన యుద్ధాన్నే కురుక్షేత్రయుద్ధంగా పేరుపెట్టి, దానికి దైవత్వాన్ని, రాజనీతిని ఆపాదించిపెట్టారు బ్రాహ్మణులు. నాగుల కుదురు చిహ్నమైన నాగుపామును తరువాతకాలంలో విష్ణువు పడకగా, బలరాముడు అంశగా (నాగుల ఓటమికి గుర్తుగా) మార్చివేశారు.

దేవిని పెండ్లి ఆడినట్లు వెల్లడిస్తుంది. శాతవాహనులు వారి వారసులు చూతుల శాతకర్ణి వంశజులు నాగకన్యలను వివాహం చేసుకున్న సందర్భాలనేకం. హాలుని రాజ్య కాలంలో పైశాచీ భాషలో బృహత్కథ వ్రాసాడని చెప్పే గుణాఢ్యుడు ఒక నాగరాజుకి బ్రాహ్మణ కన్యవలన కలిగిన సంతానం. శాతకర్ణి భార్య నాగనిక నాగజాతి పడుచు, మగధరాజు బింబిసారుడు శిశునాగ రాజవంశానికి చెందిన వాడని పురాణ సాంప్రదాయం అయితే ఈ శిశునాగ వంశాన్ని బ్రాహ్మణులు హీనంగా వక్రీకరించారు. శార్యులనుండి వియ్యమందుకున్న నాగముండా అనే స్త్రీ చరిత్రలో కనిపిస్తుంది. నాగ అనేది జాతిని సూచించగా, ముండా అనేది ఈ నాటికి బీహార్‌లో ఉండే ఒక దళిత తెగ. నాగుల చరిత్రను అధ్యయనం చేసిన వారికి, భారతదేశంలో మొట్టమొదటి సర్వసత్తాక రాజ్యాలను ఏర్పరచినది నాగులేనని సిద్ధాంతీకరించవచ్చు.

## మహాభారతం - నాగులు

దళితుల పూర్వీకులుగా చెప్పబడే నాగులు గూర్చి అధ్యయనం చేయడానికి మహా భారతాన్ని ముడిపెట్టే ముందు దాని విశ్వసనీయత ఏమిటో చూడాల్సిన అవసరం వుంది. భారతం ఒక పుక్కిట పురాణం. బ్రాహ్మణులు తమ ఆధిపత్యం కోసం, వారి ఉదర పోషణ కోసం, వారి ఆర్థిక అవసరాలు తీర్చుకోవడం కోసం, వారి శత్రువులను (ద్రావిడులు, నాగులు, దస్యులు) చరిత్ర హీనులుగా చేయడం కోసం అల్లిన కల్పిత గాధే మహా భారతం. ముఖ్యంగా ఆర్యుల దమన నీతికి ఎదురు తిరిగిన వారిని చట్టపరంగా అణచివేయడానికే క్షత్రియ వంశీయుల మధ్య ఈ కథను నడిపించారు. చరిత్రలో, ఆర్య గ్రంధాలైన పురీణేతిహాసాలలో మహా యుద్ధాలుగా చెప్పబడినవన్నీ ఈ దేశమూలవాసులను అణచి వేయడానికి జరిగిన ఆర్య-అనార్య యుద్ధాలే. శంబర యుద్ధం, దాశరాజ్ఞయుద్ధం (దాసుల యుద్ధం) దీనికి నిదర్శనం. ఈ కోవకు చెందినదే మహా భారతంలోని కురుక్షేత్రయుద్ధం. ఈ కురుక్షేత్రం మనం చెప్పుకునేటంత (ఆర్యులు బాకా ఊదినంత) పెద్ద ఎత్తున మహాగా జరుగలేదు. కురుక్షేత్ర యుద్ధం జరిగిన కాలం, అందలి శ్లోకాలు, పాత్రదారులు, యుద్ధానికి ఉపయోగించిన వస్తు, నర, జంతు సముదాయాలను, కురుక్షేత్రం జరిగిన ప్రాంతం వీటన్నింటిని విశ్లేషిస్తే ఈ మహాభారతం యొక్క బండారం, బ్రాహ్మణుల వక్రనీతి, యుద్ధానంతర ధర్మరాజు చేత చేయించిన అశ్వమేధయాగం నుండి

బ్రాహ్మణులు దండుకున్న ఆస్తిపాస్తులు అన్నీ బయటపడతాయి. డా॥అంబేడ్కర్, డి.డి. కోశాంబి, సుక్తాంకర్, హాప్కిన్స్ మొదలగు ఎంతోమంది మేధావులు, చరిత్రకారులు, పురాతత్వ వేత్తలు మహాభారతాన్ని ఒక కల్పితగాధగా తమ పరిశోధనాత్మక గ్రంధాల్లో ఋజువు చేశారు.

భగవద్గీత అనే ఒక తంతుద్వారా, కేసెట్ల రూపంలో గ్రంధాల రూపంలో, కధలు, గాధలు వంటి అనేక రూపాల్లో ఈ మహాభారతాన్ని పల్లెపల్లెకు, గల్లిగల్లికి ప్రచారం సాగించి ప్రజామోదం పొందేటట్టు చేసిన ఈ మహాభారతగాధ రాజ్య కాంక్ష కోసం కురు-పాండవులకు జరిగిన యుద్ధం కానే కాదని విస్పష్టమవుతుంది. అంబేడ్కర్ తన భగవద్గీత-ఒక పరిశీలన అనే గ్రంధంలో భారీఎత్తున జరిగిందన్న యుద్ధంలో 18 అక్షౌహిణుల సంఖ్యగల భటులు పాల్గొన్నట్లు వర్ణించబడినది. ఒక అక్షౌహిణి అంటే 21,870 రధాలు, 21,870 ఏనుగులు, 65,610 గుర్రాలు, 1,09,350 కాల్బలం. ఆరోజుల్లో ఇంతటి సైనిక బలం ఉన్నట్టులేదు. కోశాంబి ప్రకారం 18రోజులపాటు జరిగిన ఈ యుద్ధంలో 50లక్షల మంది హతులయ్యారని, 1,30,000 ఏనుగులు, రధాలు అంతకు మూడు రెట్లు గుర్రాలు ఉపయోగించబడ్డాయని ఈ ఇతిహాసం చెబుతుంది. ఇంత పెద్ద ఎత్తున యుద్ధం జరగాలంటే దేశజనాభా 20రెట్లు ఉండాలని అంచనా వేస్తే బ్రిటిష్ కాలం వరకు భారతదేశ జనాభా 20 కోట్లు కాలేదని కోశాంబి గుర్తు చేస్తాడు. ఈ విధంగా భారతంలో ఏ అంశాన్ని కదిపినా అశాంతం వక్రీకరణ కానవస్తుంది. దీనినిబట్టి మహాభారతం యొక్క విశ్వసనీయత ఏమిటో స్పష్టంగానే తెలుస్తుంది.

మహాభారత కధలో చాలా ప్రముఖంగా దర్శనమిచ్చే చిహ్నం నాగుపాము. నాగుల కుదురు చిహ్నం. నాగజాతిని అంతం చేయడానికి జనమేజయుడు యజ్ఞం చేస్తుండగా యజ్ఞకర్మకాండలో భాగంగా వైశంపాయనుడు చెప్పిన కధ మహాభారతం అంటే నాగులను హతమార్చడానికి జరిగిన యుద్ధాన్నే కురుక్షేత్రయుద్ధంగా పేరుపెట్టి, దానికి దైవత్వాన్ని, రాజనీతిని ఆపాదించిపెట్టారు బ్రాహ్మణులు. నాగుల కుదురు చిహ్నమైన నాగుపాముని తరువాతకాలంలో విష్ణువు పడకగా, బలరాముడు అంశగా (నాగుల ఓటమికి గుర్తుగా) మార్చివేశారు.

నాగులకు, ఆర్యులకు నిరంతర సంఘర్షణ జరిగిందనేది వాస్తవం. నాగరాజు అయిన తక్షుడు ఇంద్రుడి స్నేహితుడు. అయితే ఇంద్రుడిని పూజించిన ఆర్యుల రాజయిన జనమేజయుడు తక్షుడితో సహా (తక్షశిలను పాలించినవాడు) నాగజాతినంతా అంతం చేయాలని యజ్ఞం చేస్తాడు. కురుక్షేత్రంలో శ్రీకృష్ణలీలను పరిశీలిస్తే అనేక కృష్ణులున్నట్లు తెలుస్తుంది. ఒక కృష్ణుడు అమ్మదేవతలకు శత్రువు. పూతనను చాలా అమానుషంగా చంపాడు. మరో కృష్ణుడు అమ్మదేవతలకు ప్రియమైనవాడు. మరొకడు నాగజాతికి శత్రువు. ఈ విషయం కాళీయ మర్ధనంలోను, ఖాండవ దహనంలోను కనిపిస్తుంది. హస్తినాపురం దగ్గర తవ్విన పురావస్తు తవ్వకాలలో సింధూనాగరికతకాలంనాటి అవశేషాలనేకం లభ్యమయినాయి. వీటిని నాగుల అవశేషాలుగా పురావస్తు శాస్త్రవేత్తలు తీర్మానించారు. నాగులు తమ రాజధానికి హస్తినాపురం (హస్తి అంటే పాము అని ఒక అర్థం) అనే పేరు పెట్టుకోవడాన్ని బట్టి ఇది నాగులు నివశించిన స్థలంగాను, ఈ మహాభారతం నాగులపై జరిగిన దమనకాండగాను అర్థమవుతుంది. అలాగే కురుక్షేత్ర యుద్ధంలో రక్తపుటేరులు ప్రవహించడానికి కారకుడై యుద్ధ విన్యాసాలలో అతిరథుడుగా వర్ణింపబడిన అర్జునుడి భార్యలలో ఒకరు - ఊలూపి అనే నాగకన్య అర్జునుడిని ఒక సందర్భంలో ఆమె నాగమణి సహాయంతో బ్రతికిస్తుంది.

పైవివరణలను బట్టి నాగులను కురుక్షేత్ర యుద్ధంపేరుతో ఆర్యులు నాశనం చేశారని విశదమవుతుంది. అంతేకాకుండా మహాభారతాన్ని ఏక కాలంలో వ్రాయలేదు. నాగులు బౌద్ధాన్ని అవలంభించిన తరువాత, బౌద్ధానికి ప్రత్యామ్నాయంగా ప్రజల్లో పరువు కాపాడుకోవడానికి ఆయా కాలాల్లో బ్రాహ్మణులు దీనిని 18 పర్వాలు వ్రాసారు.

## నాగులు బౌద్ధావలంబకులు

గౌతమబుద్ధుడు స్థాపించిన బౌద్ధమతాన్ని నాగులు ఆదరించి పోషించారు. బౌద్ధంలోని త్రిశరణాలను చక్రవర్తులు, ప్రజలు, చేతి వృత్తులవారు (అందరూ నాగులే) సమస్త జనులందరూ ఆచరించారు. బౌద్ధంలోని సచ్ఛీలత, దయ, సమానత్వం, శీలం మొదలైన గుణాలే ప్రజలను ఆకర్షించాయి. నాగులు బౌద్ధాన్ని భారతదేశంలో ఉచ్ఛస్థితికి తీసుకువెళ్లి జాతీయ, అంతర్జాతీయ మతంగా దీనినిమలిచారు. నాగులు తమ

వ్యాపారంతో పాటు బౌద్ధాన్ని కూడ ఇతర దేశాలకు ఎగుమతి చేసారు. టిబెట్, చైనా, శ్రీలంక మొదలగు దేశాలు ఈనాటికీ బౌద్ధ దేశాలుగానే కొనసాగుతున్నాయి. తరువాతకాలంలో నాగులతోపాటు స్వదేశీ బౌద్ధమతాన్ని కూడా ఆర్యం నాశనం చేసింది. నాగజాతి ప్రజలు బౌద్ధాయనులు అనడానికి అనేక చారిత్రక, పురావస్తు ఆధారాలున్నాయి.

జైన, బౌద్ధ వాఙ్మయంలో నాగ గాథలు అనేకం పై విషయాన్ని బలపరుస్తాయి. ముచిళిందుడు అనే నాగరాజు ఇంద్రకల్పితమైన తుఫాను నుండి గౌతమబుద్ధునకు రక్షణ కల్పించిన వైనం చాలా ప్రసిద్ధమైనది. అమరావతి శిల్పాలు కూడ ఈ కథకు సాక్ష్యాలుగా నిలిచాయి. అమరావతి శిల్పాలలో రాజులు, రాణులు నాగకిరీట ధారులే, జైన తీర్థంకరుడైన పార్శ్వనాదుని నతీమణికి ధారణేంద్రుడనే నాగరాజు రక్షణ కల్పించిన గాథ ప్రసిద్ధమైనది. పార్శ్వనాథుని విగ్రహాలలో రెండు భుజాలనుండి రెండు నాగులు పుడుతూ ఉన్నట్లు కన్పిస్తాయి. ఈ విగ్రహానికి, ముచిళిందశిల్పానికి చాలా దగ్గర సంబంధాలున్నట్లు కన్పిస్తాయి. ఈ విగ్రహాలు క్రీ.పూ. 2000 సంll ల నాటివని పురాతత్వ వేత్తలు నిర్ధారించారు. ప్రస్తుతం ఈ విగ్రహాలు న్యూయార్క్‌లోని పేర్‌పంట్‌మోర్గాన్ గ్రంథాలయంలో ఉన్నది.

అమరావతిలోని స్థూపాలు, బోధివృక్షం, బుద్ధుని పాదముద్రలు, ధర్మచక్రం, బుద్ధుని, ఆయన శిష్యుల భౌతికావశేషాలు, వాస్తవ ప్రమాణంలో ఉన్న బుద్ధమూర్తులు, నాగరాజుగా మూర్తీభవించిన బుద్ధ విగ్రహం ఆరాధించబడేవి. బౌద్ధకేంద్రాలకు నాగులు తీర్థయాత్రలు వెళ్ళడం సర్వ సామాన్యం. నాగారాధన బౌద్ధమతంలో బాగా వేళ్ళూరుకుని వుంది. బౌద్ధస్థూపాలను నాగుపాము చుట్టుకుని ఉన్నట్లు నిర్మించడం, నాగరాజులు, రాణులు స్థూపాలకు పూజలు చేయడం, బుద్ధుని బోధనలు వినడం, పాము పడగ క్రింద, పాము చుట్టమీద బుద్ధుడు కూర్చుని వుండడం, వంటి శిల్పాలు నాగార్జునకొండ, అమరావతిలోను ఎక్కువగా కనిపిస్తాయి. బౌద్ధ నిర్మాణాలకు నాగుపాముకు ఉండే నంబంధం నాగులు బౌద్ధమతావలంబకులని నిరూపిస్తున్నాయి. బుద్ధుడు మహాపరినిర్వాణ దశలో నాగుల వారసులైన మాలలు దగ్గరకు చేరినట్లు సాక్ష్యాధారాలున్నాయి. వీటిని ముందుముందు వివరించాను. ఈ వివరణలను బట్టి నాగులు బౌద్ధానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చినట్లు కనిపిస్తుంది. ఈ వారసత్వమే

భారతదేశంలో నేడు దళితులు బౌద్ధంవైపు ఆసక్తి చూపించడానికి కారణం.

## నాగులు నిష్క్రమణ

భారతదేశంలో నాగులు నిర్మించిన విజ్ఞాన సౌధాలు, ఆసేతు హిమాచలం వరకు దిగ్విజయంగా వెలుగొందిన వారి ప్రాభవం, వారి సంస్కృతి, వారి కళలు, వారి బౌద్ధం, వారి వాణిజ్యం, సకల సంపదలు ఆర్యుల ప్రవేశంతో కుప్పకూలిపోయాయి. భరతమాత కన్న వీరపుత్రులను పరాయి ఆర్యులు కత్తులు చేతబూని ఖండఖండాలు నరికి రక్తపుటేరులు ప్రవహింపచేస్తుంటే పుత్రశోకంతో భరతమాత పెట్టిన కన్నీటి బిందువులు యేరులై, నదులై, సముద్రాలై పారింది. ఆర్యుల కర్కశ కత్తులకు బలైపోయిన ఈ ఆదిభారతీయులు, వారి అపురూప బౌద్ధ చైత్యాలు, స్థూపాలు నిర్జీవమై భరతమాత గర్భంలో శిథిల అవశేషరూపంలో దీనంగా దర్శనమిస్తున్నాయి.

సముద్రగుప్తుని సేనావాహిని ధాటికి లొంగిపోయేవరకు నాగులు ఉత్తరాపథాన్ని మహోన్నతంగా పరిపాలించారు. క్రీస్తు శఖారంభం నాటికి అధికారం చేజిక్కించుకుని ప్రసిద్ధి చెందిన చేరవంశస్తులలో నాగులు కలిసి పోయినట్లు కనబడుతోంది. మహమ్మదీయుల దండయాత్రలవలన గంగానదీ ప్రాంతంలో నాగులు నిర్వాసితులై భూమిలని పేదలుగా నివశిస్తున్నారు. క్రీ.శ. 800సం.లో కోసలలో శ్రీపురమహారాజు తివరదేవుడు నాగులను జయించాడు. ఆ తరువాత కాలానికి చెందిన నాగులు గూర్చిన సమాచారం బెంగాల్ శాసనాల్లో లభిస్తుంది. మహామాండలిక ఈశ్వరఘోషుడు రామగంజ్ ఉల్లేఖనాల్లో 11వ శతాబ్దానికి చెందిన ఢెక్కారి నివాసి ఘోషనాగుని కుటుంబం గూర్చి వివరిస్తుంది. క్రీ.శ. 12వ శతాబ్దంలో హరివర్మదేవరాజు నాగులను జయించాడని అతని మంత్రి భట్టభవదేవ తన భువనేశ్వరప్రశస్తి అనే తన గ్రంధంలో వ్రాసారు. రామచరిత అనే గ్రంధంలో కూడ నాగులను జయించినట్లు కనబడుతుంది.. క్రీ.శ. 670లో మొదటి దద్దగర్జన అనేవాడు నాగులను తరిమివేసినట్లు తెలుస్తుంది. నాగులు తొమ్మిదవ శతాబ్దంలో తమ పూర్వ వైభవాన్ని మధ్య భారతంలో తిరిగి పొందినప్పటికి అది ఆర్యుల కుల వ్యవస్థతోనే పెనవేసుకొంది.

# కిరాతులు (లేదా) మోన్‌ఖ్మేరులు

భారతదేశమంతటా విస్తరించిన ద్రవిడజాతి (దళితజాతి) కుటుంబంలోని వారే కిరాతులు. హిమాలయాల వంటి ప్రముఖ స్థానాల్లో నివశిస్తూ నాగులకు అతి సమీప బంధువర్గం వీరు. ఆర్యుల దండయాత్రల తరువాత నాగులు దాదాపు సంఘర్షణను వదిలిపెట్టారు. (బౌద్ధాయనులు కాబట్టి) అందువల్ల ఆర్యుల యుద్ధం మైదానంలోని దస్యులతో (నాగులతో)కాదు. కొండలలోని దస్యులతోనే జరిగింది. ఈ కొండలలోని దస్యులే కిరాతులు. అంటే ఆర్యుల దాసవర్గంలోనివారు. ఈ కృష్ణమేని (నల్లని చర్మంగలవారు) దాసులను ఇంద్రుడు నాశనం చేసాడు(ఋ.2-20-7) కిరాతులు లేదా మోన్‌ఖ్మేరులు అనబడే వారు పర్వతరాజగు శంబరుని ప్రజలు.

## శంబరుడు

ఋగ్వేద ఆర్యుల కాలంలో రెండు భీకరమైన యుద్ధాలు జరిగినవి. ఇందులో మొదటిది శంబరునికి, దివోదాసుకు మద్య జరిగిన శంబర యుద్ధం లేదా దస్యుహత్య. ఈ యుద్ధం గూర్చి ఋగ్వేదంలో చాలా ఎక్కువగా వివరించబడింది. ఈ దస్యుహత్య 40 సంవత్సరాలు కొనసాగినట్లు చెప్పుంది. ఇది ఇంద్రపూజకులకు (ఆర్య) లింగపూజులకు (సింధుప్రతినిధులు) మధ్యజరిగిన యుద్ధం. చివరకు లింగపూజులు ఓటమి చెంది దస్యులైనారు. ఇంద్రునికి సంబంధించిన ఋక్కుల్లో శంబరుని, అతని ప్రజలు కిరాతుల హత్యా వృత్తాంతం ఉంది. భరద్వాజుడు, వశిష్టుడు, వామదేవుడు ఈ యుద్ధాన్ని గూర్చి ఋక్కులు చెప్పారు.

శంబరుడు కులితర పుత్రుడు. ఇతడు మహాపర్వతంలో నివశించేవాడు. ఈ బృహత్పర్వతమే హిమాలయపర్వతం. ఇచట 100 పురాలను నిర్మించి ఆ ప్రాంతాన్ని అజేయంగా పాలించిన శంబర చక్రవర్తి ఆర్యుల విధ్వంశాన్ని, వక్రనీతిని ఎదిరించి పోరాడాడు. 19వ శతాబ్దంవరకు కాంగడా కోట ఇచటనే వుండేది. ఇంద్రుడు ఈ 100 పురములను కూలగొట్టి పురందరుడు అయ్యాడు. తరువాత శంబరుడిని, అతని ప్రజలు

కిరాతులను రాక్షసులుగా వర్ణించి వక్రబాష్యం చెప్పారు. హిమాలయ ప్రాంతమంతా కిరాతభూమి అనగా కిన్నెరదేశం. ఇక్కడే శంబరునికి దివోదాసుకి జరిగిన యుద్ధంలో శంబరుని చెవి కాంగడాలో పడింది కాబట్టి దానికి కాన్‌గడ్, కనగడ్, కాంగడా అయ్యింది. అది నేడు జలంధర్ ఖండమని, శంబరుడ్ని జలంధర రాక్షసుడని పేర్కొన్నారు. పురాణ గాథలలో ఇతనినిని వీరుడుగా, శూరుడుగా, దానవుడుగా కూడా వర్ణించారు.

కిరాతులను నేటి పండితులు మోన్‌ఖ్మేరులు అంటున్నారు. టిబెట్‌వారు క్రీ.శ. 7వ శతాబ్ధి ఉత్తరార్థంలో పడమర మానసరోవరం, నేపాలు కొండలవైపు వెళ్లినట్లు తెలుసు. వారు ఇక్కడ వున్న ప్రాచీన నివాసులను మోన్నాలని, వారి దేశాన్ని మోన్‌యుల్ అని అంటారు. ఈ మోన్ శబ్ధము బర్మాలోని ప్రాచీన నివాసులకు వాడేవారు. మోనులను, ఖాట్మండులోని ఖ్మేరులను తీసుకుని మోన్‌ఖ్మేరులు అనే నామకరణం చేసారు.

కిర లేదా కిరాత జాతి గూర్చి ఋగ్వేదంలో వర్ణించబడినది. ఆంధ్రభాగవత కర్త పోతన్న కర్ణాట కిరాట కీచులు అనే నిందార్థంతో వాడినాడు. "అచట మేటి కిరాటులలకాధిపతికైన మునుసంచి మొదలిచ్చి మునుపదక్షులు" అని అల్లసాని పెద్దన్న ఈ కీరాలను మర్యాదగా కీర్తించారు. ప్రొఫెసర్ కీల్‌హార్న్ వెలుగులోకజ తెచ్చిన ఒక తామ్రశాసనంలో వరాహమిహరుడు ఈ కీరాలను గూర్చి ప్రస్తావించాడు. రాజతరంగిణిలో కూడా కిరాతి పదం కనిపిస్తుంది. కిరాతి అనగా నాగపూజ అని అర్థం. కాంగ్రాలోయలోని బైజనాద్ దూవాలయంలోని ఒక శాసనం ఆ ప్రాంతాన్ని అప్పట్లో అంటే 10-11 శతాబ్దిలో కిరాగ్రాం అని పిలిచేవారు. ఈ ప్రాంతంలోనే కిరాతీయుల శిథిలావశేషాలు లభ్యమయినాయి.

క్రీ.పూ. 2000 సం.లనాడు హిమాలయ ప్రాంతమంతా కిరాతులే పాలించి ఆధిపత్యాన్ని వహించారు. పడమర చంబా మొదలుకొని తూర్పున నాగభూమి వరకు, బర్మా, థాయిలాండ్ నుండి ఇండో చైనా వరకు ఈ జాతి విస్తరించినట్లు కనబడుతుంది. కిరాతులకు చైనా-మంగోలు టిబెట్ జాతీయులతో సంబంధం ఉండేదనడానికి నేడు ఈ జాతి అవశేషాలు టిబెట్ సరిహద్దుల్లోను, టరాయిలోను వున్నాయి. పడమర నుండి

తూర్పుకు వెళ్లే కొలదీ వీరి సంఖ్య పెరుగుతుంది. తూర్పు నేపాలును ఈ నాటికీ కిరాతదేశమని అంటారు.

క్రీటు ద్వీపవాసులనే కిరాట, కిరాతి, కిరాతలనే సమానార్థముతో భారత దేశమున ఉన్నారు. కిరాతె అనే పదానికి వ్యాపారస్తుడు అనే మరొక అర్థం వుంది. మధ్యదరా సముద్రంలోని క్రీటు ద్వీపము అతి ప్రాచీన నాగరికతకు పుట్టినిల్లు. కిరాతులు లేక మోనులలోని ఒక శాఖ హిమాలయంలోని దిగువ టరాయిలో ఈ నాటికి నివశిస్తున్నారు. వీరిని థారులు లేదా బోగ్నాలు అంటారు. వీరి పూర్వీకులు జమ్మువరకు విస్తరించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. థారులు ఉత్తర టరాయి వరకు విస్తరించినారు. వీరికి తూర్పున ఉన్న మేచి, కోచి మొదలైన జాతులు కూడ మోనులే. కాంగడా జిల్లాలోని కుల్లూ సబ్ డివిజన్‌లో మలాణా లోయలో కిరాతభాషను మాట్లాడే మలాణా లనే పెద్ద గ్రామం ఉన్నది.

. కిరాతులు మాట్లాడే భాష కిరాతభాష. ఈభాషను చాలా మంది విడిచిపెట్టినప్పటికి, చంబాలోని బాహలీలు, కల్లూలోని మలాణా గ్రామస్తులు, ఎగువ సత్‌లజ్ నివాసులైన కిన్నెరులు, మారభాలు, అల్మోరాలోని రాజీలు లేదా రాజకిరాతులు, పశ్చిమనేపాలులోని మగరులు, గురంగులు, మధ్యనేపాలులోని తమంగులు, నేవారులు, లింబూ, యఖ, రాయీలు, సిక్కింలో లేవచాలు, అస్సాంలోని నాగాలు ఈనాటికి కిరాత భాషనే మాట్లాడుతున్నారు. కిరాతభాషలో ఎన్నో స్వతంత్ర శబ్దాలు కూడ వున్నాయి. వీరు నీటిని తీ అంటారు. ఈ శబ్దం చంబా నుండి నాగభూమి వరకు వుంది. నే వారులు మాంసం, నీటిని లా-తీ అంటారు. అంటే వీరిలో కూడా తీ శబ్దం ఉంది. బధరీనాధునుండి కైలాసభూమికి వెళ్ళేదారిలో ఒక మజిలీపేరు తీపాని. ఇక్కడివారు కిరాతభాషనే మాట్లాడుతారు.

పై విశ్లేషణలను బట్టి, కిరాతులు నివశించిన ప్రాంతాలను బట్టి మనకు అర్థమయ్యే దేమిటంటే- కిరాతే అనగా నాగపూజ, వ్యాపారస్తుడు అనే అర్థాలు నాగులకు సరిపోతున్నాయి. మరియు కీరాలలో కూడ నాగుపాము కుదురు చిహ్నంగా,

మాతృస్వామిక వ్యవస్థ ఉండటం ఈ సిద్ధాంతానికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. వీరు నివశించిన ప్రాంతం వైద్యనాద్‌లో ఈనాడు శివుడు పూజలందుకుంటున్నాడు. అంటే కీరాలు శిశ్నదేవులని రూఢీయగుచున్నది. ముఖ్యంగా కిరాతి అనేపదాన్ని అనార్యపదంగానే ఉపయోగించారు. అందువల్ల ఆర్యులతో వీరికి ఎటువంటి సంబంధము లేదు. ఆర్యుల యుద్ధం కొండలలోని దస్యులైన కిరాతులతోనే చెప్పడం జరిగింది. ఎందుకంటే నాగుల ఆస్తులు ఆర్యులను ఆకర్షించినట్లుగా కిరాతుల ఆస్తులు ఆకర్షించబడలేదు. కిరాతులు నివశించిన ప్రదేశాలలో ఆర్యుల ఆవుల మందలు చొరబడినందువల్ల యుద్ధం జరిగి వుండవచ్చు. పైగా కిరాతుల నాయకుడు శంబరుడ్ని దేవి చంపినట్లు చిత్రీకరించారు. నాగులతోను, నేవారులు తోను కీరాలకు ఉండే సంబంధం ఖచ్చితంగా వీరు నాగులేనని ధృవపరుస్తుంది. ప్రాంతాన్నిబట్టి పేరు మారిందే తప్ప కీరాలకు నాగులు ఒకే కుటుంబంలోని వివిధ ప్రాంతాలవారని తెలుస్తుంది. ఆర్యులు వీరిని ఓడించిన తరువాత ద్రావిడులు, నాగులవలె కీరాలను కూడా దాసులు /దస్యులుగానే పిలిచారు.

అఖండ భారతవనిలో దళిత పూర్వీకుల విస్తరణ, వారి బౌద్ధం అప్రతిహాసంగా సాగింది. ఖండ ఖండాంతరాలకు వ్యాపించిన వారి ఖ్యాతి, సంస్కృతి భరతమాతను పునీతం చేసాయి. ద్రావిడులుగా, నాగులుగా, మోన్‌ఖ్మేరులుగా, సమస్త జనబాహుళ్యం సింధూజాతిగా నామధేయులై వెలుగొందారు. వారి భాష సమస్త భాషలకు మాతృభాషయై, వారి సమాజం మాతృస్వామిక వ్యవస్థ అయి, వారు మచ్చిక చేసిన జీవజాతులే కుదురు చిహ్నాలై, ఇంటిపేర్లుగా మారి, వారి మహా పురుషుల నామాలను గోత్రాలుగా మార్చుకుని చక్రవర్తులుగా, చేతి వృత్తులవారిగా, వాణిజ్యవేత్తలుగా, వ్యవసాయదారులుగా, కుల, మత రహితంగా సుదీర్ఘకాలం పాటు చరిత్ర పుటలను నింపిన ఈ చారిత్రక వీరులు ఆర్యుల దౌష్ట్యానికి దాసులుగా, దాసీలుగా, బానిసలుగా, అంటరానివారుగా బ్రతుకు లీడుస్తున్న ఈ దళితులు బానిసలుగా ఎలా మారారన్నది చరిత్రగతిని పరిశీలిస్తే, దయనీయమైన ఈ పరిణామం వెనుక ఎంతటి విష సంస్కృతిని దళితులకు వ్యతిరేకంగా ఆర్యులు సామాజిక పొరల్లో నింపారో చూడండి.

# దాసులు లేదా దస్యులు

ఆర్యులు హరప్పా, మొహంజదారో వాసులతో భయంకరమైన యుద్ధాలు చేసారు. ఇంకా కిరాతులతోను, అనార్యనాగరికులందరితోను వీరు సమరం సాగించారు. ఆర్యులు ఈ యుద్ధాలను పవిత్రయుద్ధాలుగా మలిచి స్వయంగా ఇంద్రుడే చేసాడని వాటికి దైవత్వాన్ని ఆపాదించి పెట్టి ఋగ్వేదం ఇతర ఆర్య గ్రంధాల నిండా గుప్పించారు. తద్వారా భగవంతుడే ఈ యుద్ధాలు చేసారనడంలో ఆర్యులు విధ్వంసకులు అనే ముద్రనుండి తప్పించుకోవాలని చూసారు. ఈ దేశమూలవాసులను దేవతలకోసమో, శాంతికోసమో సర్వమానవాళికోసమో చంపామని వక్రనీతులు అల్లారు.

ఆర్యులు తమ శత్రువులను దాసులుగా, దస్యులుగా పిలిచారు. దాసుడు అంటే బానిస, సేవకుడు, బృత్యుడు అని అర్థం. అనార్య జాతుల వారిని గుర్తించడానికే ఇటువంటి పదాలను ఉపయోగించారు. అనార్య జాతులను ఇంద్రుడు నాశనం చేసెనని పరుచ్ఛేపుడు చెప్పాడు. పరుచ్ఛేపుడు కొండదాసుల గొప్పరాజగు శంబరుని జయించిన దివోదాసుకి పుత్రుడు. వశిష్టుడు ఈ దాసులను శిశ్న దేవులన్నాడు. ఆర్యులు వీరిని రాక్షసులుగా వర్ణించారు. అర్బుదుడు అనే దాసుడిని ఇంద్రుడు తన కాళ్ళ క్రింద వేసి తొక్కి చంపాడు. నది నీళ్ళకు అడ్డంగా పడుకున్న వృతుడు అనే దాసుడిని ఇంద్రుడు తన వజ్రాయుధంతో చంపాడు. నముచి అనే దాసుడితో ఇంద్రుడు భీకర యుద్ధం చేసి చంపాడు. నముచి (కిరాతుల శాఖ) సైన్యంలో అందరూ స్త్రీలే. శుష్ణ, పిప్రు, శంబర అనే పురాలను ఇంద్రుడు నాశనం చేసాడు. ఇంద్రుడి పేరుతో ఆర్యులు నాగులను, ద్రావిడులను హతమార్చి, వారిని రాక్షసులుగా చిత్రీకరించారు. ఓడిన వారిని అసురులని, దాసులని, దస్యులని, ఇంద్రునికి విరోధులని, నల్లనివారని, పొట్టి ముక్కుగలవారని (అనాసులు) అని వర్ణించారు. ఋగ్వేదంలో ఆర్యతెగలకు విరోధులుగా కనిపించే దాసులు ఆర్యులకు బానిసలుగా, సేవకులుగా కనిపిస్తుంది. మనుస్మృతి 8,413 ప్రకారం బ్రాహ్మణుల సేవ నిమిత్తం శూద్రులను భగవంతుడే సృష్టించాడని తెలుస్తుంది. శూద్రుడికి స్మృతులతో ఉన్న స్థానమేమిటో తైత్తరీయ సంహితలోను, తైత్తరీయ బ్రాహ్మణాలలోను, ఇతర బ్రాహ్మణాలలోను కనిపిస్తుంది. కనుక ఆర్యులచే పరాజితులైన దాస, దస్యులే కాలక్రమంలో శూద్రులయ్యారనేది సహేతుకం.

# శూద్రులెలా అయ్యారు?

శూద్ర అనే పదాన్ని ఎలా ఎందుకు వాడారన్నది ప్రశ్నించుకుంటే ఇటువంటి కృతక వ్యుత్పత్తులను కల్పించడంలో బ్రాహ్మణ పండితులు అందరిని మించి వుంటారు. మాక్స్ ముల్లర్ ఇలాంటి వ్యుత్పత్తులను గుర్చి చెబుతూ, నిజమైన వ్యుత్పత్తులు ఎప్పుడూ పరిగణించబడివుండకపోవచ్చు. కేవలం గారడీగానో, ఏదోవిధంగా అర్థం సాధించే రూపాలుగానో ఉంటాయి. దీనిని బట్టి అనార్య తెగలకు పైన చెప్పిన నామకరణాలతో పాటు ఆయా కాలాల్లో శూద్రులు అనే పదాన్ని ఉపయోగించి వుంటారు. అంతేగాని దాసులు, శూద్రులు వేరు కాదు.

శూద్రులకు సంబంధించిన సమాచారాన్ని ఆర్య గ్రంధాలనుండే పరిశీలించినప్పుడు పరాజితులైన మూలవాసులనే శూద్రులుగా మలిచారన్నది అవగాహన అవుతుంది. అలెగ్జాండర్ చేతిలో పరాజితులైనా అతనిని ఎదుర్కొని పోరాడిన ఈ ప్రాచీన శూద్రులనుమొదటిసారిగా లాసెస్ గుర్తించాడు. పతంజలి తన మహాబాష్యం 1,2,3 లలో శూద్రులను పేర్కొని వారిని అభీరుతో పోల్చారు. మహా భారతం సభా పర్వ 32వ అధ్యాయంలో శూద్రుల గణ తంత్రం చెప్పబడింది. విష్ణు, మార్కండేయ, బ్రహ్మపురాణాలు శూద్రులను వివరిస్తూ వారి నివాసాలు వింధ్యకు పైన పడమటి కనుమలలో ఉన్నట్లు వ్రాయబడింది. ఈ ప్రాంతం హిమాలయాలే. ఇక్కడ నాగులు, కీరాలు నివశించారు. వీరినే శూద్రులుగా పై పురాణాలు పేర్కొంటున్నాయి. కాబట్టి ఒకే ప్రజకు వివిధ కృతక వ్యుత్పత్తులను (పదాలను) ఉపయోగించారనేది స్పష్టం. ఈనాడు శూద్రకులంలోని రెడ్లు, కమ్మలు, కాపులు అగ్రకులాల స్థాయికి ఎదిగి, అదే శూద్రకులంలోని దళిత జాతులపై అమానుషానికి దిగడం శోచనీయం.

శూద్రులు అనే పదాన్ని ఆర్యులు నీచంగా వాడిన పదమే గాని వారిది నీచ జాతి కాదు అనేది స్వయాన మనస్మృతే చెపుతుంది. కులతత్వానికి, అంటరానితనానికి ఉక్కు పునాదులు వేసిన మనస్మృతి, విష్ణుస్మృతిలో శూద్రుడు రాజుగా ఉన్న దేశంలో బ్రాహ్మణుడు ఉండకూడదని మనువు చెప్పాడు. దీనిని బట్టి శూద్రులు రాజులుగా

వెలుగొందారని తెలుస్తుంది. మహా భారతం శాంతి పర్వంలోని భీష్ముడు ధర్మరాజుకు రాజనీతిని బోధిస్తూ, వినయము, సచ్ఛీలత, విధి నిర్వాహణలోని శ్రద్ధాశక్తులుగల శూద్రులే నీకు మంత్రులుగా ఉండాలి అని అంటారు. అంతే కాక రాజుల పట్టాభిషేకంలో శూద్రుల స్థానమే మొదటిది. శూద్రులు ముఖ్య అతిధులుగా హాజరయ్యేవరకు పట్టాభిషేక కార్యక్రమం జరిగేదికాదు. పాండవాగ్రగణ్యుడైన యుధిష్ఠిరుని పట్టాభిషేకాన్ని వర్ణించే మహాభారత ఘట్టం వల్ల ఈ విషయం బోధపడుతుంది. శూద్రులు చక్రవర్తులుగా, మంత్రులుగా, సంపన్నులుగా, నాగరికులుగా చెలామణి అయ్యారనేది ఈ సంఘటనల వల్ల తెలుస్తుంది. ఈ విషయాన్నే మైత్రాయణ సంహిత, పంచవింశ బ్రాహ్మణ ఋజువు చేస్తున్నాయి. అందువల్ల శూద్రులు అనేవారు నాగజాతి వారేనని, రాజ్యాలను ఏలిన రాజాధిరాజులని మనకు తెలిసే విషయం. అయితే ఇటువంటి నాగరికులను సయితం రాక్షసులు, నీచులుగా ఆర్యులు వర్ణించి నమ్మబలికారు.



# నాటి ద్రావిడ, నాగవంశీయులే నేటి దళితులు

ఆటవిక సంస్కృతి నుండి సింధూ సంస్కృతి వరకు, ద్రావిడ సంస్కృతినుండి నాగ సంస్కృతివరకు, దస, సంస్కృతినుండి శూద్ర సంస్కృతివరకు ఈ దేశ నాగరికతా నిర్మాతలు, పాలకులు, నేటి దళితుల పూర్వీకులని చరిత్రకారులు, మేధావులు, పురాతత్వవేత్తలు ముక్త కంఠంతో చెబుతున్న విషయం. ఈ జాతులన్నీ అనార్య జాతులుగానే పరిగణించబడ్డాయి. ద్రావిడులుగా, నాగులుగా కీర్తిపతాకాలను ఎగురవేసిన ఈ జాతులు ఆర్యుల రాకతో క్రమేపి బానిసలుగా మారుతూ నేడు అస్పృశ్యులుగా, అంటరానిదళితులుగా, పేదలుగా మిగిలిపోయారు. చరిత్రలో ఘనకీర్తి కలిగిన ఈ జాతులవారు నేడు చరిత్ర హీనులుగా పరిణామం చెందడానికి గల కారణం ఆర్యుల దమన నీతి.

దళితుల చరిత్ర వ్రాయడానికి, ఆర్యుల తరువాత వేసిన శిలాశాసనాలను పరిశీలిస్తే గందరగోళం ఏర్పడుతుంది. ఎందుకంటే శిలాశాసనాల్లోగాని, ఆర్య గ్రంధాల్లోగాని, పురాణేతి హాసాల్లోగాని బ్రాహ్మణ ఆధిపత్యమే కనిపిస్తుంది. క్షత్రియ వంశీయుల్ని పొగిడి పబ్బం గడుపుకుంటూ వారిని కూడ తమ ఆధిపత్యంలోనికి తెచ్చుకున్నారు. కొన్నిసార్లు నాగరాజులను , శూద్రరాజులను వాళ్ళ ఆర్యయిజంలో కలిపేసుకుని శాసనాలు తయారుచేసారు. ఈ దశలో శిలాశాసనాలు కొంత విశ్వసనీయతను కోల్పోయినవి. అయినప్పటికీ శాసనాల్లో, ఆర్య గ్రంధాల్లో ఉన్న ఆర్యేతర వ్యతిరేకతనుండి దళితుల చరిత్రను పునర్నిర్మించుకోవచ్చు. అంతేకాక ఈ జాతుల ఆచారాలు, సాంప్రదాయాలు ఆనాటినుండి నేటివరకు కొనసాగుతూనే వున్నాయి. ఇవి దళిత చరిత్రకు ప్రధమ నిదర్శనాలు. ఈ నిదర్శనాలనుండే దళిత చరిత్రను పరిపూర్ణం చేయవచ్చు.

ఉదాహరణకు ప్రాచీన కాలం నుండి వంశపారంపర్యంగా వస్తున్న మాతృస్వామిక వ్యవస్థ సింధూ ప్రజలలో వారి వారసులైన ద్రావిడులలో, నాగులలో, దళితుల్లో పటిష్టంగా నిలిచివుంది. ఈ సాంప్రదాయాన్ని ఈ జాతులు కొనసాగించుకుంటూ వస్తున్నాయి. ఈ జాతులకు వ్యతిరేకులైన ఆర్య బ్రాహ్మణులలో మాతృస్వామిక వ్యవస్థ

మచ్చుకైనా కనిపించదు. వారిది పితృస్వామిక వ్యవస్థ భారతదేశంపై నాగుల వైభవం గొప్ప ప్రభావాన్ని చూపింది. కళలలో, ఆచారాల్లో, సాంప్రదాయాల్లో, పండుగ పర్వదినాల్లో, జాతర్లలో ఈ ప్రభావం కనిపిస్తుంది. నాగార్జున కొండ, నాగపూర్, నాగర్‌కోయిల్, నాగర్‌కర్నూలు, నాగపట్నం, కోరమండల ప్రాంతం, చీరాల-పేరాల (రిచర్ల గోత్రవంశీయులనే మాలలు నివశించిన ప్రాంతం) పురములు, పాత ఊర్లు ఇవన్నీ నాగుల శబ్ధంతో నిర్మించినవే. పైగా ఈ ప్రాంతాలలో మాలలే ఎక్కువగా నివశించడం గమనార్హం. నాగయ్య, నాగమ్మ, నాగముని, నాగేశ్వరరావు, నారాయణ, నారమ్మ, నల్లన్న వంటి ఇంటిపేర్లతో సహా ఒంటిపేర్లు కూడా నాగ శబ్దాన్నిచ్చేవే. నాగాభరణం, నగ, నాగారం,నత్తు వంటి భూషణాలు, నాగపంచమి, నాగుల చవితి, సుబ్రహ్మణ్య షష్టి, నాగపూజ వంటి పండుగలు సహితం నాగుల ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ పండుగలలో ఆర్యేతర దేవతలను, దేవుళ్ళను, నాగుపాము(నాగులకుదురుచిహ్నం)లను పూజించడం చూస్తే నాగుల ప్రశస్తి ఏమిటో అర్ధమవుతుంది.

హిందూ (బ్రాహ్మణ) నిలయాలుగా చెప్పుకునే దేవాలయాల్లో నాగుపాములు చెక్కిన రాతి ఫలకాలు, పాళీభాషలో శాసనాలు అనేకం కనిపిస్తాయి (నాగులు నిర్మించిన బౌద్ధ ఆరామాలే హిందూ దేవాలయాలుగా మార్చారు. అందుకే ఈ గుర్తులు హిందూ దేవాలయాల్లో వున్నాయి. దీనిని గూర్చి ముందు అధ్యాయంలో వివరించాను). బౌద్ధాన్ని విస్తరింపచేసినది నాగులు. చరిత్రలో బౌద్ధాన్ని స్వీకరించినది, బౌద్ధం కావాలంటున్నది కూడ దళితులే. ఇది వారి వారసత్వానికి నిదర్శనం. హిందువులు బౌద్ధం ఊసెత్తరు. అలా ఎత్తితే వారి మనుగడకే ప్రమాదం. మహాభారత కథలో నాగులను నాశనం చేయమని జనమేజయుడు ఇంద్రునికి విన్నవిస్తూ యజ్ఞం చేసే సంఘటనను బట్టి ఆనాడు ఆర్యులను ఎదుర్కొన్నది నాగులేనని అర్ధమవుతుంది. అందుకే ఆర్యులు నాగులను శత్రువులుగా, రాక్షసులుగా వర్ణించారు. నేడు నాగుల వారసులైన దళితులను ఇదే భావంతో చూస్తున్నారు. దళితులకు, బ్రాహ్మణులకు ఎప్పుడూ వైరమే. ఆర్యుల హిందూయిజానికి దళితుల బౌద్ధయిజానికి అనాదిగా పోరు జరుగుతూనే వుంది. ఇది 5000 సంవత్సరాలుగా కొనసాగుతూనే వుంది.

పై ఉదాహరణలన్నీ దళితుల వారసత్వాన్ని ఋజువుచేస్తున్నాయి తిరుగులేని దళితుల ఆధిపత్యానికి, సంస్కృతికి హిందూ యిజం పెద్ద ఎత్తున విధ్వంసం తల పెట్టింది. ఆర్యులపై ఈ నిందారోపణలను చేయడానికి అనేక కారణాలున్నాయి. వారి గుణగణాలను, వారి సామాజిక లక్షణాల్లను పరిశీలిస్తే భారతదేశ చరిత్ర, సంస్కృతులను నాశనం చేసినదెవరో ఈ దేశంలో వారి స్థానమేమిటో స్పష్టమవుతుంది.



# ఆర్యుల రాక - సింధూ నాగరికత విధ్వంసం

సింధు ప్రజల సంస్కృతితో సిరిసంపదలతో తులతూగిన భారతదేశం, ద్రావిడుల దయా కారణ్యంతో వెలసిల్లిన ఈ శాంతికాముక భరతఖండం, నాగుల నాగరికతతో ప్రజ్వరిల్లిన ఈ భారతావని, దళితజాతుల సజీవ సౌదాలు ఆర్యుల రాకతో కుప్పకూలిపోయాయి. అమూల్యమైన దేశ చారిత్రక ఘట్టం ఒకటి ముగిసిపోయింది. దళిత జాతుల శోక సముద్రాన్ని ఆర్యులు పన్నీటి పవళింపుగా మార్చారు. నాగుల సిరిసంపదలు చూసి ఓర్వలేని నైజంతో ధ్వంసమొందించారు. ఆధిపత్యం కోసం జరిగిన ఈ సమరంలో ఈ పుణ్యభూమిని రుధిరభూమిగా మార్చి వేశారు. ఆర్యుల కుటిల దౌష్ట్యానికి, నిరయుశత్వానికి, ఉడుకుబోతుతనానికి చిహ్నంగా భారతదేశంలో అలనాటి జాతులు, వారినాగరికత పేకమేడల్లా కూలి అచేతన శిధిలాలుగా మిగిలిపోయాయి. ఎందుకు, ఎందుకు ఈ జాతులపై విధ్వంసం జరిగింది? అసలు ఈ ఆర్యులెవరు? ఎందుకు వచ్చారు? దళిత జాతుల రాజ్యాలను వీరు ఎందుకు నాశనం చేసారు? ఇటువంటి ప్రశ్నలకు జవాబులు వెతికేటపుడు ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూస్తాయి. ఈ ఆర్యుల జీవిత విశేషాలను పరిశోధిస్తే వీరి నైజం ఏమిటో తెలుస్తుంది.

## ఆర్యులు ఎవరు?

డా॥ అంబేడ్కర్ తన పరిశోధనల్లో, వైదిక సాహిత్యాన్ని పరిశీలించినట్లయితే ఋగ్వేదంలో ఆర్యులకు సంబంధించి రెండు పదాలున్నాయి. అవి - అర్య (హ్రస్వాచ్చు), ఆర్య (హ్రస్వాచు). ఏ రెండు పదాలు ఋగ్వేదంలో అర్య 88 చోట్ల, ఆర్య 31 చోట్ల వాడబడింది. అర్య పదానికి శత్రువు, గౌరవనీయ వ్యక్తి, భారతదేశనామం, పౌరుడు అనే నాలుగు అర్థాలున్నాయి. ఆర్య అనే పదాన్ని ఎకఓకడా జాతి అనే అర్థంతో వాడబడలేదు. జర్మన్ పండితుడయిన పెంకా ఆర్యన్ అనేపదం జాతి, భాష రెండినీ సూచిస్తుందని తెలియచేసాడు. మాక్స్‌ముల్లర్ ఆర్యన్ అనే పదానికి భాషేగాని, జాతికాదని నొక్కి చెప్పాడు. దీనిని బట్టి ఆర్యులు సింధూ జాతీయుల వలె ఆర్యజాతిగా రూపొందలేదు.



72,858

# ఆర్యుల వలస

ఆర్యులు భాంతేతర ప్రాంతాలనుండి భారతదేశానికి వలస వచ్చారనడంలో ఏ చరిత్రకారుల మద్య బేదాభిప్రాయాలు లేవు. అయితే ఆర్యుల జన్మస్థలమెక్కడ, వారు ఎచటనుండి భారతదేశానికి వలస వచ్చారు? ఈ ప్రశ్నలకు వివిధ చరిత్రకారుల అభిప్రాయాలను పరిశీలిద్దాం.

అంబేడ్కర్ తన పరిశోధనాత్మక శూద్రులెవరు అనే గ్రంధంలో ఇలా ఉంది.

చెన్‌ఫే మహాశయుని అభిప్రాయంలో ఉమ్మడి శబ్ధజాలాన్ని బట్టి ఆర్యజాతి జన్మస్థానాన్ని నిర్ణయించాలి. ప్రొఫెసర్ ఐజాక్ టేలర్ బెన్‌ఫే అభిప్రాయాలను ఈ క్రింది మాటల్లో చెప్పాడు.

ఆర్యులకి తొలి రోజుల్లో పరిచితమైన ఎలుగుబంటి, తోడేలు వంటి జంతువులు బీచ్, బిర్చ్ వంటి కొన్ని వృక్షాలు సమశీతోష్ణమండలానికి ముఖ్యంగా యూరప్‌కి చెందినవి. ఆర్యుల పదజాలంలో ఆసియాకు చెందిన సింహం,పులి, ఒంటె వంటి పదాలు లేకపోవడం మూలంగా ఆర్యులు కాస్పియన్ సముద్రపు తూర్పు ప్రాంతం నుండి వలస వెళ్ళారు అనే వాదాన్ని సహేతుకంగా వివరించడం కష్టమని అతడన్నాడు. గ్రీకులు సింహాన్ని సెమెటిక్ భాషా శబ్ధంలో వ్యవహరించి ఉండడం వల్ల, భారతీయులు ఉపయోగించిన పేరు ఆర్యభాషా ధాతు సంభవం కాకపోవడం వల్ల, గ్రీకులకు భారతీయులకు ఉమ్మడి నివాస స్థానంలో సింహం లేదని అతని వాదన. బెన్‌ఫే చేసిన ఈ వివరణను గేర్ కూడా ఆమోదించారు. కాని ఆర్యుల నివాసం బెన్‌ఫే చెప్పినట్లుగా నల్ల సముద్రం ఉత్తర ప్రాంతంకాదని మరికొంత వాయువ్యంగా మద్య పశ్చిమ జర్మనీ అని అభిప్రాయపడ్డారు.

వేదాల్లో ఉన్న కథలు,గాథలు, ప్రకృతి దృశ్యాల వర్ణన ఉత్తర ధృవ ప్రాంతంలోని సహజ దృగ్విషయాలతో సరిపోతున్నవని తృప్తిపడి వేదకవులు లేదా వైదిక ఆర్యులు తొలుత ఆర్కిటిక్ ప్రాంతం నివాసంగా ఉండేవారని నిర్ణయించారు. వాస్తవానికి ఇది

చాలా మౌళికమైన సిద్ధాంతం. ఈ సందర్భంలో ఒక అంశాన్ని విస్మరించారు. వైదికార్యులకు అశ్వమ అభీష్ట జంతువు. వారి జీవితానికి, మతానికి అశ్వానికి చాలా సన్నిహిత సంబంధం వుంది. అశ్వమేధ యజ్ఞం వేళ రాణులు అశ్వంతో సంగమించడానికి ఒకరితో ఒకరు పోటీ పడ్డారు అనడం వైదిక ఆర్యులు జీవితంలో అశ్వానికి గల ప్రధాన్యత నిరూపిస్తుంది. అయితే ఆర్కిటిక్ ప్రాంతంలో అశ్వం ఉంటే ఆర్యుల నివాసం ఆర్కిటిక్ ప్రాంతం గానే గుర్తించవచ్చు (కాని ఇది కాదేమో).

ఆర్యుల జన్మస్థానం గురించి డి డి.కోశాంబి అభిప్రాయాలను చూస్తే వారిది ఏ ప్రాంతం అనేది తెలుస్తుంది. గ్రీకు, లాటిన్, సంస్కృతం మొదలైన భాషలు ఆర్యభాషా సంతతిలోనివి. ఈ భాషలలోని వివిధజాతిపేర్ల సామాన్య మూలాలను నిర్ధారిస్తే ఆ ప్రజలకు తొలిరోజుల్లో బాగా పరిచయం ఉన్న జంతువులు, చెట్లు ఏవో నిర్ణయించవచ్చు. అవి ఎక్కువగా ఏ ప్రాంతంలో వుంటాయో అది ఆర్యుల తొలినివాస స్థలం అని నిర్ధారించవచ్చు. ఈ విధంగా ఆర్యులు మధ్య ఆసియా ప్రాంతానికి చెందిన వారని చాలామంది చరిత్రకారుల వలె కోశాంబి తేల్చి చెప్పాడు.

ఋగ్వేధ ఆర్యులలో రాహుల్ సాంకృత్యాయన్-ఋగ్వేదంలో ఎక్కడా ఆర్యులు తమ మొదటి నివాస స్థలం గురించి చెప్పలేదు. దానికి కారణమేమంటే వారు తమ మూల స్థానం నుండి తిన్నగా భారతదేశానికి రాలేదు. వారుమధ్యలో అక్కడక్కాడా ఉండిపోవడం వల్ల వారి మూల స్థానం వారికి గుర్తులేదు.

యూరప్‌లోని జర్మానిక్ ప్రాంతాలే ఆర్యుల జన్మస్థలమని నిర్ధారించడానికి జర్మన్ జాతి సంబంధిత వాదులు కొంత ప్రయత్నం చేసారు. అయితే జర్మన్ భాష గ్రీకు భాషకంటే ప్రాచీనం కాదని నిరూపించడం ద్వారా ఈ సిద్ధాంతం అర్ధరహిత మయింది.

ఆర్యుల జన్మస్థానం దక్షిణ రష్యా అనే సిద్ధాంతాన్ని తొలుత నెహ్రింగ్ ప్రతిపాదించాడు. బ్రాందెన్‌స్టీన్, స్క్రాదర్, గోర్డోన్‌చైల్డ్, బి.కె.ఘోష్ మొదలగు తలపండిన

పండితులు ఈ సిద్ధాంతాన్ని బలపరిచారు. ఆర్యభాషల్లో హిట్టైట్ అనేది అత్యంత ప్రాచీన భాష. ఈ హిట్టైట్ నాగరికత ఆసియా మైనర్‌లోని కప్పడోసియా అనే ప్రాంతంలో వృద్ధి చెందినది. హిట్టైట్ ప్రాచీన భాష కాబట్టి కప&పడోసియాకి సమీప ప్రాంతంనుండి ఆర్యులు వచ్చి వుండాలి. ఆ ప్రాంతం దక్షణ రష్యానే కావాలి.

ఆర్యుల జన్మస్థలంపై మరొక ముఖ్యమైన, విచిత్రమైన వాదన వుంది. అదేమంటే, ఆర్యులు ఎప్పుడూ భారత దేశంలోనే నివశించారని, భారతదేశం నుండి ఇతర దేశాలకు వలస పోయారని వాదించారు. ఆర్యుల నివాస స్థానం బ్రహ్మర్షి దేశమని జగన్నాథ్‌ఝా ముల్తాన్‌లోని దేవికానదియని డి.ఎస్ త్రివేద, కాశ్మీర్‌తో పాటు హిమాలయ ప్రాంతమని ఎల్.డి.కళ వాదించారు. అయితే ఈ సిద్ధాంతాన్ని అనేకమంది పండితుల వ్యతిరేకించి విమర్శించారు. ఈ క్రింది అంశాలు ఆర్యుల మూల నివాసం భారతదేశమని ఖండిస్తున్నాయి.

1. ఋగ్వేద ఆర్యుల జన్మస్థానం భారతదేశమని ఋజువు చేయడం లేదు.

2. ఆర్యులు భారతదేశానికి వచ్చిన తరువాత కొన్న శతాబ్దాలకు ఋగ్వేదాన్ని కూర్చి ఉండవచ్చు.

3. భారతదేశం నుండి వీరు వలస వెళ్ళితే, ఈ దేశానికి వెలుపల వేద సాహిత్యం తరహా సాహిత్యం లేదు. ఈ దేశానికి వచ్చే ముందు ఆర్యులు అనాగరికులు. పశుపాలక వృత్తిలో వున్నారు. అందువల్ల వారి మాతృదేశంలో వేద సాహిత్యం సృష్టించుకోలేకపోయారు. ఈ దేశం వచ్చిన తరువాతే ఇక్కడి ప్రజలను చూసి నాగరికులయ్యారు.

4. ఈ దేశమే ఆర్యుల స్వదేశమయితే వారి సాహిత్యాన్ని ఇతర దేశాలకు తీసుకుని పోవాలి కదా! అలాంటి సాక్ష్యాధారమేదీలేదు.

5. భారతదేశమే ఆర్యుల జన్మస్థలమైతే మొత్తం దాన్ని ఆర్యీకరణం చేసి వుండాలి. కానీ ఈ దేశమంతటా ఆర్యేతరేతరులు, ఆర్యేతర సాంప్రదాయాలుండటం పై వాదాన్ని కొట్టి వేస్తున్నాయి.

6. ఈ దేశమే ఆర్యుల మాతృదేశమయితే ఆర్యేతర సింధూనాగరికత 1000 సంవత్సరాల పాటు వర్ధిల్లినప్పుడు ఇచట ఆర్యుల స్థానమేమిటనేది ప్రశ్న?

7. ఈ వాదాన్ని ఆర్యులు వ్యతిరేకించవచ్చు. అలాంటపుడు హరప్పా ముద్రలపై లిపిని సంస్కృతంగా నిరూపించవలసి వుంటుంది. ఆ సమయం ఆసన్నమయ్యేవరకు ఆర్యుల జన్మ స్థలం భారతదేశమని అంగీకరించడం జరుగదు.

ఆర్యుల జన్మస్థలంపై అనేకమంది చరిత్రకారులు, మేధావుల విశ్లేషణలను బట్టి ఆర్యులు పరాయి దేశం వారు. వీరిది మధ్యాసియా ప్రాంతమని ఎక్కువమంది పురాతత్త్వవేత్తలు నిగ్గుతేల్చిన విషయం. మరియు ఆర్యులకు ప్రీతిపాత్రమైన అశ్వం (గుర్రం) యొక్క జన్మ స్థానం మధ్య ఆసియా, రష్యా ప్రాంతాలని జంతుశాస్త్రం చెపుతుంది. కాబట్టి ఆర్యులకు ఈ దేశంతో సంబంధం లేదు. ఈ దేశం ద్రావిడులది, నాగులది, వారి వారసులైన దళితులది. స్వంత గడ్డపై దళితులను పాలితులుగా చేసిన ఆర్యసంస్కృతి, ఈ దుష్ట సమాజం నాశనం అయినపుడే ఈ జాతులు పాలకులుగా మారతారనడంలో సందేహం లేదు.

## ఆర్యులు ఎప్పుడు వచ్చారు?

ఆర్యులు పరాయి దేశం వారు అని తేలిన తరువాత వీరు ఈ ద్రావిడ దేశంలోనికి ఎప్పుడు వచ్చారనేది ప్రశ్న? క్రీ.పూ. 1500 సం॥లో ఆర్యులు భారతదేశంలోనికి దండెత్తివచ్చారు. కాని క్రీ.పూ. 2000 కంటే ముందు మాత్రం కాదని సర్వత్ర అభిప్రాయం. కోశాంబి ప్రకారం క్రీ.పూ. 2000లో ఒకసారి, క్రీ.పూ. 1000 సం॥లో ఒకసారి పెద్ద ఎత్తున ఆర్యగణాలు వలస వచ్చాయి. సింధూలోయ అవశేషాల నేలమట్టం 30-50 అడుగులు పెరిగింది కాబట్టి అది 1000 సంవత్సరాలు పైనే నిల్చిందని భావిస్తే ఆ నాగరికతా కాలం క్రీ.పూ. 3000-1750 అని నిర్ధారించవచ్చు. హరప్పా అవశేషాల్లో 1000 సం॥లపాటు మార్పులు లేవు. అయితే చిట్ట చివరి పైపొరలో క్రింది పొరల్లోలేని విషయాలున్నాయి. ఈ పై పొరలు ఆర్యుల ఆక్రమణను సూచిస్తుందని “గార్డెన్ చైల్డ్” అభిప్రాయపడ్డారు.

# సింధూనాగరికత విధ్వంసం?

ఆర్యులు సింధూ ప్రాంతంలో కాలూనుట శాంతియుతంగా జరగలేదు. ఆర్యులు సింధూ ప్రాంతంలో ఎంతో నాగరిక పట్టణాలను, నాగరిక వాసులను చూశారు. ధనధాన్యాలతో, సుందర భవనాలలో స్వేచ్ఛగా వుండే మృదు స్వభావులైన సింధూవాసులతో ఆర్యులు భయంకరమైన యుద్ధాలు చేసారు. క్రీ.పూ. 1500 ప్రాంతంలో జరిగిన ఈ భయంకర యుద్ధ హత్యాకాండకు సంబంధించిన ఎన్నో అవశేషాలు హరప్పాలో దొరికాయి. "మోర్టిమోర్‌హ్వీలర్" తన "ఇండస్ వ్యాలీ సివిలైజేషన్" అనే పుస్తకంలో పై విషయాన్నే వ్రాశాడు. ఋగ్వేదంలో ఇంద్రవృత్ర రూపంలో ఈ సంఘర్షణను ఇంద్ర-శంబర యుద్ధ రూపంలో మనకు ఛాయా మాత్రంగా కనిపిస్తుంది ఇది ఇంద్రుని విజయంగా బ్రాహ్మణులు మలిచారు. మహంజాదారో, హరప్పాలలోని నాగరికజాతులైన ద్రావిడ, నాగ జాతీయులతో మొదట ఈ పోరాటం జరిగింది. ఆర్యులు స్థిర నివాసం ఏర్పరచుకున్న తరువాత హిమాలయ కిరాతులతో యుద్ధం చేసారు. కిరాతుతెగలైన శంబరుడు-చమురిలతో యుద్ధం చేసారు. నేటి ఆధునిక యుగంలో కూడా దళితులపై ఎన్నో హత్యాకాండలు జరుగుతున్నాయంటే, ఈ హత్యలకు స్వయానా ఆర్యపాలకులే జరిపిస్తున్నారంటే మరి 3600 సంవత్సరాల క్రితం ఈ దాడులు ఏ స్థాయిలో జరిగినవో ఊహించవచ్చు.

ఆర్యులు సింధూనాగరికతను నాశనం చేసారనడానికి సాహిత్య ఆధారమే గాక, పురావస్తు ఆధారాలు కూడా అనేకం లభించాయి. ముఖ్యంగా మొహంజదారోలో లభ్యమైన అతిపెద్ద "కపాలాల గుట్ట" సింధూనాగరికత మలిదశకు అంటే ఆర్యుల ప్రవేశ అనంతరకాలానికి చెందినదే. ఆర్యుల దమనకాండను ఇది సూచిస్తుంది. అలాగే మొహంజాదారో క్రింది పొరల్లోలేని గొడ్డళ్ళు, బరిసెలు, బాకులు, గుర్రపుబొమ్మనమూనాలు పై పొరలలో దొరికాయి. ఇవి ఆర్యులకు సంబంధించినవి. ఆర్యులు మొహంజాదారోను తగులపెట్టి భారీగా హింసా కాండ జరిపినట్లు ఈ పురావస్తు ఆధారాలు సూచిస్తున్నాయి. సింధూ ప్రజలు అకస్మికంగా వినాశనం చెందారు. ఆర్యుల అమానుషమైన ఈ దాడి దేశ చరిత్రలో మరపురాని సంఘటన. ఈ "ఆకస్మిక వినాశనానికి" వ్యతిరేకంగా కూడ "క్రమానుగత పతన సిద్ధాంతాలు" కూడ ప్రతిపాదించారు. వీరిలో డా॥రైకస్ సిందూ

నాగరికత క్రమానుగతంగా పతనమయ్యింది అని చెబుతూ, నదులు వరదలతో ఉప్పొంగి పట్టణాలు నాశనమయ్యాయని, కొన్ని నదులు ఎండిపోవడం వల్ల వ్యవసాయం తగ్గి ప్రజల జీవనం పతనం అయ్యిందని తెలియచేసారు. ఇది నిజం కాదు. క్రమానుగతంగా పతనమయినప్పుడు సింధూ ప్రజల కపాలాల గుట్టలు ఎందుకు ఏర్పడినట్టు? సింధూ శిధిలాల నుండి ఇలాంటి ప్రశ్నలు ఎన్నో పుట్టుకొస్తాయి. అందువల్ల క్రమానుగత పతన సిద్ధాంతం పూర్తిగా అసంబద్ధమైనది. సింధూ జాతి ప్రజలపై ఆర్యులు అకస్మికంగా దాడిచేసి హతమార్చారనే సిద్ధాంతానికి సాహిత్యపరమైన ఆధారాలు చూస్తే ఈ విషయం మరింత విశదమవుతుంది.

## సింధూనాగరికతను వినాశనం చేసింది ఆర్యులేనా?

ఆర్యులు అడుగిడక ముందు ఈ దేశంలో ద్రావిడులు, నాగులు, కిరాతులు మొదలైన అనార్యజాతులెందరో సిరిలొలికే సంపదలతో అత్యంత నాగరికతలతో నివశించారని మనకు తెలుసు. ఈ జాతుల వారే నేడు అస్పృశ్యులుగా చెలామణి అవుతున్నారని జాన్‌మార్షల్ తన పరిశోదనలో వెల్లడించారు. ఇటువంటి నాగరియులను, నాగరికతను ఆర్యులే ఎందుకు నాశనం చేసారనుకోవాలి? ఆర్యులు కూర్చిన ఋగ్వేదమే ఇందుకు ప్రబల నిదర్శనం. ఋగ్వేదంలో ఇచట నివశించే అనార్యజాతులను నాశనం చేయమని ఇంద్రుని వేడుకున్న శ్లోకాలు, ఘట్టాలు, కధలు, గాధలు ఎన్నో ఉన్నాయి.

"నార్మిణి" అనే పట్టణాన్ని ఇంద్రుడు దహనం చేసినట్టు ఋగ్వేదంలో వుంది. నార్మిణి పట్టణం అంటే మొహంజాదారో. మొహంజాదారో పై పొరలో పట్టణాన్ని తగులబెట్టినట్లు అవశేష చిహ్నాలను పురావస్తుశాఖవారు కనుగొన్నారు. ఋగ్వేద ఆర్యుల ముఖ్యదేవుళ్ళు ఇంద్రుడు, అగ్ని. వీరిని సోమపానం (మత్తుపదార్థం-సారాయి) సేవించి శతృవులను ఓడించమని ఋగ్వేద సూక్తాలలో ఇంద్రుడిని ఆహ్వానిస్తారు. నాస్తికుల సంపదను కొల్లగొట్టిన వీరుడుగా ఇంద్రిని పొగుడుతారు. "యవ్యావతీనది" (రావినది) ఒడ్డున వున్న "హరియాపియ" (హరప్పాపట్టణం) ను ముట్టడించి ఇంద్రుడు నాశనం చేశాడని వుంది.

సింధువాసులు వరద ముంపు ప్రాంతాన్ని పెంచడం కోసం (ఒండ్రు నేలతో వ్యవసాయ భూమి పెరగడం కోసం) నదికి వీలయిన చోట అడ్డు కట్టలు వేసేవారు. ఈ అడ్డు కట్టలను ఆర్యులు త్రెంచేవారు. (బురదమయ ప్రాంతాలు పశువుల పెంపకానికి ఆటంకం కాబట్టి) ఇటువంటి నీటి తగాదాల వల్ల ఆర్య, అనార్య జాతులు నిరంతరం ఘర్షించుకునేవి. ఇంద్రునికి "అప్సుజిల్" అనే మరొక పేరు వుంది. నీటిని జయించినవాడు అని అర్థం. ఋగ్వేదంలో ఈ నీటి ఘర్షణలు అనేకం వున్నాయి. "వృత్రాసురవధ" అనే సంఘటన దీనికి ఉదాహరణ. వృతుడు అనే రాక్షసుడు నల్లటిపాము వలే నదికి అడ్డంగా పడుకుని నదిని ప్రవహింపనీయకుండా చేశాడని, ఇంద్రుడు తన వజ్రాయుధంతో రాక్షసుడిని చంపి నది ప్రవహింప చేసేటట్లు చేశాడని వుంది. అలాగే పురాణాలలో ఋషులు, రాక్షసులు నీటికోసం దేవుళ్ళకు, ఋషులకు మొరపెట్టుకున్న విషయాలు చాలా వున్నాయి.

త్వం దునిరుద్రధుని మతీ: ఋణోరోప: సీరాన స్రవంతి

ప్రయత్ సముద్రమతిశూర పర్షిపారయా తర్వశం యదుం స్వస్తి:

అనగా ఓ ఇంద్రుడా! ధ్వని చేయు నీవు నదులవలె ధ్వనిచేయు జలములను ప్రవహింపచేశావు. ఓ శూరుడా! నీవు సముద్రంలో పొంగును కన్పించు చున్నపుడు తుర్వశ, యదులను శుభముగా దాటించుము. కాబట్టి ఇంద్రుడు నీటి విషయమై అనార్యులను చంపినట్లు తెలుస్తుంది.

ఆర్యులు అనార్యులను ఓడించమని ఇంద్రుని వేడుకునే ఘట్టాలు ఋగ్వేదం నిండా వున్నాయి. ఈ అనార్యులు సింధూ ప్రజలే.

"ఇంద్రత్వోతాన ఆదయం వజ్రంఘ నాదదీమహీ॥ జయమే నంయుధి స్పృధ్య॥"

ఓ యింద్రా! నీచే రక్షితులమగు మేము ఘనమైన వజ్రమును దీసికొనుచున్నాము. ఆ వజ్రముతో యుద్ధములందు శత్రువులను జయింతుము.

"వయం శూరేభి రస్మ్రభి రింద్రత్వయాము జావయమే॥ సాపహ్యామప్ప్రుతస్యత॥

శూరులై యాయుధ హస్తులయిన భటులతోను, నీతోను గూడినవారమై ఓ యింద్రా సేనలతో కూడిన శత్రువులను మేము ఓడింతుము.

వినద్యో విశ్వా దృహి తాస్యేషా మింద్రపుర: సహసానప్తదర్థ:

వ్యాన వస్య తృత్య వేగయం భార్గేష్మ పూరుం విధధే మృద్ర వాచం॥

ఇంద్రుడు దస్యుల బలమైన ఏడుపురములను బలంగా నాశనం చేసెను. అనుల స్థానములను తృత్సులకు యిచ్చారు. మృద్ర వాక్కు గల వారిని మేము గెల్చెదము గాక. (సంస్కృతేతర భాషలను మాట్లాడే ప్రజలను ఆర్యులు మృద్రవాక్కు (బండమాటలు)గలవారని పిలిచేవారు.). మృద్రవాక్కు అంటే అసంస్కృతము మొరటుభాష మాట్లాడేవాడని అర్థం. ఆర్యులు తమ సంస్కృతభాషకు భిన్నమైన ద్రావిడ భాషను మృద్రవాక్కుగా వర్ణించారు. (ఋ.1.174.2,5.32.8.76.3,7.18 3)

ఋగ్వేదంలో అనార్యులను ఆర్యులు వర్ణించిన తీరు, వారిని మట్టుబెట్టిన తీరు అంబేద్కర్ తన "శూద్రులెవరు" అనే గ్రంథంలో ఋగ్వేదం నుండి ఈ క్రింది విధంగా వర్ణించారు.

వాగు అవ్రుతులు(ఋ.1.51.8,9,1.132.4;4.41.2;6.14.3), అపవృతులు (ఋ.5 42.2) అన్యవృతులు (ఋ.8.59.11,10.22.8),అనగ్ని వృతులు - అగ్నిలేనివారు (ఋ.5.189.3) అయజ్యులు, అయజ్వంతులు - యజ్ఞములేనివారు (ఋ.1.131.44,1.33.4;8.59.11) అబ్రంబులు - ప్రార్థనలు లేనివారు, పురోహితులు లేనివారు (ఋ.4.15 9,10.105 8); అనృక్కులు - ఋుక్కులు లేనివారు (ఋ10.105.8); బ్రహ్మద్విషులు - బ్రాహ్మణులకు శత్రువులు (ఋ.5.42.9); అనింద్రులు - ఇంద్రులు లేనివారు, ఇంద్ర ద్వేషులు (ఋ.1.133.1,5.2.3,8.18 6,10.27.6;10.48.7); వీరు క్షీరధారలు సమర్పించలేరు, పాత్ర వేడి చేయలేరు (ఋ.3.53.4); వీరు బ్రాహ్మణులకు దానం చేయరు (ఋ.5.7.10).

ఈ వర్ణనలను బట్టి ఆర్యులు తమ దేవుళ్ళను వ్యతిరేకించిన వాళ్ళను, వారికి దానం (ముష్టి) చేయని వారిని రాక్షసులుగా, శతృవులుగా భావించి నాశనం చేసారని తెలుస్తుంది. ద్రావిడజాతి వారు ఆర్యుల దేవుళ్ళను, వాళ్ళ అనాగరిక చర్యలను ఒప్పుకోలేదు. అందుకే ఆర్యులు దళిత జాతులను పైవిధంగా వర్ణించారు. ఈ వర్ణన ఆనాటికే లేదు ఈ నాటికి సరిపోతుంది.

ఋగ్వేదంలోని 10.22.8 గమనిస్తే ఇలా చెబుతుంది.

"మేము దస్యుల తెగల నడుమ జీవిస్తున్నాం. వీరు యజ్ఞాలు చేయరు. వీరికి ఎందులోను విశ్వాసం లేదు. వారి కర్మకాండలేవో వారు చేసుకుంటారు. వీళ్ళని మనుషులు అనదగరు. ఓ శతృ సంహారుడా వీరిని నాశనం చేయి".

ఋ.1.151 8లో - ఓ ఇంద్రా ఎవరు ఆర్యుడో, ఎవరు దస్యుడో కనుగొని వేరు చేయి.

ఆర్యులు ద్రావిడ జాతిపై విల్లు, గొడ్డలి మొదలైన ఆయుధాలతో దాడిచేసినట్లు చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి. అశ్వాలను పూన్చిన రధాలపై ఆర్యగణాలు సాయుధులై అనార్యగణాలను పాశవికంగా హత్య చేసినట్లు తెలుస్తుంది. ఈ విషయాన్నే విశ్వామిత్రుడు తన గణాలు గుర్రం ప్రధాన వాహనంగా కలిగి శతృవులను జయిస్తునట్లు చెప్పుకున్నాడు.

అశ్వాన కృందన్ జనిబి: సమిధ్యతే
వైశ్యానర: కుశికే భిర్యు గేయగే
ననో అగ్ని: సువీర్యం, స్వశ్వం దధాతు
రత్న మమృతేషు జాద్నవి: (ఋ.3 26.3) దళిత చరిత్రలో కత్తిపద్మారావుగారు.

సమాజం భావిస్తున్నట్లు బ్రాహ్మణులు (ఆర్యులు) శాంతికాముకులు కారు. ఎంతటి విధ్వంశానికైనా వెనుదీయని రక్తరణధీరులు వీరు. బ్రాహ్మణులు వల్లించే శాంతి ముసుగులో ఆర్.ఎస్.ఎస్., శివసేన, భజరంగదళ్, ఇతర హిందూ సంస్థలు

చేస్తున్న పని ఇదే కదా! మన కళ్ళముందు జరిగిన బాబ్రీ మసీదు విధ్వంశం వీరి పాశవికానికి సాక్ష్యం కాదా! ఆర్యులు యుద్ధ ప్రియులు. ఆర్యులకు ఆర్యులకు మధ్య కూడా యుద్ధాలు జరిగిన సంఘటనలు ఋగ్వేదంలో చూడవచ్చు. ఋగ్వేదమంతా యుద్ధ తంత్రమే కదా!

పై విశ్లేషణలన్నీ పితృస్వామిక వ్యవస్థ కలిగిన బ్రాహ్మణులు మాతృస్వామిక వ్యవస్థ కలిగిన ఆది భారతీయులైన దళిత జాతులపై జరిగిన పాశవిక యుద్ధాన్నే తెలుపుతున్నాయి. ఆర్యులు జరిపిన ఈ దాడులను పూర్తి స్థాయిలో రచిస్తే ఒక పెద్ద సైజు గ్రంధమవుతుంది. ఆర్యుల ఈ అరాచక సంస్కృతిని, అనాగరిక చర్యలను నాగరికులైన దళితులు ఒప్పుకోలేదు. వారికి ఎదురు నిలిచి పోరాడారు. అందుకే దళితులపై ఈ ఆర్యజాతులు కక్షపూనారు. నేటికి ఈ జాతులు దళితులపై ఏదోవిధంగా దాడి చేయడం, చేయించడం జరుగుతూనే వుంది. పురాణేతిహాసాలలో నాగరికులైన దళితులను రాక్షసులుగా, శత్రువులుగా వర్ణించి ప్రచారం చేసారు. పురాణ గ్రంధాలలో ఉన్నది అంతా దళిత వ్యతిరేక భావజాలాన్ని సృష్టించారు బ్రాహ్మణులు. ఆర్యుల లక్షణాలను లోతుగా పరిశీలిస్తే రాక్షసులు ఎవరో, అనాగరికులు ఎవరో, యుద్ధోన్మాదులెవరో, వారు ఎంతటి కుతంత్రులో మొదలగు అన్ని విషయాలు వెలుగు చూస్తాయి.

## గోమాంసాన్ని భక్షించినది బ్రాహ్మణులా? దళితులా?

బ్రాహ్మణులు తాము చేసిన హీనమైన, హేయమైన కార్యాలన్నింటిని దళితులపైకి నెట్టి, దానికి రాజముద్ర వేయించి అధికారికంగా, దైవకార్యంగా అమలుచేసి దళితులను హీనులుగా చేశారనేది చారిత్రక సత్యం. దీనికి బ్రాహ్మణుల గోమాంస భక్షణే గొప్ప ఉదాహరణ. ఆర్యులు పశుపాలక వృత్తిగలవారు అనాగరికులు. ఆవులు, గొర్రెలు, మేకలు, గుర్రాలు వీరి సంపద. పశువులు సంచరించడానికి వీలుగా వీరు సంచార జీవితాన్ని గడిపేవారు. పశువులనుండి లభించే పాలు, వెన్న, నెయ్యి, మాంసం వీరికి ఇష్టమైన ఆహారం. ఆవు మాంసం, గుర్రపు మాంసం, సోమపానం అంటే వీరికి

అమిత ప్రేమ. ఋగ్వేదం నుండి ఈ లక్షణాలు కన్పిస్తున్నాయి. ఋగ్వేద ఆర్యుల్లో సాంకృత్యయన్ ఈ విషయాన్నే తెలియ చేసాడు. కాబట్టి బ్రాహ్మణులులో మాంసం తిననివారు ఎవరూ ఉండరు. గొప్పగొప్ప ఋషులు, వేద పండితులు, పండిత పామరులు ఆతిధ్యమిచ్చుటకు మాంసం అవసరం. "నమాంసో మధు పర్కోభవతి" అన్నారు. అనగా మాంసం లేకుండా మధుపర్కం కాదు (అశ్వలాయన గృహ్య సూత్రం 1-4) అతిధి సత్కారానికై తయారు చేసే ఆహారాన్ని మధుపర్కం అనేవారు. ఆర్యులు బ్రాహ్మణులుగా మారిన చాలా కాలం వరకు అంటే క్రీ.పూ. 800వరకు బ్రాహ్మణులకు మాంసం ముఖ్యమైన ఆహారం.

బృహదారణ్యకం 6-4-8లో ఇట్లు చెప్పబడింది.

"య ఇచ్చేతే పుత్రోయే పండితో విగీత: సమతింగమ:
శుశ్రూషితాం వాచం భాషి తాజాయేత,
సర్వాన్ వేదాం అను ప్రవీత, సర్వ మాయురి యాతిధి
మాంసోదనం పాంచయిత్వా నరిషష్మంతం అశ్వనీయతామ్
ఈశ్వరీ జనయుత వా ఔక్షణవార్షయేణవా"!

అనగా పండితుడు, ప్రసిద్ధుడు, సామాజికుడు, శ్రోతలున్న వక్త, వేదపారి, దీర్ఘాయుష్మంతుడు అగు పుత్రుని కోరికగల తల్లి ఆబోతు లేదా ఎద్దు మాంసోదనం నేతితో వండుకుని తినవలయును. ఇందు సందేహించనవసరం లేదు.

శంకరాచార్యుడు పై దానికి ఈ క్రింది విధంగా టీకా వ్రాసారు.

"మాంస మిశ్రమోదనమ్ తస్మాంస నియమార్థమాహ-ఔక్షణవా మాంసేన ఉక్షాసేచ ననుమర్థ: పుంగవస్తదీయం మాంసమ్ ఋషబస్తతో వ్యధికవయా: తదీయ మార్షభం మాంసమ్".

అనగా వయసులోనున్న లేక ముదురు వయసులో నున్న ఎద్దు మాంసం మరింత ప్రీతి పాత్రం.

నాటి ఆర్యుల వారసులైన నేటి బ్రాహ్మణులు గోమాంసం అంటే ఏవగింపు ఉన్నా ప్రాచీనకాలంలో ఈ మాంసం లేనిదే వారు భుజించేవారు కారు. హోమాలలో సహితం గోవును ఉడకబెట్టి తినేవారు. గోవును చంపే స్థలాన్ని "సున" అని, గోవును వధించే కత్తిని "గోభికర్తనం" అని ఆర్యులు సంస్కృతంలో అనేవారు. (మధ్యమనికాయం 2-4-5). ఋగ్వేదంలో "విషర్యశన్చకర్తగామి వాసి:" అనగా గోవునుఅణువణువునా కోయుగాక (ఋ.10-79-6). ఆర్యులు గోమాంసం తినుట క్రీస్తు శఖారంభం వరకు అమలులో ఉంది. బౌద్ధంలో లేని ఈ గోమాంస భక్షణకు ప్రతీకగా బ్రాహ్మణులు గోమాంసభక్షణను నిర్మూలించుకున్నారు. ముఖ్యంగా మనుధర్మశాస్త్రం వచ్చేవరకు, ఇంకా గుప్తుల కాలం వరకు బ్రాహ్మణులకు మాంసమే ప్రధానాహారం. సింధూ ప్రజలైన దళితులు గోవులను పవిత్రంగా పూజించారే గాని విందులకు, వినోదాలకు విలాసాలకు వాటిని బలియివ్వలేదు. అలాచేసింది ఆర్యులే. అస్పృశ్యతకు మూల కారణం గోమాంస భక్షణే అయితే అస్పృశ్యులు ఆర్యులే కదా!

ఆర్యులు బలిసిన గొర్రె లేదా మేక మాంసాన్ని తినేవారు.

నీవానం మేషమ పచంత వీరాశ(ఋ.1.27-17)
ఆర్యులు గుర్రపు మాంసాన్నే తినేవారు.
యేవాజినాం పరిపశ్యంతి పక్వం మర: మాహా:
సురభిం నిర్హరేతి: యేచార్వతో మ్మాంసభిక్షాముపాసతే..(ఋ.1.162.12)

ఆర్యులకు సోమపానం, సురాపానం (మత్తుపానీయం) అంటే అతియిష్టం. దీనిని గురించి ఋగ్వేదంలో 9వ మండలంలోను, ఇతర మాండలాల్లోను వందలాది ఋక్కులు ఈ విషయాన్ని చెపుతున్నాయి.

"స్వాదిష్టయా మదిష్టయా ప్రసన్న సోమధారయా ఇంద్రదయా పాతవేసుత:" (ఋ.9-1-1)

ఆర్యులు సోమం త్రాగే విధానం "సోమయాగం"లో చెప్పబడింది. సోమం త్రాగుట, సాయంకాలం నృత్యం, పానగోష్ఠి ఆర్యుల సుఖ జీవనానికి ముఖ్యమైన

అంగాలు. (రెస్టారెంట్లలో తాగి, ఊగే డ్యాన్స్ క్లబ్బులాంటివన్నమాట. ఇవి సింధు ప్రజలకు తెలియవు). సోమం- ఓమం - హోమం అయి వుంటుంది. ఆర్యులు జూదం ఆడేవారు. మహాభారతం వరకు ఇది వినిపిస్తూనే వుంది.

ఋగ్వేద కాలంలోని ఆర్యులు ఆవును భుజించడానికే చంపేవారని, గోమాంస భక్షణ యథేచ్ఛగా కొనసాగేదని ఋగ్వేదం ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. ఋగ్వేదంలో (10.86.14) ఇంద్రుడు ఇలా అంటాడు. ఒకరి కోసం 15,20 ఎద్దులను వండుతారు. అగ్నికోసం గుర్రాలు, ఎద్దులు, దున్నలు, గొడ్డు ఆవులు, గొర్రెలు మొదలగు వాటిని బలి యిస్తారని ఋగ్వేదం(10 91.14) చెబుతోంది. ఆవుల్ని, ఎద్దుల్ని బలియివ్వడమే గాకుండా ఏయే దేవతలకు ఏయే రకాల జంతువులను బలియిస్తారనేది కూడ తైత్తరీయ బ్రాహ్మణంలోని కామ్యాషిలో వుంది. వృషభాన్ని విష్ణుమూర్తికి, ఎద్దును ఇంద్రునికి, నల్లావును పుషనునికి, ఎర్రావును రుద్రునికి బలియిస్తారని వుంది. ఇంకా అపస్తంభ సూత్రాలను, శతపద బ్రాహ్మణాలలోను ఆర్యులు గోవధ ఎక్కువగానే వుంది. దేవుళ్ళకు బలి పేరుతో బ్రాహ్మణులు ఈ జంతువుల మాంసాన్ని శుష్టిగా భోంచేసేవారు.

> బ్రాహ్మణులు గోమాంసం తినేవారని రొమిల్లా థావర్ వ్రాసిన ఎన్.సి.ఇ.ఆర్.టి. చారిత్రక పాఠాలను ఇటీవల ప్రభుత్వం రద్దు చేసింది. ప్రజలకు, విద్యార్థులకు చారిత్రక నిజాలను పాఠ్యాంశాలుగా బోధించడం బ్రాహ్మణులకు ఎప్పుడూ వ్యతిరేకమే. మిధ్యను బోధించడమే నిజమైన విద్య అని వారి భావన.

## చోరులు ఆర్యులా? ద్రావిడులా?

ఆర్యుల సంతతి వారైన బ్రాహ్మణులు, ద్రావిడ సంతతులైన దళితులను చోరులుగా (దొంగ బుద్ధిగలవారిగా) చిత్రీకరించారు. (శోరమండలం, చోర మండలం, కోరమండలం) కాని ఋగ్వేదంలో ఆర్యులే చోరులుగా వ్రాయబడి వుంది. ఆర్యులు యిష్టదైవమైన ఇంద్రుడు గోవులను దొంగిలించిన అతిపెద్ద చోరుడు. ఆర్యులు అప్పుడప్పుడు గోవులను అపహరించి వారి ధన సంపత్తిని పెంచుకునేవారు. నాగుల

ధన సంపత్తులను ఇంద్రుడి పేరుతో ఆర్యులు బెదిరించి అపహరించేవారని గతంలో వివరించబడింది. సింధూ ప్రజల ధాన్యపుగారాలను కూడ ఆర్యులు అపహరించినట్లు ఋగ్వేదమే చెపుతుంది. గోవు పవిత్రమైనది. కాబట్టి భుజించాలి. ఇది ఆర్యుల నీతి. ప్రాచీనకాలంలో అందరూ ఈ మాంసాన్ని భుజించినా ఆర్యులకు నిత్యం వుండేది. మిగిలిన వారు కేవలం ఆహారం కోసం గోవును వధించేవారు కాదు. ఆర్యులు తప్ప.


పై వివరణలను బట్టి ఆర్యులకు అన్నిరకాల మాంసాలను తినే అలవాటు, చోరకబుద్ధి, జూదమాడుట, సురాపానం సేవించుట, గుర్రపు పందాలు అన్ని అవలక్షణాలున్నట్లు వారి గ్రంథాల నుండే లభించే ఆధారాలు. వీటితో పాటు, రాజనీతితో కాకుండా కుటిల నీతితో యుద్ధం సాగించుట వీరికి వెన్నతో పెట్టిన విద్య. మహాభారత యుద్ధంతో పాటు ఏకలవ్యుడి బొటనవేలు, శంభూకుడి శిరస్సు తెగనరికేవరకూ ఈ నీతి బహిర్గతమే కదా! ఈ వేళ బ్రాహ్మణులు పరిశుద్ధులము అని చెప్పుకుంటున్నా వారి గత జీవితాలు దుర్భరం. దళితులది నాగరిక జీవితమయితే ఆర్యులది అనాగరికం. సమాజం ఆధునిక యుగంలో వుండగా, రూపాలు లేని రాళ్ళను మ్రొక్కడం, జంతురూపాలు గల దేవుళ్ళను ఆరాధించడం, ప్రజలను అశాస్త్రీయాలవైపు మళ్ళించడం, లేనిపోని భావాలను ప్రజలకు కల్పించడం ద్వారా బ్రాహ్మణులు శ్రమపడకుండా జీవించడం నేటికీ అనాగరికమే.

## బ్రాహ్మణులు గోమాంస భక్షణను ఎందుకు మానుకున్నారు?

ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. బుద్ధుని కాలంలోను, అశోకుని కాలంలోను, గుప్తుల కాలంలోను, మను(అ)ధర్మశాస్త్రంనుండి దీనికి అనేక ఆధారాలున్నాయి. దళితులు హిందూయిజాన్ని పూర్తిగా వ్యతిరేకించి, సర్వమానవ సమానత్వానికి పాటుపడే బౌద్ధాన్ని స్వీకరించి పోషించారు. భారతదేశమంతటా బౌద్ధం వర్ధిల్లినది. బౌద్ధం జంతుబలిని పూర్తిగా వ్యతిరేకించినది. వ్యవసాయానికి, సంపదలకు నిలయమైన గోవులను వధించడం వల్ల బ్రాహ్మణులంటే నీచభావం ఏర్పడింది. రాజకొలువులలో,

ఉపాసకుల పట్ల బ్రాహ్మణులకు తలవంపులు వచ్చాయి. ఈ తరుణంలో బ్రాహ్మణుల స్థాయి దిగజారిపోతూ వుంటే, బౌద్ధుల కీర్తి పతాక స్థాయికి చేరుకుంది. ఈ పరిణామాన్ని గమనించిన బ్రాహ్మణులు బౌద్ధాన్ని ఓడించడం కోసం, గోవధను మాని, బౌద్ధులకంటే ఒక అడుగు ముందుకేసి శాఖాహారులయ్యారు. మనుస్మృతి గోమాంస భక్షణ నిషేధమని ఈ గ్రంథములలోనే ప్రకటించింది. అక్కడక్కడ మిగిలివున్న బ్రాహ్మణుల గోమాంస భక్షణ గుప్తుల కాలంలో పూర్తిగా నిషేధించుకుని, ఆవుని పవిత్రంగా పూజింపసాగి, అది గోమాంస భక్షణ వల్ల దళితులను అస్పృశ్యులుగా చేసారు. ఇది బ్రాహ్మణుల కుటిల నీతికి గొప్ప తార్కాణం.

ఈ విధంగానే అనేకానేక దుష్టత్వాలను దళితులపై మోపి, భగవంతుడే ఈ కార్యాలను జరిపించాడని దైవత్వం ఆపాదించి ఏకరువు పెట్టారు. ఘన చరిత్ర కలిగిన దళితులను చరిత్రలేని వారుగా పాతాళానికి త్రొక్కారు. యుద్ధంలో ఓడిన వారిని దాస-దస్యులుగా చేసి అవహేళన చేసారు. ఆర్యుల ఈ దమన కాండ ఈ దేశవాసులపై 5000 సంవత్సరాలుగా జరుగుతూనే వుంది. ఇంతటితో దళితులను వదిలిపెట్టలేదు. కులాలను సృష్టించి, వాటిని హైందవ ఉక్కు చట్రాలలో బిగించి, ఆ కులాల మధ్య వైషమ్యాలను పూడ్చరానంతగా ఏర్పరచి, ప్రతికులం తమ క్రింది కులం కంటే ఎక్కువ అనే భావనను సమాజంలో నమ్మించి ప్రచారం చేసారు. ఈ బడుగు వర్గాలు ఏకమైతే ఈ పందికొక్కు బ్రాహ్మణుల మనుగడ ప్రశ్నార్థకమని వారికి తెలిసే కులాలుగా ప్రజలను విభజించి పారేశారు.



# కులాల సృష్టి వెనుక బ్రాహ్మణుల కుతంత్రం

ఏ దేశంలోను లేని విషప్రాయమైన కుల వ్యవస్థ ఒక్క భారతదేశంలోనే వుంది. ఇతర దేశాల్లో జాతి, వర్ణ బేధాలున్నాయి. కాని కుల బేధం లేదు. అంబేద్కర్ మాటల్లో- దక్షిణాఫ్రికాలోని వర్ణ వివక్షతకన్నా, నీగ్రోల బానిసత్వం కన్నా భారతదేశంలో కుల వ్యవస్థ,అస్పృశ్యత హేయమైనది. నాగరికులైన ఆది భారతీయులను ఓడించి వారిని దాసులుగా, బానిసలుగా చేసి బ్రాహ్మణులు కుల అంతస్థులలో మొదటి స్థానాన్ని ఆక్రమించారు. కుల వ్యవస్థను సృష్టించడానికి ముందు వారే ఒక ప్రత్యేక కులంగా (బ్రాహ్మణ కులం) మారారు. కుల సూత్రాలతో ఆది భారతీయులను అణచివేయాలనే కుట్రకు ఆర్యరాజులు తోడ్పడినారు. కనీసపు పౌరసత్వపు హక్కులు లేకుండా జ్ఞానాన్ని, సామాజిక హోదాను నిషేదించి వారిని అణిచి పెట్టడానికే ఈ కుల వ్యవస్థ నిర్మాణం వెనుక వున్న పరమార్థం. దళితులు పరిపాలించిన రాజ్యాలను తమ ఆధీనంలోనికి తెచ్చుకోవడానికి బ్రాహ్మణులు తీవ్రయత్నాలు చేసారు. ఈ యత్నాన్ని ఎదిరించిన వారిని శతృవులుగా చూసారు. ఈ విస్తరణా క్రమంలో దోపిడీని కొనసాగించే క్రమంలో బ్రాహ్మణులు సృష్టించిన కుల సూత్రాలు, తాము ఆపాదించుకున్న వైదిక జ్ఞానం, ప్రజలను అణచిపెట్టి వుంచడానికి, అజ్ఞానులుగా, బలహీనులుగా చేయడానికి, మనిషి నుండి మనిషిని చీల్చి అనైక్యులను చేయడానికి బాగా పనిచేశాయి. ఆ కాలంలోనే పుట్టిన బ్రాహ్మణాలు, సూత్రాలు, బ్రాహ్మణులు సృష్టించిన కుల వ్యవస్థను సమర్థించే మనస్మృతి ఇవన్నీ బ్రాహ్మణుల హక్కులను కాపాడే ప్రణాళికలయినాయి. బ్రాహ్మణులు పెట్టిన కుల నియమం వల్ల శాంతి, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం నశించి కుల వైషమ్యాలు, వర్గ వైషమ్యాలు, పరస్పర కలహాలు, శతృపూరిత సంబంధాలు నెలకొన్నాయి. పరస్పర సహకారానికి నోచుకోని కులాలుగా విభజించారు. బ్రాహ్మణులు కుల వ్యవస్థను సృష్టించడానికి మరొక కారణం - కుల వ్యవస్థ వేళ్ళూనుకుని ఉండటమే బ్రాహ్మణులకు అమితమైన భద్రత, బలాన్ని యిచ్చింది. పరిపాలన చేతిలో ఉన్న రాజులు బ్రాహ్మణిజానికి తొత్తులై యీ వ్యవస్తను నిర్ధాక్షిణీయంగా అమలు చేసారు. హిందూకులాల పుట్టుకు పెరుగుదలకు ఇదే కారణం. కులాల సృష్టి సహితం దేవుడి సృష్టిగానే నమ్మబలికారు.

"బ్రాహ్మణో అస్య ముఖ మాసేద్, బాహూ రాజన్యకృత:
ఊరూత దన్యయత్ వైశ్యశ పద్భ్యా శూద్రో అజాయత"

ఋగ్వేదంలోని పదవ మండలంలో సూక్తంలో పై విధంగా వ్రాయబడింది. విరాట్‌పురుషుని ముఖంనుండి బ్రాహ్మణులు బాహువులనుండి క్షత్రియులు, ఊరువులనుండి వైశ్యులు, పాదాలనుండి శూద్రులు పుట్టారని పైశ్లోకం ద్వారా తెలుస్తుంది. ఇటువంటి చాతుర్వర్ణ వ్యవస్థ శాసనం, శిక్ష ఎంత అవసరమో (కుల వ్యవస్థను అమలు చేయడానికి) రామాయణంలోని శంబుకుని వధ నిరూపిస్తుంది. శంబుకుడు శూద్రుడు. అతడు తన వర్ణ ధర్మాన్ని వదిలి బ్రాహ్మణుడు కావాలనుకుంటాడు. ఈ కారణం చేత బ్రాహ్మణులు రాముడ్ని వుసి కొల్పి శంబూకుడిని చంపించారు.

ఈ ఉదంతం వల్ల మనకు తెలిసేదేమంటే, చాతుర్వర్ణవ్యవస్థను అమలు చేయడానికి సాధారణ శిక్షలే కాదు మరణ శిక్షలు కూడా అవసరమని భావించారు. ఈ కుల వ్యవస్థను అమలు చేయడానికి శిక్షాస్మృతికూడ అవసరం లేకపోతే అది ఎక్కడికక్కడే కుప్పకూలిపోతుందని భావించి మనస్మృతి పేరుతో శిక్షాస్మృతిని పుట్టించారు.

బ్రాహ్మణులు వారి సామాజిక పెత్తనానికి అవసరమయ్యే కుల వ్యవస్థను దేవుడి పేరుతో నేటికి కొనసాగించడం చెప్పుకోతగ్గది. పురాణాలు, స్మృతులు, మనస్మృతి, రామాయణం, మహాభారతం, భగవద్గీత మొదలైన ఆర్యగ్రంధాల సృష్టి వెనుక కుతంత్రం వుంది. ఈ గ్రంధాలకు బ్రాహ్మణులు ఇచ్చే హోదా అంతా ఇంతా కాదు. ఈ గ్రంధాలలో ఉన్నది, వీటి ముఖ్య ఉద్దేశ్యం కుల వ్యవస్థను పరిరక్షించడమే.

చాతుర్వర్ణ వ్యవస్థలో ఉండే నాలుగు కులాలు వరి సామాజిక కట్టుబాట్లను దాటి వెళ్ళకుండా కట్టడి చేసారు. ఈ వ్యవస్థలో బ్రాహ్మణులు న్యాయనిర్ణేతలుగాను, క్షత్రియులు పరిపాలకులుగాను, వైశ్యులు వ్యవసాయ వ్యాపారవేత్తలుగాను, శూద్రులు ఈ మూడు కులాలవారికి బానిసలుగా ఊడిగం చేసేవారిగాను చట్టబద్ధం చేసారు. ఈనాడు నాలుగవ కులంగా పిలువబడే శూద్రులునే వేలాది కులాల నిచ్చెన మెట్లగా హైందవ

సమాజం సృష్టించింది. కులాల మధ్య శాశ్వత శత్రు వైరుధ్యాన్ని పెంచి, అది మరింత బలంగా ఉండటం కోసం వైరాలను సృష్టిస్తూనే వుంది. శూద్రుల శ్రమను, జ్ఞానాన్ని దోపిడీ చేసే బ్రాహ్మణ వర్గం మాత్రం సమాజంలో మొదటి పీఠాన్ని అధిష్ఠించింది. వేదాలు చదువరాదని చదివితే నాలుక తెగ్గోయాలని, వేదాలు వినరాదని వింటే చెవుల్లో సీసం కరిగించి పోయాలని, వారి శరీరాలను ఖండఖండాలుగా కోయమని భగవంతుడే చెప్పినట్లు వేదాల్లో బ్రాహ్మణులు వెళ్ళగక్కారు. (బ్రాహ్మణుల బండారం దాగున్నది వేదాల్లోనే).

శూద్రులు కట్టుబానిసలుగా, దరిద్రులుగా స్థిరపడి వుండడం కోసం వారి భూములను, ఆస్తులను, మాన, ప్రాణాలను హైందవ వర్గం దోచుకుంటూనే వుంది. నాటి ఈ దేశ వాసులైన ద్రావిడుల సంస్కృతిని, ఆచారాలను, సాంప్రదాయాలను నేటి దళితులు ఎలా పరిరక్షించుకుంటూ వస్తున్నారో అదే విధంగా హైందవ అగ్రకులాలు నేటికీ దళితుల ఆస్తులను, ప్రాణాలను దోచుకునే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూనే వున్నారు. దీనికి హైందవులు వేసిన కుల పునాదే కారణం. కుల వ్యవస్థను రాజ్యాంగ పరంగా నిషేధించినప్పటికి హైందవులు దీనిని మనసా వాచా ఆచరిస్తుండడం వాళ్ళ బూర్జువాతనానికి పరాకాష్ట. కుల నిర్మూలన జరిగే కొద్దీ హైందవుల ఉనికి కదులుతుండడం గమనించదగ్గది. ఆంధ్రప్రదేశ్‌లో దళితులు మరొకసారి హైందవుల కుతంత్రంలో చిక్కుకుని ఓటమిపాలయ్యారు. షెడ్యూల్డు కులాల వర్గీకరణ ఈ కులాల మధ్య అనైక్యతను పెంపొందించి అగ్ర కులాలు పబ్బంగడపడానికి చేసినదే. దళితకులాలు ఇటీవలికాలంలో ఏకమవుతూ ఉండటం గమనించదగ్గ మరొక అంశం. అలనాటి 'మను' సూత్రాలు అమలు చేయడానికే "విద్యకాషాయీకరణను బ్రాహ్మణవర్గాలు ముందుకు తీసుకు వస్తున్నాయి".

# హిందూ మతోన్మాదం

భారతదేశంపై దండెత్తివచ్చిన ఆర్యులనబడే హిందూవలసవాదులు కదనంతరకాలంలో "బ్రాహ్మణులు"గా అవతారమెత్తి తమ దోపిడీ తనాన్ని పదిల పర్చుకోవడానికి కుల వ్యవస్థను, అంటరాని తనాన్ని పదిలంగా వుంచి, సామాజిక వర్గ విభజనలో తాము మొదటి స్థానాన్ని సుస్థిర పరుచుకోవడానికి వీలుగా వేదాలను, ఋక్కులను, రామాయణ ఇతిహాసాలను సృష్టించుకున్నారు. భారతీయ సామాజిక నిర్మాణానికి వీటినే ప్రథమ ప్రమాణాలుగా ప్రచారం చేసారు. అంతకు ముందున్న వైభవోపేతమైన దళితుల (ద్రావిడుల) చరిత్రకు వక్ర భాష్యాలు పలికారు. ఇది ఈ నాటికి జరుగుతూ వున్న అంశం. తమ అధికార అంగబలాలతో సహదైవబలాన్ని జోడించి తమ ఉన్మాద చర్యలను కొనసాగిస్తూనే వున్నారు. ఈ బ్రాహ్మణ వర్గం వల్ల, వారు తలపెట్టిన నియమ నిబంధనల వల్ల భారత దేశ చరిత్ర, అభివృద్ధి కొన్ని వందల తరాలు వెనక్కి నెట్టబడింది. విజ్ఞానం వైపు ప్రజలు పురోగమించడం హిందూయిజానికి పూర్తి వ్యతిరేకం. ప్రజలు, పాలకులు అజ్ఞానులుగా ఉంటేనే తమకల్లబొల్లి వేదాలు, దేవుడి పేరుతో చేసే వారి దోపిడీ తనం చెల్లుబాటవుతాయి. మానవుడు ఎన్ని విజ్ఞాన విషయాలను కని పెట్టినా అది దేవుడి కార్యంగానే ప్రచారం చేసి, అది ఋక్కులలో ఇంతకు ముందే వుందని, భగవంతుడే ఈ ఘన కార్యాలకు మూలమని, అటువంటి భగవంతుడు బ్రాహ్మణుల చెప్పుచేతల్లోనే వున్నాడని, యజ్ఞాలు యాగాలు ద్వారా దేవుడిని సహితం మేము శాసించగలమని చెప్పుకునే హిందూ మతోన్మాదం గురించి చరిత్రలో ఎంతో విషయం దాగుంది. ఈ విషయాలను చర్చిస్తే హిందూయిజం యొక్క నిజ స్వరూపమేమిటో బయట పడుతుంది.

ప్రాచీన కాలంలో ఆర్యుల పేరుతో ఉన్న బ్రాహ్మణవాదం, మహోన్నతంగా వెలుగొందిన ద్రవిడ సంస్కృతిని కుక్కలు చింపిన విస్తరి చేసింది. ఆర్యుల అజ్ఞానానికి ద్రావిడుల విజ్ఞాన విపంచి పటాపంచలైపోయింది. ఆనాటి నుండి ఈ నాటి వరకు బ్రాహ్మణుల పేరుతో ఉన్న ఆర్యులు అనేక హింసా వాద చర్యలను ఉసిగొల్పుతూ, ప్రతిహింసకు ఒక్కస్మృతిని సృష్టిస్తూ వుంది. తమ ఉదర పోషనకు అలవాలమైన దేవుళ్ళలో, ఒక దేవుడికి ప్రజాల్లో ఆకర్షణ తగ్గినప్పుడల్లా మరొక కొత్త దేవుడిని సృష్టిస్తూనే

ప్రజలను నిలువునా దోచుకు తింటున్నారు. తిండికి, త్రాగుడికి, స్త్రీలాలనకు బ్రాహ్మణులు చేసిన అఘాయిత్యాలెన్నో. భగవంతుడి పేరుతో సదాచారం ముసుగులో దురాచారాన్ని సృష్టించిన ఘట్టాలెన్నో. హిందుత్వ ఫాసిజానికి ఎన్నో రాజ్యాలు, రాజవంశాలు నాశనమై చరిత్రగర్భాన పడిపోయినట్లు చారిత్రకాధారాల వల్ల తెలుస్తుంది.

"స్వామి ధర్మతీర్థ" తన హిందూ సామ్రాజ్యవాద చరిత్రలో హిందూ మతోన్మాదానికి సంబంధించి ఎన్నో సత్యాలన వెలికి తీసారు. వాటిలో మచ్చుకు కొన్ని సంఘటనల్ని పరిశీలిద్దాం.

రామాయణాన్ని ఎంతటి చారిత్రక సత్యాలతో రచించారో అంతకంటే ఎక్కువ అసత్యాలు, వక్రీకరణలతో దానిని పరిపుష్టం చేసారు. రామాయణాన్ని ఏ హిందువైనా మత గ్రంథంగా స్వీకరించడానికి సిగ్గుపడాల్సిందిపోయి, పవిత్ర గ్రంథంగా దానిని ఆదరించారు. రామాయణంలోని రావణ పాత్ర అనార్యుల యొక్క నైతిక స్థాయికి, నాగరికతకు తిరుగులేని ఉదాహరణ.

## రామాయణ కథానాయకుడు రావణుడే

రావణుని రాజధానీ నగరమైన లంకానగరం వర్ణనను రామాయణంలో చూడవచ్చు. అద్భుతమైన కోటలు, రాజప్రసాదాలు, నిఘా బురుజులు, ఆకాశహర్మ్యాలు, సంపదలతో తులతూగే ప్రజలు, రాజసభలో చర్చోపచర్చలు, యుద్ధం వస్తే జరిగే నష్టాలు, లాభాలు చర్చించడం ఇప్పటి మన శాసనసభలు అసూయపడే విధంగా వుంది. రావణుడు, అతని కుమారుడు ఇంద్రజిత్తు చేసిన మానవాతీతమైన యుద్ధ విన్యాసాలు అబ్బురపరుస్తాయి. మహాభారతంలో ఘర్షించిన రెండు ఆర్యవర్గాల సంస్కృతి కంటే రావణా సంస్కృతి ఎంతో ఉన్నతమైనదిగా చూపించడానికి రామాయణమే ఉదాహరణగా నిలుస్తుంది.

సీతను ఎత్తుకొచ్చిన రావణుడు ఆమెపట్ల ఎంతో గౌరవంగా వ్యవహరించాడు. ఆ అందమైన రాకుమారికి రావణ రాజ్యం వెంట్రుకవాసి అపదైనా తలపెట్టలేదు. తన హోదాకు తగిన విధంగా గౌరవ మర్యాదలను ఆమె పొందినది. స్త్రీల పట్ల రావణుడు

వ్యవహరించిన ఉదాత్తమైన తీరు రామాయణంలోనే వుంది. ఆర్యులు గొప్పగా చెప్పుకునే మహాభారతం స్త్రీల పట్ల ఎంత అమర్యాదగా వ్యవహరించినదో "ద్రౌపదీ వస్త్రాపహరణ దృశ్యమే" చెబుతుంది. ఒక ఆర్యరాజు ద్రౌపదిని అర్యకుమారులు, పెద్దలు, ఆమె భర్తలు కొలువున్న నిండు సభలో మొరటు హస్తాలతో రాక్షసంగా ఈడ్చుకు వచ్చి ఆమెను వివస్త్రను చేసి తన నగ్నమైన తొడపై కూర్చుండబెట్టుకుంటాడు.

ఇక్కడ స్త్రీలపట్ల మర్యాదగా ప్రవర్తించిన అనార్య(దళిత) రాజైన రావణుని రాక్షసుడుగా వర్ణించి, రాక్షసుడుగా ప్రవర్తించిన ఆర్యరాజులును ప్రభువులుగా హైందవ బ్రాహ్మణులు ప్రచారం చేసారు. ఇందులో దళితులపై బ్రాహ్మణులకున్న కక్ష సాధింపు తేటతెల్లమవుతుంది.

చోటా నాగపూర్‌లో (నాగులు నివశించిన ప్రదేశం) గదబులు అనే అనార్యతెగలవారు తాము రావణ వంశీయులమని చెప్పుకుంటారు. వీరిస్త్రీలు రావణుని శ్లాఘిస్తూ పాటలు పాడుతూ నృత్యం చేస్తారు. ఈ ప్రాంతంలో సిడం అనే సాంప్రదాయం వుంది. సిడం అంటే మేఘనాథ్ అని అర్థం. మేఘనాథుడు అంటే రావణుడి కొడుకైన ఇంద్రజిత్తు బిరుదు. ఈ మేఘనాథుడు వైద్యనాథ్(డు)గా మారి, ఆ ప్రాంతంలో శివుడుగా మారి పూజలందుకుంటున్నాడు. ఇది మరింత పరిశోధించాల్సిన విషయం.

## విదేశీ దండయాత్రికులకు బ్రాహ్మణుల ఆహ్వానము

ఒక రాజుగాని, రాజవంశంగాని బౌద్ధాన్ని ఆదరిస్తే బ్రాహ్మణులు ఒక దండయాత్రనో, ఒక తిరుగుబాటునో నిర్వహించేవారు. బ్రాహ్మణవాదం ఒక రాజును తొలగించి వారికి అనుకూలమైన కొత్త రాజవంశాన్ని సింహాసనాన్ని అధిష్టింపచేసేది. ఈ కొత్త రాజులు కొంతకాలానికి బౌద్ధంలోని ఔన్నత్యాన్ని చూసి మంత్ర ముగ్ధులై ప్రజల మార్గమైన బౌద్ధాన్ని అవలంబించేవారు. మళ్ళీ వారికి వ్యతిరేకంగా దాడి జరిపి రాజును పదవీచ్యుతుడిని చేసేవారు. బ్రాహ్మణ సూత్రాలకు వ్యతిరేకంగా పనిచేసే రాజును సయితం హతమార్చడానికి బ్రాహ్మణులు వెనుదీసేవారుకాదు. దేశంలో బ్రాహ్మణ వాదాన్ని

అమలు చేయడానికి బ్రాహ్మణులు తరచూ స్వదేశీ తిరుగుబాటుదారులను, విదేశీ దండయాత్రికులను ఆహ్వానించి, వినియోగించి మిగిలిన ప్రజలందరిని హింసకు గురి చేసేవారు. ఈ విద్రోహాలకు, కుట్రలకు, హింసలకు పురాణాలు సమర్థించినట్లు వ్రాసుకున్నారు. ఈ క్రమంలో కొన్ని సంఘటనలను పరిశీలిద్దాం.

చంద్రగుప్త మౌర్యుడు మగధకు చారిత్రకంగా మొదటి చక్రవర్తి. ఆయన కౌటిల్యుడనే తెలివైన బ్రాహ్మణుడు సహాయంతో రాజ్యానికి వచ్చాడు. మగధ సామ్రాజ్యం బౌద్ధానికి ఆయువుపట్టుకావడంతో చాణుక్యుడు, చంద్రగుప్తుడు మగధరాజుని సంహరించడంద్వారా బ్రాహ్మణులు విజయం సాధించారు. ఈ మగధ సామ్రాజ్య పతనానికి అలెగ్జాండర్‌ని దండెత్తవలసిందిగా (అంచి అనే) బ్రాహ్మణులు కోరారు. తరువాత మౌర్య సామ్రాజ్య స్థాపన జరిగింది. ఈ సామ్రాజ్యంలో కూడా బౌద్ధం మహోన్నతంగా వెలుగొందడంతో పుష్యమిత్రుడితో తిరుగుబాటు చేయించి చివరి మౌర్యచక్రవర్తిని సంహరించారు. పుష్యమిత్రుడి సహకారంతో కూడా సంతృప్తి చెందని బ్రాహ్మణులు మగద సింహాసనంపై బ్రాహ్మణపాలకుడినే నిలబెట్టాలని ప్రయత్నించారు. కాని మగధలో ఓటమి పాలైన బ్రాహ్మణులు తురుష్కులైనకుషాణరాజులను ఆహ్వానించి వేమ రాజుగా కొత్త సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసారు. తరువాత కనిష్కుడు బ్రాహ్మణ వాదంలోనే వుంటూ చివరకు బౌద్ధాన్ని స్వీకరించాడు. బౌద్ధభిక్షువుల సమావేశాన్ని ఏర్పాటు చేసాడు. బుద్ధుని బోధనలను గ్రంధస్త చేసినదీయనే. అయితే ఈ కనిష్కుడుని కూడా బ్రాహ్మణులు చంపారు. ఆ తరువాత జనప్రియుడినికూడ చంపామని బ్రాహ్మణ పండితుడైన దత్తు తెలిపాడు.

మగధ, మౌర్య సామ్రాజ్యాలను నిర్మించినది మాల-మాదిగలే. ఆ కాలంలో వీరిమధ్య విభజనరేఖలేదు. మగధనేడు బీహారులోని పాట్నాగయ జిల్లాల ప్రాంతం. మగధ యొక్క రాజధాని "రాజగృహ". దీనియందే అజాతశత్రువు అనే నాగవంశరాజు మొదటి బౌద్ధ సంగీతిని జరిపాడు. బీహార్ బుద్ధ విహార కేంద్రంగా వర్ధిల్లినది. అందుకే దీనికి బీహార్‌గా పేరు వచ్చినది. బొనిగల రామారావుగారు వ్రాసిన మాల-మాదిగల ప్రాచీనచరిత్రలో ఈ విషయాన్ని విపులంగా చర్చించారు. గమనించ కోరతాను.

దక్షిణాదిన బౌద్ధరాజులను రాజపుత్ర వంశీయులైన చాళుక్యులు ఓడించారు. వీరు బ్రాహ్మణ వాదులు. చాళుక్యులలో ఒకటవ పులకేసి అమరావతిలోని బౌద్ధారామాన్ని నాశనం చేసి ఆ ప్రాంతంలో శివుని భయానకమైన "కపిలేశ్వరుడి"రూపంలో ప్రతిష్టించారు.

గుప్త రాజుల కాలంలో బ్రాహ్మణులు తమ ఆధిక్యతను, పలుకబడిన సుస్థాపితం చేసుకున్నారు. ఈ కాలంలోనే బౌద్ధ ప్రాధాన్యతను తగ్గించారు. కుల వ్యవస్థను ఉక్కు పునాదులతో పటిష్టపరిచి తద్వారా మరింత క్రూరమైన హిందూ మతంగా అవతరించినది ఈ కాలంలోనే. గుప్తుల కాలాన్ని బ్రాహ్మణులు(తమకు) స్వర్ణయుగంగా చెప్పుకున్నారు. (హైందవ విషనాగు వీరికాలంలోనే పడగ విప్పింది. అది స్వర్ణయుగం?! నా తరువాత రచన "గుప్తుల కాలం స్వర్ణయుగమా?" వెలువడనుంది. చదవండి).

అయితే గుప్తరాజులో ఒకరైన హర్షవర్ధనుడు బౌద్ధమతావలంభకుడు ఇతను ప్రతి అయిదేళ్ళకొకసారి తన సర్వస్వాన్ని ప్రజలకు దానం చేసే ఉదాత్తమూర్తి. చైనా యాత్రికుడు హుయాన్‌త్సాంగ్ ఈ దేశాన్ని సందర్శించినపుడు వేలాది మంది బౌద్ధభిక్షువులతో సమావేశం జరిగిందని, రాజులకు, ప్రజలకు బౌద్ధంపట్ల ఉన్న ప్రేమకు బ్రాహ్మణులు కపటధారులై రాజును, బౌద్ధ భిక్షువులను, ప్రజలను చంపే ఉద్దేశ్యంతో సమావేశ మందిరాన్ని తగులబెట్టారని చరిత్ర చెబుతున్న విషయం. ఈ కుట్రలో పాల్గొన్న ఆనాటి 500 మంది బ్రాహ్మణులను రాజబ్రాహ్మణులను రాజబహిష్కృతులను చేసారు.

## బౌద్ధాన్ని బ్రాహ్మణులు నాశనం చేసారు

ఆర్యవంశీయుల లక్షణాల్లో ప్రధానమైనది- తమ ఆధిపత్యానికి, వారి దోపిడీ తనానికి, వారి నిరయుశత్వానికి అడ్డు వచ్చేదేదైనా, అది ఎంతటి చారిత్రాత్మకమైనదైనా దానిని నాశనం చేయడమే వారి నైజం. ఇది సింధూ నాగరికతా విధ్వంసం నుండి కూడా ఋజువు అవుతున్న సత్యం. నేటికి ఈ నైజం వారికి పోలేదు (బాబ్రీ మసీదును కూల్చినది బ్రాహ్మణులే కదా! ఇంకా వారి దృష్టిలో కూల్చివేతకు అనేక మసీదులు, బౌద్ధారామాలు సిద్ధంగా ఉన్నాయట. ఆఫ్ఘనిస్తాన్ చారిత్రాత్మక బుద్ధ విగ్రహాలను కూల్చుతున్నపుడు బ్రాహ్మణిజం నోరు విప్పలేదు).

అదే విధంగా భారతీయుల జీవితాల్లో మమేకమై ఎంతో ఉత్కృష్టమైన సామాజిక విప్లవాన్ని తీసుకువచ్చిన బౌద్ధాన్ని హైందవం నాశనం చేసింది. మాతృదేశంలో దానిని తరిమివేసింది. బౌద్ధాన్ని హిందూయిజం ఎందుకు నాశనం చేసింది? అనే ప్రశ్న ఇక్కడ ఉదయిస్తుంది. బౌద్ధం మానవుల మధ్య సహృద్భావాన్ని పెంచింది. జంతుబలులను గర్హించినది. మనుషుల మధ్య నీతి నియమాలను, సత్యవాక్కును, మానవహక్కులను ఆవిష్కరించినది. పర, ఇహలోకాలను అసత్యమని చాటింది. బౌద్ధ సూత్రాలను కాలానుగుణంగా మార్చుకోవచ్చునని బోధించినది. బౌద్ధనియమాలు సామాన్య ప్రజలనుండి చక్రవర్తుల వరకు ఆమోద యోగ్యమైనది. కాబట్టే బౌద్ధం దిగ్విజయంగా కొనసాగింది. దీనికి పూర్తి వ్యతిరేకమైన హిందూయిజం అక్కసు పెంచుకుని, బౌద్ధ వినాశనానికి కలిసివచ్చే ఏ చిన్న అవకాశాన్ని కూడ హైందవం వదులు కోలేదు.

మహాభారతంలో భీష్ముడు యుధిష్ఠరుడితో బ్రాహ్మణుల శక్తిని గూర్చి చెబుతూ, బ్రాహ్మణులకు ఆగ్రహం వస్తే దేశం నాశనమవుతందనీ, దేవుళ్ళని దేవుళ్ళు కాకుండా చేయగలరనీ చెబుతాడు. దీన్నిబట్టి బ్రాహ్మణులు ఎంతటి చెడు చేయడానికైనా వెనుకాడరనేది అర్థం. ఇంతటి శక్తి కలిగిన బ్రాహ్మణులు బౌద్ధం కారణంగా తమ పునాదులు కదులుతుంటే వారు మిన్న కుండలేదు. విధ్వంశాన్ని సృష్టించారు. ప్రజల జీవితాలలో ఉన్నత ఆశయాల నుండి బౌద్ధం పుడితే, ప్రజల బలహీనతల నుండి బ్రాహ్మణవాదం పుట్టుకొచ్చింది. బౌద్ధం జన సామాన్యంలో అల్లుకు పోతుంటే, మరోవైపు బ్రాహ్మణం వాదం రామాయణ, మహాభారతాలకు కట్టు కథలు జోడించి బౌద్ధాన్ని అపకీర్తిపాలు చేయబూనారు. ఉదాహరణకు బుద్ధుడు దొంగఅనీ, తథాగతుడు నాస్తికుడని, శ్రీరాముడు బుద్ధుని తిట్టినట్లుగాను వ్రాసారు. బౌద్ధాన్ని వక్రీకరించి శకులు, అరబ్బులు, తురుష్కులు, రాజపుత్రులనే విదేశీయులలో బౌద్ధంపై దాడి చేయించారు.

## బ్రాహ్మణుల శాంతి ప్రియత్వం

బ్రాహ్మణుల శాంతి ప్రియత్వంనకు అర్థమేమిటో పరిశీలించండి. ఆర్యుల యుద్ధోన్మాదానికి వారికి ఊడిగం చేసే రాజులకు ఇచ్చిన బిరుదులే ఇందుకు సాక్ష్యం.

దక్షిణాదిన బౌద్ధరాజులను రాజపుత్ర వంశీకులైన చాళుక్యులు ఓడించారు. వీరు బ్రాహ్మణ వాదులు. చాళుక్యులలో ఒకటవ పులకేసి అమరావతిలోని బౌద్ధారామాన్ని నాశనం చేసి ఆ ప్రాంతంలో శివుని భయానకమైన "కపిలేశ్వరుడి"రూపంలో ప్రతిష్టించారు.

గుప్త రాజుల కాలంలో బ్రాహ్మణులు తమ ఆధిక్యతను, పలుకబడిన సుస్థాపితం చేసుకున్నారు. ఈ కాలంలోనే బౌద్ధ ప్రాధాన్యతను తగ్గించారు. కుల వ్యవస్థను ఉక్కు పునాదులతో పటిష్టపరిచి తద్వారా మరింత క్రూరమైన హిందూ మతంగా అవతరించినది ఈ కాలంలోనే. గుప్తుల కాలాన్ని బ్రాహ్మణులు(తమకు) స్వర్ణయుగంగా చెప్పుకున్నారు. (హైందవ విషనాగు వీరికాలంలోనే పడగ విప్పింది. అది స్వర్ణయుగం?! నా తరువాత రచన "గుప్తుల కాలం స్వర్ణయుగమా?" వెలువడనుంది. చదవండి).

అయితే గుప్తరాజులో ఒకరైన హర్షవర్ధనుడు బౌద్ధమతావలంభకుడు. ఇతను ప్రతి అయిదేళ్ళకొకసారి తన సర్వస్వాన్ని ప్రజలకు దానం చేసే ఉదాత్తమూర్తి. చైనా యాత్రికుడు హుయాన్‌త్సాంగ్ ఈ దేశాన్ని సందర్శించినపుడు వేలాది మంది బౌద్ధభిక్షువులతో సమావేశం జరిగిందని, రాజులకు, ప్రజలకు బౌద్ధంపట్ల ఉన్న ప్రేమకు బ్రాహ్మణులు కపటధారులై రాజును, బౌద్ధ బిక్షువులను, ప్రజలను చంపే ఉద్ధేశ్యంతో సమావేశ మందిరాన్ని తగులబెట్టారని చరిత్ర చెబుతున్న విషయం. ఈ కుట్రలో పాల్గొన్న ఆనాటి 500 మంది బ్రాహ్మణులను రాజబ్రాహ్మణులను రాజబహిష్కృతులను చేసారు.

## బౌద్ధాన్ని బ్రాహ్మణులు నాశనం చేసారు

ఆర్యవంశీయుల లక్షణాల్లో ప్రధానమైనది- తమ ఆధిపత్యానికి, వారి దోపిడీ తనానికి, వారి నిరంకుశత్వానికి అడ్డు వచ్చేదేదైనా, అది ఎంతటి చారిత్రాత్మకమైనదైనా దానిని నాశనం చేయడమే వారి నైజం. ఇది సింధూ నాగరికతా విధ్వంసం నుండి కూడా ఋజువు అవుతున్న సత్యం. నేటికి ఈ నైజం వారికి పోలేదు (బాబ్రీ మసీదును కూల్చినది బ్రాహ్మణులే కదా! ఇంకా వారి దృష్టిలో కూల్చివేతకు అనేక మసీదులు, బౌద్ధారామాలు సిద్ధంగా ఉన్నాయట. ఆఫ్ఘనిస్తాన్ చారిత్రాత్మక బుద్ధ విగ్రహాలను కూల్చుతున్నపుడు బ్రాహ్మణిజం నోరు విప్పలేదు).

అదే విధంగా భారతీయుల జీవితాల్లో మమేకమై ఎంతో ఉత్కృష్టమైన సామాజిక విప్లవాన్ని తీసుకువచ్చిన బౌద్ధాన్ని హైందవం నాశనం చేసింది. మాతృదేశంలో దానిని తరిమివేసింది. బౌద్ధాన్ని హిందూయిజం ఎందుకు నాశనం చేసింది? అనే ప్రశ్న ఇక్కడ ఉదయిస్తుంది. బౌద్ధం మానవుల మధ్య సహృద్భావాన్ని పెంచింది. జంతుబలులను గర్హించినది. మనుషుల మధ్య నీతి నియమాలను, సత్యవాక్కును, మానవహక్కులను ఆవిష్కరించినది. పర, ఇహలోకాలను అసత్యమని చాటింది. బౌద్ధ సూత్రాలను కాలానుగుణంగా మార్చుకోవచ్చునని బోధించినది. బౌద్ధనియమాలు సామాన్య ప్రజలనుండి చక్రవర్తుల వరకు ఆమోద యోగ్యమైనది. కాబట్టే బౌద్ధం దిగ్విజయంగా కొనసాగింది. దీనికి పూర్తి వ్యతిరేకమైన హిందూయిజం అక్కసు పెంచుకుని, బౌద్ధ వినాశనానికి కలిసివచ్చే ఏ చిన్న అవకాశాన్ని కూడ హైందవం వదులు కోలేదు.

మహాభారతంలో భీష్ముడు యదుష్టరుడితో బ్రాహ్మణుల శక్తిని గూర్చి చెబుతూ, బ్రాహ్మణులకు ఆగ్రహం వస్తే దేశం నాశనమవుతందనీ, దేవుళ్ళని దేవుళ్ళు కాకుండా చేయగలరనీ చెబుతాడు. దీన్నిబట్టి బ్రాహ్మణులు ఎంతటి చెడు చేయడానికైనా వెనుకాడరనేది అర్థం. ఇంతటి శక్తి కలిగిన బ్రాహ్మణులు బౌద్ధం కారణంగా తమ పునాదులు కదులుతుంటే వారు మిన్నకుండలేదు. విధ్వంశాన్ని సృష్టించారు. ప్రజల జీవితాలలో ఉన్నత ఆశయాల నుండి బౌద్ధం పుడితే, ప్రజల బలహీనతల నుండి బ్రాహ్మణవాదం పుట్టుకొచ్చింది. బౌద్ధం జన సామాన్యంలో అల్లుకు పోతుంటే, మరోవైపు బ్రాహ్మణం వాదం రామాయణ, మహాభారతాలకు కట్టు కథలు జోడించి బౌద్ధాన్ని అపకీర్తిపాలు చేయబూనారు. ఉదాహరణకు బుద్ధుడు దొంగఅనీ, తథాగతుడు నాస్తికుడని, శ్రీరాముడు బుద్ధుని తిట్టినట్లుగాను వ్రాసారు. బౌద్ధాన్ని వక్రీకరించి శకులు, అరబ్బులు, తురుష్కులు, రాజపుత్రులనే విదేశీయులలో బౌద్ధంపై దాడి చేయించారు.

## బ్రాహ్మణుల శాంతి ప్రియత్వం

బ్రాహ్మణుల శాంతి ప్రియత్వంనకు అర్థమేమిటో పరిశీలించండి. ఆర్యుల యుద్ధోన్మాదానికి వారికి ఊడిగం చేసే రాజులకు ఇచ్చిన బిరుదులే ఇందుకు సాక్ష్యం.

విక్రమాదిత్య, భండనాదిత్య, ప్రగండ భైరవ అనేవి. "అసంతుష్టా ద్విజానష్టా, సంతుష్టా ఇవ పార్థివా" అనే కదా మన రాజనీతి యుద్ధాన్ని త్యజించి అహింసాధర్మాన్ని చేపట్టిన అశోకునికి హిందువులిచ్చిన బిరుదు దేవానాం ప్రియ. దేవుళ్ళకు ప్రియమైనవాడు అని కన్పిస్తున్నా బుద్ధిహీనుడు అనే అర్థాన్ని కల్పించారు. ఇదే హిందువుల శాంతి ప్రియత్వం. బ్రాహ్మణుల దృష్టిలో యుద్ధాలు, సంఘర్షణలు, ఉంటేనే శాంతి ప్రియత్వం అవి వుంటేనే వారి పబ్బం గడిచేది.

ప్రత్యక్ష హింసా విధానాల ద్వారా బౌద్ధమతాన్ని అణగ ద్రొక్కడానికి హైందవులు పూనుకొన్నారు. చంద్రగుప్త మౌర్యుడి తొలి భారత సామ్రాజ్యంలో కౌటిల్యుడు అనే బ్రాహ్మణుడు ప్రధానమంత్రి. అతను వ్రాసిన అర్థశాస్త్రం బౌద్ధ సిద్ధాంతాన్ని మరుగున పరచడానికి చేసిన తెలివైన ప్రయత్నం. ఇది చాలా గొప్ప గ్రంథమని బ్రాహ్మణులు ప్రచారం సాగించారు.

పుష్యమిత్రుడు బ్రాహ్మణుల సాయంతో రాజైన తరువాత బౌద్ధ ఆరామాలను దగ్ధంచేసి, భిక్షువులను సంహరించాడని బౌద్ధ సాహిత్యం పేర్కొన్నది. బౌద్ధాన్ని ఆరాధించిన రాజులు హత్యకు గురి చేయబడ్డారు. వాయువ్య ప్రాంతానికి దండెత్తి వచ్చిన హూణుల రాజు మిహిరాగులుడు బ్రాహ్మణుల ప్రాపకం కోసం తన రాజ్యంలో ఆరామాలను, భిక్షువులను పూర్తిగా నిర్మూలించమని ఆదేశించాడు. బౌద్ధవినాశనానికి, దానని ఆరాధించిన దళితులను, రాజులను నాశనం చేయడానికి హిందూ యిజం తన శక్తియుక్తులన్నిటినీ ధారబోసింది.

గుప్తుల కాలంలో హైందవ పునరుజ్జీవనం వెల్లి విరియడం సత్యం. గుప్తుల కాలం నాటి వైదిక మతం నేడు మనం ఎదుర్కొనే హిందూ మతంగా రూపాంతరం చెందినది. ఈ హిందూయిజానికి ఆయువులైన పురాణేతిహాసాలు కల్లబొల్లి గ్రంథాలు. ఇవి పరస్పర విరుద్ధ భావజాలంతో, నిర్దుష్టతా లోపంతో ఉన్నాయని, స్పష్టమైన ఆలోచనకు, విచక్షణాయుత నిర్ణయ సామర్థ్యానికి ఇవి పనికిరావని ప్రొ॥ ఆర్.సతియనాథ్ అయ్యర్ వంటి సనాతన చరిత్రకారులే అభిప్రాయపడ్డారు.

నవ్య హిందూ మతానికి ప్రామాణికంగా కీర్తించబడే మనుస్మృతి గుప్తులకాలంలోనే క్రోడీకరించబడినది. మనుస్మృతి కుల వ్యవస్థను, సామాజిక రుగ్మతలను పెంచి పోషించింది. విదేశీ వ్యవహారాలను నిషేధించడంతో భారతదేశం చాలా కాలం ఒంటరిగానే వుండి పోయింది.

## బౌద్ధఆరామాలపై హిందూ దేవాలయాలు

బౌద్ధ ధర్మం హిందూ మతంలో శాంతియుతంగా లీనమైపోయిందని, బుద్ధుడు విష్ణుమూర్తి అవతారంగా మారిపోయాడని హైందవులు విష ప్రచారం చేసారు. ఇది చాలా నికృష్టమైన ప్రచారం. హైందవుల దుష్ట సంస్కృతికిది పరమ నిదర్శనం. బౌద్ధం హిందూమతంలో లీనమైనప్పుడు బౌద్ధ భిక్షువులను సంహరించడమెందుకు? బౌద్ధ ఆరామాలను, విహారాలను కూలద్రోసి వాటిపై హిందూ దేవాలయాల నిర్మాణం ఎందుకు జరిపినట్టు? భారతీయ చరిత్రను హిందువులు అసాంతం వక్రీకరించారు. తమదే పై చేయిగా మలుచుకుని, దేవాలయాల్లో పరాన్న బుక్కులుగా జీవింపసాగారు. అమోఘమైన ఘన చరిత్ర కలిగిన బౌద్ధ విహారాలను, భిక్షువులను నాశనం చేసిన విధానం బి.హెచ్ తిరుపతి గారు తన "గౌతమ బుద్ధుడు-బౌద్ధ ధర్మ" అనే గ్రంథంలో వివరించారు.

పల్లవుల దేవాలయాలే భారతదేశంలో తొలి నిర్మాణాలని అభిప్రాయం వుండేది. కాని నాగార్జున కొండలో (శ్రీపర్వతం) జరిపిన తవ్వకాల వల్ల ఇక్ష్వాకుల కాలంలోనే ఇక్కడ దేవాలయ నిర్మాణం జరిగినట్లు తెలుస్తుంది. అంతర్జాతీయ స్థాయిలో బౌద్ధ ఉద్యమానికి వేదికైన శ్రీపర్వతంలో ఆలయాల నిర్మాణం ఎందుకు జరిగినట్లు? చైనా యాత్రికుడు హ్యూయన్‌త్సాంగ్ తన సి.యు.కె. అనే గ్రంథంలో నాగార్జునుని మరణానంతరం హిందువులకు బౌద్ధులకు తీవ్రమైన ఘర్షణ జరిగిందని, భిక్షువులను హింసించి శ్రీపర్వతాన్ని ఆక్రమించారని వ్రాసాడు. అంటే ఇక్ష్వాకుల కాలం నాటికే ఈ విధ్వంసం జరిగింది.

క్రీ.శ. 9వ శతాబ్దంలో బౌద్ధుల్ని దారుణంగా హింసించిన శంకరాచార్యుని కాలంలో కూడ నాగార్జున కొండవద్ద బౌద్ధులకు-హిందువులకు వైరం జరిగింది.

శంకరాచార్యుడు బౌద్ధ కట్టడాలను నాశనం చేయించి భిక్షువులను తరిమి వేశాడు. ఇక్ష్వాకరాజైన ఏహువాల శాంతమూలని కాలంలో హిందూ దేవాలయాల నిర్మాణం జరిగినట్లు ఉంది. బౌద్ధ కేంద్రమైన శ్రీపర్వతం శైవమత కేంద్రంగా మారిపోయింది. నాగార్జున కొండ త్రవ్వకాలలో బయల్పడిన బౌద్ధ శిలాఫలకాలు, స్తంభాలను బట్టి ఇది గొప్ప బౌద్ధ విహార క్షేత్రంగా వర్ధిల్లినదని తెలుస్తుంది.

అశోకుని మరణానంతరం ముఖ్యంగా కడపటి బౌద్ధ చక్రవర్తి అయిన బృహద్రదుని సంహరించి హిందూ సేనాని పుష్యమిత్రుడు రాజ్యాధికారానికి వచ్చినప్పటి నుండి బౌద్ధులపైన ప్రపంచ చరిత్రలో కనీవనీ ఎరుగని రీతిలో పాశవిక దాడి జరిగింది. పుష్యమిత్రుని ఆధ్వర్యంలో వేలాది బౌద్ధ భిక్షువులు సంహరించబడ్డారని, బౌద్ధ ఆరామాలను ధ్వంసం చేసారని, బౌద్ధ భిక్షువుల తలలు నరికి తెచ్చిన వారికి వందలాది బంగారు నాణేలను బహుకరించాడని, చివరకు భిక్షువులు విదేశాలకు పారిపోయారని టిబెట్ చరిత్రకారుడైన "తారానాథ్" తన మిళిందపన్హా, దివ్యాపనము గ్రంధాల ద్వారా తెలుస్తుంది. మౌర్యులు అనంతకాలంలో ప్రారంభమైన ఈ దాడి కొన్ని శతాబ్దాల పాటు కొనసాగింది.

తరువాత కాలంలో హిందువులు బౌద్ధులను హీనయాన పేర కించ పరిచారు. మహాయాన పేరుతో ఉపనిషత్తుల బాకాని ఊదారు. భిక్షువులతో మాట్లాడరాదని, భిక్ష పెట్టరాదని, తాకితే శుద్ధి స్నానమాచరించాలని, భిక్షువు ఎదురైతే అశుభశూచకంగా భావించాలని, హిందువులు కట్టడి చేసినట్లు 'శూద్రకుడు' రచించిన 'మృచ్ఛకటిక' అనే నాటకం ద్వారా తెలుస్తుంది. మనువు, వాత్సాయనుడు, యజ్ఞవల్క్యుడు మొదలైన హిందూ వాదులంతా భిక్షువులపై అనేక ఆంక్షలను విధించి, వేలాది భిక్షువులకు విషాహారం పెట్టినట్లు చారిత్రకాధారాలు ఋజువు చేస్తున్నాయి.

తరతరాలుగా నిరంతరం దేశవిదేశాలనుండి వచ్చే బౌద్ధ భిక్షువుల పాదధూళిచే పునీతమైన అమరావతీ బౌద్ధ కేంద్రం హైందవుల దాడి కారణంగా క్రీ.శ.7వ శతాబ్ధి నాటికి హైందవ కేంద్రంగా మారిపోయిందని హుయాన్‌త్సాంగ్ రచనలను బట్టి తెలుస్తుంది.

విష్ణుకుండిన ప్రోద్బలంతో ధ్వంసం చేయబడిన అమరావతీ బౌద్ధ స్థూపం 9వ శతాబ్దంలో చాళుక్యుల కాలంలో అమర లింగేశ్వరాలయంగా మారిపోయింది. నేడు పంచారామములు అని పిలువబడే అయిదు ప్రసిద్ధశైవక్షేత్రాలు బౌద్ధస్థూపాలపై నిర్మించబడినవే. ఈ శైవాలయాలు రెండతస్థులతో కూడా మొదటి అంతస్తు బౌద్ధ క్షేత్రం మూయబడి, రెండవ అంతస్థుపై శైవాలయ నిర్మాణం జరిగింది. 1980లో అమర లింగేశ్వర ఆలయ పునరుద్ధరణ సమయంలో బయల్పడిన బౌద్ధ శిల్పాలు, శాసనాలు, మొదలైన ఆధారాలను బట్టి ఈ శైవాలయాలు బౌద్ధ స్థూపాలపై నిర్మించబడ్డాయని పురావస్తు శాఖ తన రిపోర్టులో తెలియచేసింది.

సాధారణంగా శివాలయాల్లో శివలింగాలు పొట్టిగా వుంటాయి. కాని అమరలింగేశ్వరాలయంలో లింగం పొడవుగా పైన రంధ్రంతో వేలాడుతూ వుంటుంది. ఇది పాలరాయితో నిర్మించబడిన బౌద్ధస్థూపం యొక్క ఆయక స్థంభం లింగంగా మార్చబడినది. 18,19వ శతాబ్దాలలో అమరావతీ స్థూపం వద్ద తవ్వకాలు జరిపిన యూరోపియన్ పురావస్తు శాఖవారు బౌద్ధశిల్పాలు, ఫలకాలు, శాసనాలు గుర్తించారు. కాని వాటిని పరిశీలించేందుకు బ్రాహ్మణ పూజారులు అంగీకరించలేదు.

కరకు కత్తుల కెరటైన
కుత్తుకల నెత్తుటిచారలు మాయలేదు
బౌద్ధస్థూపాల తలలు తెగత్రెంచి
శివలింగాలుగా రంగరించిన
కుటిల హస్తాల కర్కశ కుటిల నీతియు చెరగలేదు
చరిత్రగర్భాన కొన ఊపిరితో
గిలగిలలాడుతున్న
సత్యగళాల నిగళాలు విప్పిచూస్తే
నేటి ఆంధ్రుల మత సంస్కృతికి
రుధిర దివ్వెలు పట్టిన పంచారామాలు
నాటి బౌద్ధక్షేత్రాల సజీవ సమాధులు

బౌద్ధధర్మాల సుమాలు గుబాళించిన
ఆరామ సీమలు
ప్రజా సంస్కృతిని ప్రదేపించు
శిధిల శిల్ప బౌద్ధ కళావేదికలు
అన్నట్టి సత్యవాగ్ఝరీ పరీవాహము
నిప్పులు చెరుగుకుంటూ పారదే.

....."కులం పునాదులు"లో కత్తిపద్మారావుగారు

## మధుర కృష్ణుని జన్మస్థలమా:

మధురను శ్రీకృష్ణుని జన్మస్థలంగా సనాతన బ్రాహ్మణులు గ్లోబల్ ప్రచారం చేస్తున్నారు. నిజానికి మధుర 20 బౌద్ధ ఆరామాలతో గొప్ప బౌద్ధ క్షేత్రంగా విలసిల్లింది. ప్రసిద్ధ పురావస్తు శాస్త్రజ్ఞుడు 'కన్నింగ్‌హామ్' తన తవ్వకాలలో గుప్తుల కాలంలో జర్మించబడ్డ దశావతారాల దేవాలయాన్ని బౌద్ధక్షేత్రంపై స్థూపాలను విహారాలను మార్చి కట్టారని కనుగొని వ్రాసాడు. క్రీ.శ. 637-117 మధ్యకాలంలో మధురలో బౌద్ధులపై జరిగిన తీవ్రమైన దాడి కారణంగా బౌద్ధం అచట అంతరించిపోయింది. మధురలోని కేశవరామ్ దేవాలయం బౌద్ధారామాన్ని ఆక్రమించి కట్టినదే. దేవాలయ ప్రాంగణంలో లభించిన ఒక శాసనాన్ని బట్టి ఒకప్పుడిచట యాన అనే విహార కేంద్రం, బౌద్ధస్థూపం ఉండేవని తెలుస్తుంది.

బీహార్ ఒకప్పుడు బౌద్ధ విహారాలతో శోభాయమానంగా వర్ధిల్లినది. గుప్తుల కాలంలో ఈ బౌద్ధారామాలు హిందూ దేవాలయాలుగా మారిపోయాయి. ఒరిస్సాలోని రత్నగిరివద్ద, గ్వాలియర్‌లోని ఇహాల్‌వద్ద, అజంతా, ఎల్లోరాలలోని కూడ ఇదే విధంగా బౌద్ధారామాలను హిందువులు ఆక్రమించినారు. అజంతా, ఎల్లోరాలలో చాళుక్యుల పాలన అంతరించాక బౌద్ధక్షేత్రాలను పొందడానికి భిక్షువులు స్థానికుల సహాయంతో పెద్దపోరాటం చేయవలసివచ్చింది.


## ఆంధ్రాలో బౌద్ధంపై హిందువుల ఉన్మాదం:

ఆంధ్ర దాని పరిసర ప్రాంతాల్లో స్వతంత్రంగా వర్ధిల్లిన బౌద్ధాన్ని కూడా హిందువులు విడిచిపెట్టకుండా తమ ఉన్మాద చర్యలను కొనసాగించారు. తూర్పు చాళుక్యుల కాలంలో బౌద్ధ బిక్షువులను రాజస్థానాలకు ఆహ్వానించి వారి ఆస్తును దోచుకున్నట్లు తెలుస్తుంది. కాకతీయుల కాలంలో బిక్షువులను హింసించినట్లు బసవపురాణం చెపుతుంది. కాకతీయుల గణపతి దేవుడు అనేక బౌద్ధారామాలను ధ్వంసమొందించాడు. ఆంధ్రాలో వీరశైవమతాన్ని స్థాపించిన మల్లిఖార్జున పండితాచార్యుడు చంధోలు వద్ద ఒక బౌద్ధ బిక్షువును చంపించాడు.


అనకాపల్లిలోని గంటుపల్లి లింగక్షేత్రాలు, చేజెర్లలోని కపోతేశ్వరాలయం, చేబ్రోలులోని భీమేశ్వరాలయం, మహబూబ్‌నగర్‌లోని అలంపూర్ దేవాలయాలు, కాంచీపురంలోని కైలాసనాథ దేవాలయం మొదలగునవి బౌద్ధక్షేత్రాలపైన నిర్మించినవే మహాబలిపురంలోని ఏకశిలారథాలు ప్రాచీన బౌద్ధవిహారాలను ఆధారం చేసుకుని నిర్మించబడ్డాయి. కాశ్మీర్‌లోని మార్తాండదేవాలయం, మైసూర్‌లోని శివునికి అంకితమిచ్చిన మంజునాథ దేవాలయం, గుజరాత్‌లోని విమలాలయం, నాగపట్నంలోని రంగనాథ దేవాలయం ఇవన్నీ బౌద్ధక్షేత్రాలపై నర్మించబడ్డవే.

ఈ విధంగా హిందూ ఫాసిజం భారతదేశమంతటా విస్తరించిన బౌద్ధాన్ని నాశనం చేసింది. దీనికి చరిత్రలో వారు ఎంతటి వక్రీకరణ ఇచ్చారో మనకు తెలుసు మరుగున పడిపోయిన ఈ వాస్తవిక చరిత్రను ప్రతీభారతీయుడు, ముఖ్యంగా ప్రతీదళితుడు తెలుసుకోవాలి. కుల వ్యవస్థ, అంటరానితనం, వర్గవైషమ్యాలు, చారిత్రక, సామాజిక హింసావాదం కలిగిన ఏ పరాయి మతాన్ని ఆత్మవిశ్వాసంగల ఏ భారతీయుడు అంగీకరించడు. ఎంతోమంది జ్ఞానులైన హిందువులకు కూడా ప్రచారమైన పురాణగాథలు తప్ప అసలు ఈ పురాతన హిందూ గ్రంథాల్లో ఏమున్నదీ ఎవరికీ తెలియదు. తెలిసినా దానికి వక్రభాష్యమే. అమలవుతున్న ఆచారాలను ఈ విద్యావంతులు ఏ మాత్రం

ప్రశించకుండా ఆచరిస్తునారు. హిందూ సంస్కృతి ఏ పునాదుల మీద నిర్మించబడినదో అదే పునాదులపై బౌద్ధం నిర్మాణం జరగాలి. బౌద్ధంతోనే భారతావనికి సంపూర్ణత్వం చేకూరుతుందనేది నిర్వివాదాంశం.




బౌద్ధ చైత్యాన్ని ఆక్రమించి నిర్మించిన శైవాలయం
క్రింద పాళీభాష సాక్ష్యం



రెండు అంతస్థులుగా గల శైవ క్షేత్రం.

క్రింది అంతస్థు బౌద్ధ క్షేత్రం. పైన హిందువుల ఆక్రమిత కట్టడం



సింధూ ప్రజలు పూజించిన వృషభం,

శివుడి వాహనమైన నందిగా మారిన దృశ్యం

# బౌద్ధం పునరుద్ధరణ

సర్వసమానత్వానికి, విశ్వమానవాళి సహోదరత్వానికి, కుల, వర్గ, వర్ణరహిత సమాజ నిర్మాణానికి బౌద్ధం పునాది వేసింది. మరియే ఇతర మతాల్లోను లేని విశిష్టత ఒక్క బౌద్ధ మతానికే సాధ్యం. బౌద్ధం భారతదేశమంతటా పరివ్యాప్తి చెందడమే కాదు దాని ప్రక్కదేశాలు కూడా బౌద్ధాన్ని ఆహ్వానించి వెలుగొందాయి. భారతదేశంలో ఏ ప్రాంతాన్ని వెలికితీసినా పురాతన బౌద్ధ అవశేషాలే బయల్పడుతుండటం దాని విస్తరణకి పరమ నిదర్శనం బౌద్ధ విశ్వ వ్యాప్తానికి కారణాలు అనేకం.

బౌద్ధం శూన్యం నుండి పట్టుతూ రాలేదు. ప్రజల మనోభావాల నుండి పుట్టినది. హైందవం బ్రాహ్మణుల ఉదరపోషణకు పుట్టినది. బౌద్ధం ప్రాయికంగా ఒక దర్శనం. సమస విజ్ఞాన అనుభవాల సమన్వయ ఫలితంగా పుట్టినది. సమకాలీన సమస్యలకు పరిష్కారంగా ఒక నూతన జీవిత విధానాన్ని బౌద్ధం ప్రతిపాదించింది. బౌద్ధం జ్ఞానవాహినికి ఉన్న అడ్డు కట్టలను త్రెంచి అందరి జ్ఞాన తృష్ణను తీర్చింది. ప్రజల ఉన్నత ఆశయాలనుండి పుట్టినది.

బౌద్ధం గూర్చి స్వామి ధర్మతీర్థ మాటల్లో - దేశం మొత్తం సర్వ మానవ సహోదరత్వాన్ని సాధించే ఆశయాల వెలుతురులో ప్రవర్ధమానంగా వర్ధిల్లుతుంటే, చక్రవర్తులు, సామాన్య ప్రజలు మహాభారత జాతి నిర్మాణంలో పరస్పరం సహకరించుకుంటుంటే, బౌద్ధం వెదజల్లిన ఆశయ కుసుమాలు శాస్త్ర, సాంకేతిక, వైజ్ఞానిక, సాహితీ రంగాలలో పరిమళాలను వెదజల్లుతుంటే, బౌద్ధం ప్రసాదించిన విముక్తితో జాతి జనం ప్రపంచానికి స్వేచ్ఛాగీతాలను అందిస్తుంటే, బుద్ధుడు జన్మించిన భూమిలో పరాయి బ్రాహ్మణ పూజారులు సామ్రాజ్యవాద సంకెళ్ళకు మెరుగులు దిద్దుకుంటూ దోపిడీని కొనసాగించేందుకు మనుస్మృతి, శుక్రనీతి పురాణేతిహాసాలు, విగ్రహాల దేవాలయాలు, పౌరోహిత్యపు క్రతువులను ఆయుధాలుగా మలుస్తున్నారు. మను శాస్త్రం కుల వ్యవస్థను పటిష్టపరిచి, అనైక్యతను ప్రోత్సహించినది. దీనివలనే దేశం దోపిడీదారుల హస్తగతమయ్యింది.

శాస్త్ర విజ్ఞానానికి బౌద్ధానికి అవినాభావ సంబంధం వుంది. హిందూయిజం ప్రోత్సహించే మేనరికపు వివాహాలు జాతి వికాశానికి ఆరోగ్య రీత్యా ప్రతిబంధకాలని శాస్త్రజ్ఞులు చెబుతున్న విషయం. బుద్ధుడు ఇటువంటి వివాహాలను తీవ్రంగా విమర్శించాడు. స్వర్గం, నరకం, ఇహలోకశ్శుత్రులు, శ్రాద్ధాలు, కర్మకాండలు వీటన్నింటికి బౌద్ధం వ్యతిరేకం అయితే వీటిని హైందవం సృష్టించి, సమాజంపై రుద్ది నమ్మబలికింది. కారణం ఇవన్నీ పూజారి వర్గ ఆర్థికావసరాలను తీర్చడం కోసమే. బ్రాహ్మణ మతంలో గల ఈ అనైతిక చర్యలను జైన, బౌద్ధాలు వ్యతిరేకించాయి. హిందూ ధార్మికాలు తర్కానికి, విశ్వసనీయతకు, శాస్త్రీయతకు నిలబడనివి. బుద్ధుని అష్టాంగమార్గాలు శాస్త్ర నిబద్ధతో కూడిన ఆచరణమార్గాలు.

బౌద్ధ వికాసానికి బౌద్ధ స్థూపాలు, చైత్యాలు, విహారాలు, క్షేత్రాలు నిదర్శనంగా దర్శనమిస్తాయి. వీటన్నింటి నిర్మించినది సామాన్య ప్రజలే. వణిజులు, వృత్తిపనివారు, సమస్త ప్రజానీకం బౌద్ధం యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడ్డారు. 'విధికుడు' అనే చర్మకారుడు సకుటుంబంగా బౌద్ధస్థూపాన్ని దర్శించి పారితోషికాన్ని సమర్పించినట్లు అమరావతి స్థూపంలోని ఒక శాసనం ద్వారా తెలుస్తుంది. చెప్పులు కుట్టుకునే వ్యక్తి మత సంస్థకు దర్శించి పారితోషికాన్ని అర్పించడం బౌద్ధం పట్ల సాధారణ ప్రజానీకానికి వుండే ఆదరణ కనిపిస్తుంది. దేశ చరిత్రలో ఏ ఇతర కాలంలోను ప్రజలింతగా మత సంబంధ విషయాలలో పాలుపంచుకోవడం కనబడదు. బౌద్ధం పొందిన ప్రజాదరణకు, కలిగించిన చైతన్యానికి, చూపిన విశ్వసమభావత్వానికి 'విధుకుని' ఉదాహరణ ఒక్కటి చాలు.

బౌద్ధ సాహిత్యానికి, తాత్విక చింతనకు అన్ని స్థాయిలలోను స్త్రీ, పురుషులు దోహదం చేయడానికి కారణం బౌద్ధం యొక్క ఉదారతే దీనికి చక్కటి ఉదాహరణ. "ఉపాలి ఉదంతం" ఉపాలి వృత్తిరీత్యా మంగలి. అతని మార్గదర్శకత్వంలో బుద్ధుని ఉపదేశాలు "వినయ"గా క్రోడీకరించబడినాయి. త్రిపీటకాలలో "వినయపీటిక" ప్రసిద్ధమైనవి.

అస్పృశ్య కులాలుగా భావించే ఒక చర్మకారుడు, ఒక మంగలి హిందూ దేవాలయాలకు విరాళాలు ఇవ్వడం బహుశా హిందూ చరిత్రలో భూతద్దం వేసి వెతికినా కనిపించదు.

## గురుకులాలు ఆర్యులవి - విశ్వవిద్యాలయాలు మావి

బ్రాహ్మణులు 'గురుకులాలు' స్థాపించారు. గురుకులం అంటే అధ్యాపకుని పరివారం. ఆరోజుల్లో అధ్యాపకులు బ్రాహ్మణులే కదా! వారికి మాత్రమే విద్యనభ్యసించడానికి ప్రత్యేకించబడినవి ఈ గురుకులాలు. మరి యే ఇతర కులానికి ఇందులో ప్రవేశం లేదు. బ్రాహ్మణ మతం విద్యా విషయంలో అనేక నిషేధాలు, నిబంధనలు విధించింది. ఒక కులానికే విద్య పరిమితం చేయడం వారి దమన నీతిని తెలియచేస్తుంది. ఈ నిబంధనలవల్ల ఎంతటి సృజనాత్మక మేధా సంపత్తి నమసిపోయిందో ఊహించడానికే కష్టం. గురుకులాలకు ధీటుగా బౌద్ధం 'విశ్వ విద్యాలయాలను' స్థాపించింది. విశ్వ మానవాళికి వ్యత్యాసాలు లేకుండా విద్య నందించే ఆలయాలివి. దీనినిబట్టి హైందవం ఒక వర్గ శ్రేయస్సునే కోరింది. బౌద్ధం విశ్వశ్రేయస్సును కోరింది.

## సతీసహగమనాన్ని, బాల్య వివాహాలను ప్రోత్సహించినది బ్రాహ్మణిజమే

మనుస్మృతి విషవుకోరలకు స్త్రీజాతి యావత్తు కొన్ని తరాలు బలి అయ్యిందనుటలో సందేహము లేదు. నేటి 'తాలీబీకరణ' వలె ఆనాడు 'మనువీకరణ' వల్ల స్త్రీజాతి అంధకారంలోనే మగ్గిపోయింది. సతీసహగమనం, బాల్యవివాహాలు మనువీకరణకు మంచి ఉదాహరణలు. స్త్రీల పట్ల పురుషహంకారానికి మచ్చు తునకలు. స్త్రీల హక్కులను, భావాలను, ఇతర వ్యామోహాలను పూర్తిగా హరించివేసిన మనుధర్మమే బ్రాహ్మణిజానికి పరమ ప్రమాణ గ్రంథం. ప్రాపంచిక జ్ఞాన వీచికలను చవిచూడని పసికందులకు వివాహాలు జరిపించడంలో, భర్త చనిపోయిన నవయవ్వన స్త్రీని భర్త చితిపై సజీవంగా తగులబెట్టడంలో ఆర్య విష సంస్కృతిని వర్ణించడానికి

బహుశా లిపి చాలదు. మనువు ఎందుకు ఈ రుగ్మతలను ప్రోత్సహించినట్టు? బహుశా వర్ణ సాంకర్య భయం కావచ్చు. లేదంటే ఈ అనాగరికాలను ఎందుకు ప్రోత్సహించారో బ్రాహ్మణులు సమాధానం చెప్పవలసి వుంది. ఈనాడు ఏ హిందూ స్త్రీ అయినా పురుషులతో సమానంగా అన్ని స్థాయిలలో అభివృద్ధి చెందారంటే దానికి కారణం అంబేద్కర్ 1951 ఫిబ్రవరి 5న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 'హిందూకోడ్‌బిల్లు' పుణ్యమే. నేడు స్త్రీలకు అన్ని రంగాలలోను రిజర్వేషన్స్ కల్పిస్తామని గొంతు చించుకుంటున్నా, ఆనాడు ఈ బిల్లును కూడా హిందూవాదులు (నెహ్రూ సహితం) అపహాస్యం చేయాలని చూసారు. పట్టువదలని విక్రమార్కుడిలా అంబేద్కర్ ఈ బిల్లును ఆమోదింపచేసి విజ్ఞాన సుగంధాల వైపు స్త్రీలను నడిపించాడు. అయితే ఏ బ్రాహ్మణ స్త్రీ అయినా అంబేద్కర్ అని నోట పలుకుతుందా?

## కళలకు ప్రేరణ బౌద్ధమే

శిల్పకళ, కుడ్య చిత్రాలు వంటి అనేక కళలకు బౌద్ధం ప్రేరణగా నిలిచింది. బౌద్ధ చక్రవర్తియైన అశోకుని కాలంలో ఈ కళలు దశదిశలా వ్యాపించాయి. నున్నగా జలతారువలె మెరుగుపెట్టబడిన ఏకశిలా స్తంభాలు, మహోన్నతమైన సాంచీ ధాన్యకటక స్థూపాలు, పశ్చిమభారతంలో అపూర్వము, అద్వితీయము అయిన శిలా చైత్యాలు, విహారాలు, బార్హాత్, అమరావతిలోని అందమైన శిల్పసంపద, అజంతా కుడ్య చిత్రాలు ఆనాటి బౌద్ధుల కళా హృదయానికి ప్రత్యక్ష సాక్ష్యాలు. విశేషమేమిటంటే బౌద్ధకళ ప్రాయకంగా ప్రజాకళ. అంటే సామాన్య ప్రజలే సృష్టించి, నిర్మించి పోషించారు.

బౌద్ధయుగం క్రీ.పూ. 300 నుండి క్రీ.శ. 700 వరకు దాదాపు 1000 సంవత్సరాలపాటు వెల్లివిరిసింది. ఈ కాలంలోనే సాహిత్యం, కళలు, విజ్ఞాన శాస్త్రం, వాస్తు, శిల్పకళ, విద్య, మతం, విదేశీ సంబంధాలు ఇలా అన్ని రంగాలలోను బౌద్ధం గణనీయమైన పాత్ర పోషించినది. భారతదేశం గర్వించదగ్గ అన్ని చారిత్రక అంశాలు బౌద్ధం సాధించినదే. కాని బౌద్ధం యొక్క జాతీయ వాదాన్ని బ్రాహ్మణ వాదం వ్యతిరేకించినది.

## బౌద్ధం జాతీయ మతం

బుద్ధుడు భారతదేశంలో శాక్య రాజవంశంలో క్రీ.పూ. 566లో జన్మించి బౌద్ధాన్ని స్థాపించాడు. దేశ వికాశానికి మహత్తరమైన విజ్ఞాన కుసుమాలను అందించిన మతం బౌద్ధం. బుద్ధుడు భారతీయుడు. అందుకే ఇది జాతీయ మతం. బుద్ధుడు బోధించిన జ్ఞానాన్ని ధర్మచక్ర ప్రవర్తనం. బుద్ధుడు ప్రవచించిన సూత్రం 'కార్యాకారణ' వాదం. మనుషుల మధ్య సుహృద్భావాన్ని, సోదరత్వాన్ని, శాంతిని నెలకొల్పి అన్ని రంగాలలోను బౌద్ధం విజయపతాకాన్ని ఎగురవేసింది. హిందూ మతం మనుషుల మధ్య అంతరాలను సృష్టిస్తే, బౌద్ధం సమానత్వాన్ని, సౌభ్రాతృత్వాన్ని అందించినది. హిందూమతం వలె బౌద్ధం ప్రజల నెత్తిన బలంగా రుద్ద బడినది కాదు. ప్రజలు దానిని హృదయపూర్వకంగా ఆదరించి పోషించినారు. భారతదేశ ఔన్నత్యం బౌద్ధంతోనే ముడిపడివుంది. ఈ దేశమూలవాసులైన దళితులంతా ఆదరించినది. కాబట్టే ఇది జాతీయ, అంతర్జాతీయ మతంగా ఇది వెలుగొందింది.

## అశోకుని కాలంలో బౌద్ధం

ప్రాచీన భారతదేశ చరిత్రను స్పష్టంగా రికార్డు చేసిన యుగాల్లో మౌర్యయుగం ప్రముఖమైనది. 15 అధికరణలుగా విభజితమైన కౌటిల్యుని అర్థశాస్త్రం, చంద్రగుప్తమౌర్యుడి ఆస్థానంలో రాయబారిగా పనిచేసిన మెగస్తనీస్ వ్రాసిన 'ఇండికా' అనే గ్రంథాలు మౌర్య సామ్రాజ్యం గూర్చి వివరిస్తున్నాయి. క్రీ.పూ. 1,2 శతాబ్దాలలో గ్రీకు రచయితలు స్ట్రాబో, డయొడోరస్, అర్రియస్, ప్లినీ వ్రాసిన గ్రంథాలు మౌర్య సామ్రాజ్యం గురించి, ఆ రాజ్యంలో బానిస వ్యవస్థ లేదని వివరిస్తున్నాయి. మౌర్యుల ఆవిర్భావం గురించి చరిత్రకారుల్లో ఏకాభిప్రాయం లేనప్పటికీ క్రీ.పూ. 321-297 కాలంలో చంద్రగుప్తుడు ధననందుని ఓడించి పాటలీపుత్రాన్ని ఆక్రమించుకున్నాడని చరిత్ర చెపుతుంది. మౌర్య సామ్రాజ్య స్థాపనకు పునాదులు వేసిన చంద్రగుప్త మౌర్యుడు విశాల భూభాగాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. గంగానదీ పరివాహక ప్రాంతం, మధ్యభారతంలోని చాలా భాగం, సింధూ ప్రాంతం, వాయువ్య భాగం మొదలైనవన్నీ ఇతడు తన ఆధీనంలోకి తెచ్చుకుని మహా సామ్రాజ్యమనదగిన మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు.

# మౌర్యవంశం దళితులదా?

మౌర్యుల వంశంపై భిన్న కథనాలు విన్పిస్తున్నాయి. పురాణాలు వీరిని శూద్రులుగా, దురాచారులుగా వర్ణించాయి (బౌద్ధాన్ని ఆదరించారని కాబోలు) ఐరోపాకు చెందిన సాంప్రదాయ రచయితలైన జస్టిస్ లాంటివారు చంద్రగుప్త మౌర్యుడు సామాన్య కుటుంబం నుండి వచ్చినవాడని చెబుతారు. జునాగడ్‌లోని రుద్రదామన శిలాశాసనం (క్రీ.పూ.150) ప్రకారం మౌర్యులది వైశ్యకులంగా పేర్కొంటున్నది. (ఆనాడు వ్యాపారం చేసేది దళితులైన మాలలని మనం గుర్తించాలి). బౌద్ధ గ్రంథాలు 9వంశథాపకాశిని) ప్రకారం మౌర్యులు (మోరియ) తెగ అనే నిమ్న కులానికి చెందిన వారని తెలుస్తుంది. ప్రఖ్యాత రచయిత శ్రీ బొనిగల రామారావుగారు తన 'మాల-మాదిగల ప్రాచీన చరిత్ర'లో వృషలుని కుమార్తె మురకు, మగధ సామ్రాజ్య వారసుడు 'సర్వార్థసిద్ధి'ల ముద్దుల సంతానమే అపర పరాక్రమ సంపన్నుడైన చంద్రగుప్త మౌర్యుడని తన పరిశోధనలో వెల్లడించారు.

పై వివరణలను బట్టి మౌర్య సామ్రాజ్యం దళిత రాజ్యమని నిర్ధారించుటలో అతిశయోక్తి లేదు. మరోవైపు బౌద్ధ గ్రంథాలు గౌతమ బుద్ధుని శాక్య వంశానికి, మౌర్య వంశానికి దగ్గర సంబంధాలున్నట్లు సూచిస్తున్నాయి. (బుద్ధుడూ దళితుడే ఆనాటి రాజవంశాలు దళితులవే కదా! ఇది పరిశోధించాల్సిన అంశం)

చంద్రగుప్త మౌర్యుడి మనుమడు బింబిసారుని కుమారుడు అయిన అశోకుడు క్రీ.పూ. 268లో పట్టాభిషక్తుడయ్యాడు. క్రీ.పూ. 260లో జరిగిన కళింగ యుద్ధానంతరం బౌద్ధాన్ని స్వీకరించినట్లు శాసనాల ద్వారా తెలుస్తుంది. అశోకుడు బౌద్ధాన్ని స్వీకరించడం ఒక చారిత్రాత్మక సంఘటన అయిందంటే అందుకు కారణం ఒక వ్యక్తి మతమార్పిడిగాక, సామాజిక నిర్మాణంలో మొత్తంగా వచ్చిన మార్పే.

అశోకుని కాలంలో పాటలీ పుత్రంలో క్రీ.పూ. 250లో మూడవ బౌద్ధ మహాసభను ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. అశోకుని పాలనా కాలంలో ప్రతి ప్రభుత్వ అధికారి విధులతో పాటు ధమ్మ(ధర్మ) ప్రచారం చేసేందుకు 'ధమ్మమహామాత్తలు' (ధర్మ సూత్రాలు) అనే కొత్త సేవను ప్రారంభించాడు.

సుదీర్ఘకాలంపాటు వర్ధిల్లిన బౌద్ధం హైందవుల కర్కశ కత్తులకు శిథిలావశేషాలుగా మారి తిరిగి అశోకుని కాలంలో బౌద్ధం పునరుద్ధరింపబడి దాని వైభవం పతాకస్థాయికి చేరుకుంది. జాతక కథలు, మౌర్యుల కాలంనాటి సాంఘిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ఈ విషయాన్ని తెలియచేస్తున్నాయి. మౌర్యుల బౌద్ధమత భావనలు 'దిగనికాయ'లో స్పష్టంగా వుంది. సిలోన్ వంశాను చరితల్లో 'దీపవంశ', 'మహావంశ' అనే చరితలు శ్రీలంకలో బౌద్ధాన్ని వ్యాపింపచేయడంలోను, టిబెట్‌లో 'దివ్యవదన' అనే గ్రంథంలోను బౌద్ధాన్ని వ్యాపింపచేయడంలోను అశోకుని పాత్రను వివరిస్తున్నాయి.

అశోకుడు చెక్కించిన శిలా, స్థంబ, గుహ శాసనాలు చాలావరకు బౌద్ధ ప్రచారం కొరకు, ప్రజలకు నీతి నియమాలు అందించడం కొరకు వేయించినవే. ఇవి ప్రజలకు అర్థంకాని సంస్కృతభాషలో కాక (ఆర్యగ్రంధాలు సంస్కృతంలో ప్రజలకు అర్థం కాకుండా వున్నాయి) ప్రజలకు అర్థమయ్యే ఆనాటి ప్రాకృత భాషలో బ్రాహ్మీలిపిలో చెక్కించడం జరిగింది. అశోకుడు శిలాశాసనాల్లో జంతుబలులను, వ్యయపూరిత, అర్థరహిత క్రతువులను నిషేదించాడు. పరమత భాషల పట్ల సమభావం, యుద్ధం ద్వారా కాకుండా ధమ్మ ద్వారా విజయం సాధించడం అనేవి శాసనాల్లో కన్పిస్తాయి. ప్రజలను బౌద్ధమతావలంబనం లో ఉత్సాహం చూపమని, అది ప్రగతికి దారితీస్తుందని ప్రవచించడం గమనార్హం. 'ఎర్రగుడి' శిలాశాసనం ధమ్మ ప్రచారం గూర్చి తెలియచేస్తుంది.

రుమిందై శిలాశాసనంలో శాక్యముని బుద్ధుడు జన్మించిన స్థలాన్ని అశోకుడు దర్శించి తన భక్తి ప్రవృత్తులు చాటుకున్నట్లు వుంది. బుద్ధభగవానుడు లుంబినీ వనంలో పుట్టాడు గనుక ఆ ప్రాంతాన్ని పన్నునుండి మినహాయించాడు.

కుషాణులలో గొప్పరాజైన కనిష్కుడు బౌద్ధమతాభిమాని. ఇతడు కుందవరం (కాశ్మీర్)లో బౌద్ధసంఘాన్ని సమావేశపరచి బౌద్ధధర్మంపై విభాషా శాస్త్రాలను రాగిఫలకాలపై చెక్కించి ఒక స్థూపంలో భద్రపరిచినట్లు బౌద్ధ వాఙ్మయం బట్టి తెలుస్తుంది. కనిష్కుని ఆస్థాన పండితుడైన అశ్వఘోషుడు బౌద్ధ సాహిత్యానికి తలమానికమైన 'బుద్ధచరిత్ర','సౌందరనందము' అనే కావ్యాలను, 'శారిపుత్రప్రకరణ' అనే నాటకాన్ని రచించాడు. నాగార్జునుడు కనిష్కుని ఆస్థానంవాడే.

# ఆంధ్రాలో బౌద్ధ వికాసం

భారతదేశమంతటా బౌద్ధవ్యాప్తికి ఎందరో చక్రవర్తులునుండి సామాన్య ప్రజల వరకు సహకరించారని అందుకే అది ప్రజల మతంగా వెలుగొందినదని తెలుసు. అయితే ఆంధ్రప్రాంతంలో ఏ చక్రవర్తి, ఏ పరిపాలకుడు సహాయం లేకుండానే సామాన్య ప్రజలతో బౌద్ధం వెల్లివిరియడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆంధ్రప్రాంతం ఆదినుండి అనార్య ప్రాంతంగానే పరిగణింపబడుతున్న విషయం చరిత్రకారులకు తెలిసిన విషయమే. అనార్యులే ఆదిలో చక్రవర్తులయ్యారని, మహామహా స్రామ్రాజ్యాలు నిర్మించారని, బౌద్ధాన్ని పోషించినది, వ్యాపింపచేసినది అనార్యులైన ద్రావిడ, నాగ వంశీయులైన దళితులేనని స్పష్టంగా తెలుస్తున్న విషయం. బౌద్ధ వికాసం పూర్తిస్థాయిలో జరిగినందునే ఆంధ్రా ప్రాంతాన్ని బౌద్ధ ఆరామ దేశం అంటారు.

విశ్వామిత్రుడు శపించి తరిమివేసిన 50మంది స్వసంతానంలో ఒక సంతానం ఆంధ్రులు అంటుంది ఐతరేయ బ్రాహ్మణం. ఆంధ్రులు కౌరవుల పక్షాన యుద్ధం చేసారని వారిని సహదేవుడు ఓడించాడని మహా భారతం చెపుతుంది (కౌరవుల వంశమైన కురువంశం దళితులదేనని చరిత్రకారుల అభిప్రాయం). ఆంధ్రులు చాలా శక్తివంతులని, వారికి 30 కోటలున్నాయని, లక్ష పదాతి సైన్యం, 2000 వాయు సైన్యం, 1000 గజ సైన్యం వున్నదని క్రీ.పూ. 4వ శతాబ్దిలో చంద్రగుప్తమౌర్యుని ఆస్థానానికి వచ్చిన మెగస్తనీస్ వ్రాసాడు.

కర్నూలు జిల్లా ఎర్రగుడిపాడులో దొరికిన 13వ అశోక శిలా శాసనం ఆంధ్రులు పూర్తిగా బౌద్ధమతావలంబకులని చెపుతుంది. ఆంధ్రదేశంలో కనిపించే అతి ప్రాచీన చారిత్రక అవశేషాలు అశోకుని కాలంలో నిర్మించిన బౌద్ధమతానికి సంబంధించినదే. శ్రీకాకుళంలో నిర్మించిన శాలిహుండాంను బుద్ధుడు దర్శించినట్లు చెపుతారు. బుద్ధగయ సమీపంలో అశోకుడు చెక్కించిన లోమశరుషి అనే గుహను పోలినవే కృష్ణాజిల్లాలోని గంటుపల్లి గుహ, భట్టిప్రోలు గుహ. వీటితో పాటు అమరావతి, నాగార్జునకొండ స్థూపాలలో బుద్ధుని అస్థిక వున్న బరిణెలు కనిపించాయి.

కర్నూలు జిల్లాలోని ఎర్ర గుడిలో ధర్మాన్ని పాటించవలసిందిగా ప్రజలకు ఉద్బోధిస్తున్న అశోకుని శిలా శాసనం వుంది. న్యాయపథాన నడుచుకోవలసిందిగా ప్రజలకు, ధనికులకు విజ్ఞప్తి చేస్తున్న మరో రెండు శాసనాలు రాజుల మందగిరిలో దొరికాయి. ఆంధ్రాలో ప్రాచీన బౌద్ధ క్షేత్రాలలో దొరికిన ఈ శాసనాలన్నీ బ్రాహ్మీలిపిలోనే వున్నాయి. ఆది-బౌద్ధ సాహిత్యంలో ఆంధ్రదేశపు బౌద్ధ భిక్షువుల ప్రస్తావనలు ఉన్నాయి. మహిష మండలానికి బౌద్ధమత ప్రచారం కోసం అశోకుడు పంపిన మహాదేవ భిక్షువు కృష్ణానదీముఖద్వారంలో ప్రజల కోరికపై కొంతకాలం ఆగాడని అక్కడినుండి పదివేలమంది బిక్షువులు వెంటరాగా సింహళం వెళ్ళాడని సింహళమహావంశ చెపుతుంది.

విజయవాడ సమీపంలోని గంటుపల్లిలోని శిధిల బౌద్ధాలయ సమీపంలో దొరికిన శాసనం భారవేలుని లేఖకుడైన చుల గోముడు అనే దళితుడు మండప నిర్మాణానికి విస్తారంగా ధనం ఇచ్చినట్లు చెపుతుంది. కుటుంబం, వర్తకులు, ఉద్యోగస్తులు, మొత్తం పట్టణమంతా లేదా ఒక పల్లె వాసమంతా ఓ స్తంభానికో, ఓ దూలానికో, ఒమెట్టుకోసమో విరాళాలిచ్చినట్లు తెలుస్తుంది. దీన్నిబట్టి బౌద్ధ ఆరామాలు భారీస్థాయిలో నిర్మాణం జరిగినట్లు అర్థం అవుతుంది.

మిగిలిన ప్రాంతాలవలె ఆంధ్రాలో కూడా బౌద్ధ అభివృద్ధికి సముద్ర వ్యాపారం ఎంతగానో తోడ్పడింది. నాగార్జున కొండ, రామతీర్థం, శంకరం, శాలిహుండం, కొడవలి, ఆరుగోలను, గంటుపల్లి, జగ్గయ్యపేట, రామిరెడ్డిపల్లి, అల్లూరు, బెజవాడ, గుడివాడ, ఘంటశాల, గరికిపాడు, గోలి, పెదమద్దూరు, చిన గంజాం, పెద గంజాం, కనుపర్తి, భట్టిప్రోలు, పెద్దాపురం, కొండాపురం, తెలంగాణా ప్రాంతం, తూర్పుగోదావరిలో ఆదుర్రు, రాజోలు, ద్రాక్షారామం, మాలపాడు, రంపచోడవరం, జగ్గంపేట మొదలైన ప్రాంతాలలో బౌద్ధ అవశేషాలు విస్తారంగా లభ్యం కావడాన్ని బట్టి ఈ ప్రాంతంలో బౌద్ధం ఏ స్థాయిలో వెలుగొందినదో ఊహించవచ్చు. మహబూబ్‌నగర్ జిల్లా - కర్ణాటక రాష్ట్ర సరిహద్దుల్లో గల అన్పూర్ గ్రామంలో అల్లావుద్దీన్ దర్గా ప్రహారీ గోడ ప్రక్కనే జరిగిన త్రవ్వకాల్లో ఇటీవల బయటపడ్డ అతి పెద్ద "నాగపంచలింగేశ్వరు"ని విగ్రహం నాగులు శివభక్తులైనట్లుగాను, నాగులకు బౌద్ధులకు గల సంబంధాన్ని వివరిస్తుంది. ఆ ప్రాంత

దళితులు ఈ విగ్రహం మాకు అప్పగించాలని పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారు. పురావస్తు శాఖ వారు మరింత పరిశోధిస్తే ఇచట బౌద్ధ ఆరామం కూడా బయటపడే అవకాశం ఉంది. శిధిల అవశేషాల్లో ఎన్నెన్ని దళిత సంస్కృతులు దాగి వున్నాయో!

## అంబేద్కర్-బౌద్ధం పునరుద్ధరణ

అశోకుని తరువాత శిధిల అవశేషాలుగా మారిపోయిన బౌద్ధం అంబేద్కర్ కాలంలో మొలకెత్తి దేశమంతటా బౌద్ధ కుసుమాలను వెదజల్లింది. నేను హిందువుగా పుట్టాను. అది నా చేతులలో లేదు. హిందువుగా మాత్రం చావనని అంబేద్కర్ శపథం చేసి బౌద్ధాన్ని స్వీకరించి అపరబుద్ధుడుగా నిలిచిన వైనం మనకు తెలిసినదే. కేవలం బౌద్ధ స్వీకరణ మాత్రమే కాదు. బౌద్ధావలంబనలో సాధ్యాసాధ్యాలను, మార్గ నిర్దేశక సూత్రాలను ఆయన సూచించారు. మతాన్ని మార్చుకొనుటలో కేవలం పేరు మార్పిడి మాత్రమే కాదు. బౌద్ధ స్వీకరణకు ఒక తంతు కార్యక్రమాన్ని నిర్ధేశించి, దీనివల్ల స్వీకరణలో దాని ప్రాముఖ్యత, దాని పవిత్రత ఏమిటో తెలియ చెప్పారు.

1. అంబేద్కర్ బౌద్ధాన్ని ఎందుకు స్వీకరించారు?
2. బౌద్ధమత స్వీకరణతో దళితుల ఉద్ధరణ ఎట్లా జరుగుతుంది?
3. అన్యమతావలంబన వల్ల దళితులకు జరిగే నష్టమేమిటి?

అనే ప్రశ్నలు తెలెత్తవచ్చు. అంబేద్కర్ లాంటి మేధావి బౌద్ధాన్ని స్వీకరించి తన ప్రజలకు బౌద్ధం ఒక మార్గ నిర్దేశకంగా సూచించడంలో ఏదో ఒక ప్రాముఖ్యతదాగే వుంటుంది. ఈ కోణంలో అంబేద్కర్ ఆలోచన విధానమేమిటో పరిశీలిద్దాం.

ప్రపంచ దేశాల చరిత్రలను ఒకసారి అవలోకిస్తే, ఏ దేశంలోనైనా మహా విప్లవాలు జరిగింది మతం కోసమే. ప్రతి మత విప్లవం వెనుక ఒక చారిత్రక సంఘటన దాగి వుంది. ప్రతి మత విప్లవానికి అనంతరం ప్రజలు సరికొత్త ఒరవడిని అలవర్చుకున్నారు. భారతదేశంలో కూడా ఇది జరిగింది. సింధూ నాగరికతా వైభవం

ఎలా సాగిందో మనం చూసాం. ఈ నాగరికత దేదీప్యమానంగా వెలుగొందే సమయంలో ఆర్యుల దాడి దాని రూపు రేఖల్ని మార్చివేసింది. ప్రజల్లో అంతవరకూ లేని అభద్రతా భావం ఏర్పడింది. హిందూమతం ఎన్నో అసత్యాలను సత్యాలుగా చూపించి, ప్రజలను భయభ్రాంతులను చేసింది. అంతవరకూ లేని సరికొత్త కుల వ్యవస్థను ఆర్యుల హిందూ మతం ప్రవేశపెట్టింది.

## దళితులు బౌద్ధాన్ని ఎందుకు స్వీకరించాలి?

ఇది సింధూ నాగరికతలో ఆర్యుల దాడి వల్ల వచ్చిన క్రూరమైన మార్పు. హిందూయిజం వర్ధిల్లినంత కాలం సమాజంలో సమానత్వం మచ్చుకైనా కనిపించదు. అసలు దానిని ఆశించడం అమావాస్య కారు చీకటిలో వెలుతురును వెదకడమే అవుతుంది. అశోకుని కాలంలో వచ్చిన మత విప్లవం వల్ల బౌద్ధాన్ని పున: ప్రతిష్టించి సమానత్వానికి, సౌభ్రాతృత్వానికి, స్వేచ్ఛకి రాచబాటలు వేసింది. సమాజం సరికొత్త పుంతలను తొక్కింది. అశోకుని అనంతరం మళ్ళీ హైందవం వజృంభించి పాత పద్ధతులనే మరింత కర్కశంగా అమలు జరిపింది. జరుపుతుంది. ఈ విషయాన్ని మనం గమనిస్తే బౌద్ధం అంతర్ధానమైనపుడల్లా దళిత వ్యతిరేకత అలుముకున్నది. అలాగే దళితులు ఓటమి పాలయినప్పుడల్లా బౌద్ధం అంతర్ధాన మవుతూ వస్తుంది. అంటే బౌయద్ధయిజానికి దళితయిజానికి మద్య ఉన్న అవినాభావ సంబంధం ఏమిటో జ్ఞానులు ఊహించవచ్చు. బౌద్ధంతోనే దళితుల ఉద్ధరణ ముడి పడి వుండటం చరిత్ర మనకు నేర్పుతున్న పాఠాలు. ఈ విషయాన్ని అంబేద్కర్ మరింతగా పరిశోధించి బౌద్ధాలన్ని స్వీకరించి తన ప్రజలను బౌద్ధంవైపు మళ్ళించాడు. అశోకుని కాలంలో కంటే భిన్నంగా, బౌద్ధం ఎలా వుండాలి, ఎలా వుండకూడదు అనే నిర్ధేశాలను సూచించి బౌద్ధం పునరుద్ధరణకు దారులు తెరిచారు. టిబెట్,చైనా,శ్రీలంక, భారతదేశం వంటి బౌద్ధ దేశాలలో బుద్ధుడితో సమానంగా అశోకుడు, అంబేద్కర్‌లను ఆదరించడానికి ఇదే కారణం.

## బౌద్ధమతావలంబన-దళితుల ఉద్ధరణ

నేడు దళితుల బౌద్ధమతాన్ని ఆహ్వానిండం వల్ల దళితుల ఉద్ధరణ ఎట్లా జరుగుతుందని ప్రశ్నించుకుంటే, ఏ హిందూ వ్యవస్థయితే దళితులను ఈ దుస్థితికి దిగజార్చిందో దానిని సమూలంగా విడిచిపెట్టాలి. దీనికి ప్రత్యామ్నాయంగా దళితులు ఏ మత కాలంలో దిగ్విజయంగా వెలుగొందారో ఆ మతాన్ని (బౌద్ధం) అవలంభించాలి. గౌతమ బుద్ధుడు దేవుడు లేని, అతీత శక్తులు లేని బౌద్ధమతాన్ని స్థాపించాడు. బౌద్ధం మానవ శక్తిని గుర్తించింది, సర్వ సమానత్వాన్ని బోధించినది. బౌద్ధం ఒక సామాజిక విప్లవం. అందుకే అంబేద్కర్ దళితులకు బౌద్ధాన్ని ప్రత్యామ్నాయంగా చూపి ఆ వైపు నడిపించారు. "నిమ్నజాతులు అనుభవిస్తున్న ప్రత్యేక సదుపాయాలు నేనెంతో శ్రమపడి ఆర్జించాను. నూతన మతావలంభన వల్ల ఆ హక్కులు వారు కోల్పోకుండా చేస్తానని" అంబేద్కర్ అన్నారు. (బౌద్ధమతావలంబన వల్ల దళితుల రిజర్వేషన్లు, ఇతర సదుపాయాలు కోల్పోకుండా 1990లో ఆనాటి దేశ ప్రధాని శ్రీ వి.పి.సింగ్ జారీ చేఉసిన జి.వో.కాపీని ఈ గ్రంధానికి చివర పేజీలో జతచేయడమైనది.)

## అన్యమతావలంబన దళితులకు తీవ్ర నష్టం

ఇతర మతాలను దళితులు స్వీకరించడం వారికి జరిగే నష్టమేమిటనేది ప్రశ్న? బౌద్ధం తప్ప మరి ఏ ఇతర మతం దళితులకు రక్షణ కల్పించలేదనేది వాస్తవం. దళితుల ఐక్యత, సమానత్వం బౌద్ధంతోనే ముడిపడి వున్నాయి. బౌద్ధం దళితులైన చక్రవర్తుల మతం. వరి ఆదరణలో నవ్యనూతనంగా రూపుదిద్దుకున్న మతం. దళిత జన బాహుళ్యం బౌద్ధంలోనే మమేకమైనది. బౌద్ధానికి దళితులకి ఈ విధమైన స్వేచ్ఛాపూరిత సంబంధాలుండగా, హిందూ మతాన్ని త్యజించే క్రమంలో క్రైస్తవానికి వెళ్ళడం, ఒక రోగాన్ని కాదని మరొక భయంకరమైన కొత్త రోగాన్ని తెచ్చుకోవడమే అవుతుంది. దళితులపై హైందవం మోపిన కుల వ్యవస్థను, అస్పృశ్యతను, ఇతర రుగ్మతలను క్రైస్తవం ప్రశ్నించదు. క్రైస్తవాన్ని దళితులు స్వీకరించడ వల్ల జాతీయత కొరవడుతుంది.

ఈ నేరాన్ని దళితులపై మోపే అవకాశం క్రైస్తవం కల్పించి దళితులను మరింత దూరం చేయడానికి దోహదం చేస్తుంది. క్రైస్తవం ఒక ప్రక్క గ్లోబలైజేషన్ ద్వారా రాజ్యాంగ హక్కులను హరించు వేస్తూనే మరో ప్రక్క దళితుల ఉద్ధరణ అంటూ జపం చేస్తుంది. దీనిలో మత విస్తరణ కాంక్ష వుంది. కుట్ర వుంది. మోసకారితనం వుంది. క్రైస్తవం కొద్దిమంది వ్యక్తిగత ప్రయోజనాలకి తప్ప సామాజిక ప్రయోజనానికి పనికిరాదు. ఈ దేశమూల వాసులు దళితులు దాని బధ్రతను కాపాడుకోవాల్సిన అవసరం దళితులకుంది. ఈ బౌద్ధమతం దళితులది. దానిని పునర్నించుకోవలసిన అసరం వారిమీదే వుంది.

క్రీస్టియానిజమూ, అంబేద్కరిజమూ అని కొట్టిమిట్టాడే కొంతమంది మిశ్రమవాదులు అంబేద్కర్ క్రైస్తవాన్ని ప్రజలకు మార్గదర్శకంగా సూచించినట్లు అసత్య ఆరోపణలు చేయడానికి ముందుకొస్తున్నారు. బౌద్ధపైన, అంబేద్కర్‌పైన అవగాహనలేని వ్యక్తులు ఇలా చేయడం నికృష్టం.

ఒకసారి షోలాపూర్‌లో క్రైస్తవులు అంబేద్కర్‌ను ఆహ్వానించి తమ మతంపై ఆయన అభిప్రాయాలను వినాలని కుతూహల పడ్డారు. అంబేద్కర్ చాలా నిర్మొహమాటి. ఏ విషయాన్నైనా కుండ బద్దలు కొట్టినట్లు చెప్పడం ఆయనకు ఆయనే సాటి. అంబేద్కర్ క్రైస్తవంపై విసిరిన వ్యంగ్యబాణాలకు మితి లేదు. "నన్ను ఆకర్షించిన ఒకే ఒక వ్యక్తి బుద్ధుడు. దళితులకు కావల్సింది బౌద్ధమే. దక్షిణ దేశపు క్రైస్తవులలో కుల వివక్షత వుంది వారు దానిని ఖండించరు" అని వ్యాఖ్యానించారు. దీనినిపట్టి క్రైస్తవాన్ని అంబేద్కర్ ఆహ్వానించినట్టా? వ్యతిరేకించినట్టా? క్రైస్తవాన్ని ఆయన కోరుకుంటే ఆయన దానిని ఎందుకు స్వీకరించలేదో ఈ మిశ్రమవాదులో సమాధానం చెప్పాలి. దళితులకు పూర్వ వైభవం ప్రాప్తించనుందని ఒకవైపు రాజ్యాంగంద్వారా హక్కులను కల్పిస్తూనే మరో ప్రక్క బౌద్ధం దళితుల ఉద్ధరణ ముడిపడి ఉందని కూడా ఇదే సభలో ఆయన అన్నారు.

సామాజిక పరంగా పుట్టుక రీత్యా, వంశపారంపర్యంగా హిందువులైన దళితులు హిందూ మతాన్ని వదిలి క్రైస్తవంలోకి మారడం అస్పృశ్యతా కళంకాన్ని

వదిలించుకోవడానికే. అయితే ఆ కళంకం క్రైస్తవంలోకి మారినా వదలలేదు. కారణమేమంటే క్రైస్తవాన్ని కూడా బ్రాహ్మణులు ఆక్రమించారు. 1497 సం॥లో వాస్కోడిగామా ఇండియా వచ్చిన తరువాత క్రైస్తవానికి క్రొత్తగా బలం చేకూరింది. 1542లో "ఫ్రాన్సిస్ గ్జేవియర్" రోమన్ క్యాథలిక్ మతాన్ని ఇండియాలో బాగా విస్తరింపచేయగలిగాడు. బ్రాహ్మణులు మేధావులు కనుక వారి ద్వారా మతాన్ని త్వరగా విస్తరింపచేయవచ్చునే భావనతో క్రైస్తవాన్ని బ్రాహ్మణులకు అప్పగించారు. దళితులు తమ ఉద్ధరణకై క్రైస్తవం పాటు పడుతుందని భావించిన, మత పెద్దల దృష్టి మాత్రం మత విస్తరణ మీదే నిలిపారు. ఆదిలో క్రైస్తవమంతా బ్రాహ్మణులే. వీరు బైబిలును కూడా తమకనుకూలంగా మార్చుకున్నారు. 1921 జనాభా లెక్కల ప్రకారం దేశంలో ముస్లింలు 6,87,35,233 మంది ఉండగా, క్రైస్తవులు 47,54,064మంది ఉన్నారు. 1931 జానాభా లెక్కల నాటికి ముస్లింలు 8 కోట్ల మంది కాగా, క్రైస్తవులు కేవలం 63లక్షల మంది మాత్రమే ఉన్నారు. అంటే ముస్లింలు కోట్లలో పెరుగుతుండగా, క్రైస్తవులు లక్షల్లో పెరిగారు. వీరిలో అత్యధికులు దళితులని గుర్తుంచుకోవాలి. క్రైస్తవంలో అస్పృశ్యతాభావం తాండవించినది కాబట్టే దళితులు క్రైస్తవం వైపు మొగ్గు చూపక ముస్లింలుగా మారారు.

దక్షిణ భారత దళిత క్రైస్తవ సంఘం వారు "సైమన్ కమీషన్"కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పిస్తూ పల్లార్, పర్య, మాల, మాదిగ కులాల వారమైన ఈ లక్షలాది క్రైస్తవులు హిందువులచే తిరస్కరించబడి, సాటి దళితులచే నిరాకరించబడి చివరకు చర్చిలలో కూడా అస్పృశ్యులుగానే చూడబడుతున్నామంటూ తెలుపుకున్నారు. దీనికి రామ్సే మెక్ డొనాల్డ్ వారు పరిస్థితిని గమనించి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రస్తావించబోగా బ్రాహ్మణ క్రైస్తవులు అడ్డుకున్నారు. దీనితో అస్పృశ్యులు క్రైస్తవాన్ని అవలంబించిన స్పృశ్యులు కాలేకపోయారు. దీని ఫలితంగా బ్రాహ్మణ క్రైస్తవులని, బ్రాహ్మణేతర క్రైస్తవులని రెండుగా విడిపోయారు. బ్రాహ్మణేతర క్రైస్తవులలో మరాఠీ క్రిస్టియన్, మహర్ క్రిస్టియన్, మాంగ్ క్రిస్టియన్, బంగి క్రిస్టియన్ ఇలా ఏ రాష్ట్రంలో క్రైస్తవులు ఆ రాష్ట్రంలో కులాల వారీగా విడిపోయారు.

"మానవ జీవనం పాపభూయిష్టమైనదని వారు మారు మనసుపొంది అంటే క్రైస్తవులై పాప క్షమాపణ నిమిత్తం ప్రార్థించినట్లయితే వారు పరలోక రాజ్యంనకు అర్హులగుదురని" బైబిలు చెబుతుంది. అంటే వారి సాంఘిక దాస్య బంధానికి సామాజిక విధానం కారణం అని కాకుండా, వారి పతనావస్థకు వారి పాపాలే కారణం అంటుంది. ఈ ధోరణి సామాజిక శాస్త్ర దృక్పథానికి పెద్ద సవాల్. ఈ విధంగా సామాజిక జీవన విధానంపై తిరుగుబాటు చేయకుండా దాస్య విముక్తి లేదన్న ఆలోచనకు ఆస్కారం లేకుండా పోయింది. మన పూర్వ జన్మనుండి సంక్రమించిన పాపాల కారణంగానే ఈ దుస్థితిలో ఉన్నామని భావించే హిందువుడిలాగే క్రైస్తవుడు నమ్ముతున్నాడు.

బ్రిటిష్ పాలకులు దేశం నుండి వెళ్ళిపోతూ పరిపాలనాధికారాన్ని హిందువులకు అప్పగించారు. దళిత, ముస్లిం, శిక్, క్రైస్తవ ఇత్యాది అల్ప సంఖ్యాక వర్గాలకు కొన్ని హక్కులు, రక్షణలు అవసరమని 1930లో లండన్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో అంబేడ్కర్ ప్రస్తావించబోతే క్రైస్తవ ప్రతినిధులు అందుకు అడ్డు చెప్పారు. మాకు కూడా హక్కులు, రక్షణలు కావాలని క్రైస్తవ సంఘాల నుండి ఎటువంటి విజ్ఞాపన రాలేదు. రాజ్యాంగ రచనా కాలంలో కూడా వీరు నిమ్మకు నీరెత్తినట్లు వుండిపోయారు.

క్రైస్తవం దళితుల ఉద్ధరణలో పూర్తిగా విఫలమయ్యింది. దళితులకు ఏమి జరిగినా, కనీసం సాటి దళిత క్రైస్తవుడికి ఏ హాని జరిగినా క్రైస్తవం పట్టించుకోదు. విముక్తి పోరులో క్రైస్తవం పాత్ర శూన్యం. వీరిలో సంఘటిత శక్తి లేదు. ఆంధ్రప్రదేశ్‌తో సహా అన్ని రాష్ట్రాలలోను క్రైస్తవులపై జరిగే దాడులకు ఏ క్రైస్తవుడు స్పందించకపోవడం ఇందుకు ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్‌లోని రామదుర్గంలో ఆర్.సి.ఎమ్. ప్రాథమిక పాఠశాలలోగాని, చర్చిలోగాని దళితులకు ప్రవేశంలేదు.

అంబేడ్కర్ దళిత క్రైస్తవులను గూర్చి చాలా ఆందోళన చెందాడు. వారి విషయంలో తన ఆలోచనలని ఒక గ్రంథరూపంలో వ్రాశారు. అందులో "ది కండీషన్ ఆఫ్ కన్వర్ట్" అనే చాప్టర్ చదివితే మానవత్వం ఉన్న ఎవరైనా కంఠతడి పెట్టవలసిందే. ముస్లింలకు, సిక్కులకు (దళితులకు) వచ్చినంత గుర్తింపు క్రైస్తవులకు ఎందుకు రాలేదు? దళితుల పోరాటాల్లో వారు ఎందుకు పాల్గొనరు? మత బోధనల్లో దళితుల ఉని

బాధలను, విముక్తి పోరును ఎందుకు ప్రస్తావించరు? వ్యక్తిగత ప్రయోజనాలను వదిలి సామాజిక ప్రయోజనాల కోసం క్రైస్తవ మేధావులు ఆలోచించాలి. అమెరికాలోని నల్లజాతీయుల బానినత్వాన్ని తెల్లజాతీయులు (క్రైస్తవులు) నిషేధించగలిగారా? అంబేద్కర్ వీరిని గూర్చి మాట్లాడుతూ "క్రైస్తవులంతా ఒక సమైక్య శక్తిగా రూపొందాలని నా కోరిక. అలా జరుగకుంటే భవిష్యత్‌లో వారెదుర్కొనే ప్రమాదాలెలాంటివో నేనూహించగలను. భారతీయత పేరుతో హిందూ మతోన్మాదులు చాలా తీవ్ర చర్యలకు పాల్పడవచ్చు" అని అన్నారు.

## అంబేద్కర్ బౌద్ధ స్వీకరణకు పూర్వ సంఘటనలు

అంబేద్కర్ బౌద్ధంపట్ల ఆయన పద్ధ అమితోత్సాహం, దళితుల పూర్వ వైభవం బౌద్ధంతోనే జరుగుతుందనే ఆయన ఆలోచన విధానానికి బౌద్ధ స్వీకరణకు ముందు సంఘటనలే సాక్ష్యాలు. 1951లో అంబేద్కర్ ఇండియన్ బుద్ధిస్ట్ సొసైటీని నెలకొల్పారు. 1954 అక్టోబర్ మూడవ తేదీన నా స్వంత తత్వజ్ఞానం అనే అంశంమీద మాట్లాడుతూ "స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం సమానత్వం ఈ మూడు దళితుల జీవితాలకు ఆధారాలు. వీటి బీజాలు ఫ్రెంచి విప్లవంలోనో అధవా రాజకీయాల్లోనో లేవు. బౌద్ధమతంలోనో ఉన్నాయ'ని చెప్పారు. 1954 డిసెంబరులో రంగూన్‌లో జరిగిన 'వరల్డ్ ఫెలోషిప్ ఆఫ్ బుద్ధిస్ట్' అనే సంస్థ ఏర్పాటు చేసిన సమావేశంలో అంబేద్కర్ హాజరై 'భగవాన్ బుద్ధుడు పుట్టిన దేశంలోనే ఆయన మతం క్షీణించిపోవడం ఆశ్చర్యంగా వుంది' అని తన విస్మయాన్ని వ్యక్త పరిచారు. ఇదే సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో పాళీభాష అధ్యయనాన్ని ఏ వ్యతిరేకత ఎదురుకాకుండా జోడించగలిగాను. జాతీయ చిహ్నాలు రాష్ట్రపతి భవనానికి ఎదురుగా అశోకుడి సింహాలను, జాతీయ పతాకంపై అశోక ధర్మ చక్రాన్ని పెట్టించగలిగాను. బొంబాయిలోను, ఔరంగాబాద్ జిల్లాలోను కాలేజీల్లో బౌద్ధ మత అధ్యయనానికి ప్రోత్సాహం లభించే టట్టు చేసాను. ఇంగ్లీషు, మరాఠీ, హిందీ, గుజరాత్ భాషలలో పాళీభాష నిఘంటువును తయారు చేసాను. అని చెప్పారు. ఇక్కడే బుద్ధుడి 2500 జన్మదిన వేడుకల్లో పాల్గొని బౌద్ధాన్ని స్వీకరిస్తానని నిశ్చయించుకున్నారు.

# అంబేద్కర్ బౌద్ధదీక్షకు నాగపూర్‌ను ఎందుకు ఎంచుకున్నారు?

1956 అక్టోబర్ 14న ఉదయం బాబాసాహెబ్ అంబేద్కర్ ధవళ వస్త్రాలు ధరించి సతీసమేతంగా, కార్యదర్శి రత్తూతో కలిసి లక్షలాది జనం కరతాళ ధ్వనుల మధ్య జయజయ ధ్వనులు మిన్ను ముట్టుతుండగా, భువన భాంతరాలు దద్దరిల్లుతుండగా దీక్షా వేదికను చేరుకున్నారు. వేదిక దగ్గర సాంచీ స్థూపపు నమూనాను కూడా అమర్చారు. కుశీ నగరానికి చెందిన మహస్థవీర చంద్రమణి తన శిష్యులతో అంబేద్కర్ దంపతులకు దీక్షా విధిని నిర్వహించారు. పాళీభాషలోని మంత్రార్థాలను మరాఠీభాషలో పంచశీలను, త్రిశరణాలను ఉచ్ఛరించారు. అదే సభలో 5లక్షల మంది దళితులు బౌద్ధ దీక్షను తీసుకున్నారు. ఆ మరునాడు జరిగినసభలో 8 లక్షల మంది బౌద్ధాన్ని అవలంభించటం ఒక అపూర్వ సంఘటన. ఇంత పెద్ద ఎత్తున మాల మాదిగలు బౌద్ధం వైపు అత్యుత్సాహంతో హృదయపూర్వకంగా పయనించడం బాబా పద్ధిన మునుపటి వైభవానికి వీరు రాజద్వారాలను తెరిచారు. అంబేద్కర్ చేసిన దళిత మహోద్యమానికి సువర్ణాక్షరాలతో లిఖించబడిన సంఘటన మిగిలి పోయింది. అంబేద్కర్ తీసుకున్న దీక్షా భూమి నేడు 'భిక్షు ఆనంద కౌశల్యాయనుని' ఆధ్వర్యంలో చక్కని విహార కేంద్రంగా రూపొందినది. అంబేద్కర్ స్మారక కళాశాల స్థాపితమైనది. బౌద్ధుల విహార కేంద్రంగా నేడిది ప్రసిద్ధం. అంబేద్కర్ స్వీకరించిన బౌద్ధ దీక్షను పత్రికలు ఏకైక అద్భుత సంఘటనగా చిత్రీకరించారు. నాగపూర్‌లోని హితవాద పత్రిక భారతదేశంలో బౌద్ధానికి పునః ప్రతిష్ఠ చేసి అంబేద్కర్ అశోక చక్రవర్తితో తుల్యుడయ్యాడన్నది. దళితులు బౌద్ధమత స్వీకారంతో తమ పూర్వ వైభవాన్ని చేరుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయనే భావనలు అంబేద్కర్ కళ్ళల్లో ఆనంద బాష్పాలుగా నిలిచి తాను అహోరాత్రులు పడ్డ శ్రమ, కష్టం నేడు ఫలించబోతున్నాయనే ఆశలు నిలువెల్లా నింపుకున్నారు.

ఆనాడి మహా సభలో బౌద్ధ దీక్షను స్వీకరించిన అశేష జన వాహిని ఉద్దేశించి ప్రసంగిస్తూ అంబేద్కర్ ఇలా అన్నారు. "ఈరోజు చాలా మంది మనుషుల్లో నేను

బౌద్ధ దీక్షకు ఈ నాగ్‌పూర్ ప్రాంతాన్నే ఎందుకు ఎంచుకున్నాననే ప్రశ్నవుంది. ఈ నగరం ఆర్.ఎస్.ఎస్. కార్యకలాపాలకు కేంద్రం అవడం వల్ల వారి కళ్ళముందు అద్భుతమైన పని ఏదో చేసి చూపించాలని నేను అనుకుని కావాలనే ఈ స్థల నిర్ణయం చేసానని కొందరంటున్నారు. ఇది నిజంకాదు. నాకలాంటి ఉద్ధేశ్యం లేదు. ఎవరి ముక్కుమీదో గిల్లి ఎవరికో కోపం కలిగించాలని గాని, ఎవరినో రెచ్చగొట్టాలనిగాని నాకు లేదు. ఇలాంటి కుత్రచేష్టలు చేయడానికి నాకు తీరికా లేదు. నాగ్‌పూర్‌లో ఇదే రోజున ఆర్.ఎస్.ఎస్. వారు ఊరేగింపు ఒకటి జరిపిస్తున్నారు కాబట్టి నేను ఇదే స్థలాన్ని ఎన్నుకోవడానికి మరో కారణమని మరికొందరు అనుకుంటున్నారు. ఇదీ నిజంకాదు. దీక్షా సమయంలో నాకు ఆర్.ఎస్.ఎస్. మాట కూడా తట్టలేదు".

"మరి దీక్షా భూమిగా ఈ పట్టణాన్ని నేను ఎందుకు ఎంచుకున్నట్టు అని ప్రశ్నించవచ్చు. దీనికి చారిత్రాత్మక విలువ ఎంతో వుంది. బౌద్ధ మతాన్ని ప్రచారం చేయడంలో 'నాగజాతి' వారే మొదటివారని చరిత్రకారులకు తెలిసిన విషయం. నాగులు ఆర్యేతరులు. ఆర్యులకు-నాగులకు మద్య బయంకర యుద్ధాలు జరిగినవి. నాగజాతి అయిన మనలను పూర్తిగా అంత మొందించాలని ఆర్యులు భావించినారు. దీనికి సంబంధించిన గాథలనేకం పురాణాలలోనే వున్నాయి. నాగజాతి వారసులమే మనం. బుద్ధుని మతాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేసిన నాగజాతి వారు ఈ నాగపూర్ వాస్తవ్యులు. ఈ ప్రాంతం గుండానే నాగ్ అనే, నది ప్రవహించేది. అందువల్లనే ఈ మహత్కార్యానికి నేను నాగ్‌పూర్‌ను ఎంచుకున్నాను. అని అంబేద్కర్ దళితులనుద్ధేశించి చెపుతూ, దళితులు పరిపాలకులైన రాజులుగా చక్రవర్తులుగా తమ పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలంటే రాజ్యాంగం ఒక తాత్కాలిక మార్గమని, బౌద్ధం మరొక శాశ్వత మార్గమని సూచించారు.

# ముగింపు

ఆర్యులరాకకి పూర్వం భారత ఉపఖండం యొక్క చరిత్ర సంస్కృతి ఆదర్శనీయమైనది. ప్రాచీన, మధ్య లోహయుగాల్లో దాని సంస్కృతి దశదిశలా వ్యాపించి తిరుగులేని ఆధిపత్యాన్ని వహించినది. సత్ సాంప్రదాయాలకు, సచ్ఛీలతకు, ధర్మపరిపాలనకు, న్యాయపరిరక్షణకు, సుహృద్భావ మానవీయతకు, కులరహిత, మత రహిత సమా నిర్మాణానికి ఇలా అన్ని రకాల సంస్కృతులకు భారత దేశమే ప్రపంచదేశాలకు గొప్ప వేదిక.. ఈ సంస్కృతులకు, ఘనచరిత్రకు కారకులు, భారతదేశాన్ని సువిశాల వేదికగా మలిచినది, భారతచరిత్రను నలుచెరుగులా వ్యాపింపచేసిన కృషీవలురు, భరతమాత సజీవ శిల్పాన్ని ఇంత మహోన్నతంగా చెక్కిన శిల్పులు, ప్రాచీన కాలంలోనే ఎప్పటికీ తరగని నవీనతను సృష్టించిన సృష్టికర్తలు ఈ దేశమూలవాసులైన అనార్య జాతుల వారు. అనేక వేల సంవత్సరాలపాటు భారత దేశంలో ఆధిపత్యాన్ని వహించిన దళిత జాతులు ఈ భారతమ్మ ముద్దు బిడ్డలు.

భారత దేశాన్నంతటిని సుభిక్షంగా పరిపాలించిన చక్రవర్తులైన మాల - మాదిగలు ఇతర దళితకులాలు బ్రాహ్మణ విషభావ జాలానికి నేడు అస్పృశ్యులుగా, అంతరానివారుగా బలైనారు. విద్య, వైద్య, సాస్కృతిక, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో వీరికి ప్రవేశం లేకుండా చేసింది ఈ హైందవ బ్రాహ్మణీజం. ఏ భారత దేశంలో దళితులు పాలకులుగా వెలుగొందారో ఆ దేశంలో వారిపుడు పాలితులుగా, కట్టు బానిసలుగా మారిపోయారు. మాలలు అధిష్టించిన రాజ సింహాసనాలు వలస పాలకుల వశమై పోయాయి. రారాజులుగా వెలుగొందిన దళితులు రాళ్ళెత్తుకోవలసిన దుస్థితి ఏర్పడింది.

భారతదేశంలో దళితులు వివిధ జాతి పేర్లతో ఏ విధంగా పిలువబడ్డారో, ఏవిధంగా రాజ్యాలను స్థాపించి ఏలినారో, వారి రాజరిక సంబంధాలు ఎలా వుండేవో ఈ గ్రంధంలో చూసాం. వాటికి అన్ని కోణాలనుండి నిదర్శనాలను చూసాం. ఈ సంఘటనలు దళజతులను ఈ దేశ వారసులుగా నిలబెడుతున్నాయి. అట్టడుగు పొరల్లో కారు చీకట్లను అలముకున్న దళితుల చరిత్ర ఇప్పుడు కాంతి రేఖలను చిమ్ముతుంది. ఎవరు

అస్పృశ్యులో, ఎవరు స్పృశ్యులో, ఎవరు చరిత్రహీనులో, ఎవరు చరిత్రను సృష్టించినవారో ప్రపంచ పటంపై స్పష్టంగా ఆవిష్కరించబడింది. దళితులు తమ పూర్వ వైభవాన్ని నెమరువేసుకుని చరిత్రను పునరావృతం చేసుకోవాల్సిన అవసరం వుంది. చరిత్ర రెండు సార్లు పునరావృతం అవుతుందని విజ్ఞులు చెపుతారు. ఒకసారి విషాదకరంగాను, రెండవసారి ప్రహసనంగాను జరుగుతుంది. ఇందులో దళిత జాతులపై ఆర్యుల విషాదకరమైన దాడి జరిగిపోయింది. ఇక రెండవసారి దళితజాతుల ఉన్నతి, దళిత రాజ్యం ప్రహసనంగా జరగవలసి వుంది. ఎత్తునుఎంతలోతుగా నాటితే అంత బలంగా దాని మొలక ప్రారంభమవుతుంది. అదే విధంగా దళిత జాతులు ఎంతహీనంగా చూడబడుతున్నారో అంత ఉన్నత స్థాయికి వీరు చేరుకుంటారనుటలో అతిశయోక్తి లేదు.

బ్రాహ్మణుల హైందవీకరణతో తలవంపులు తప్పని ఈ భారత దేశంలో నేటికి మనువు సూత్రాలు అమలవుతుండటంతో దళిత జాతులు ముక్తి మార్గంవైపు వెళ్ళలేక పోతున్నాయి. హిందువుల పిరికితనానికి, అసహనానికి ఈ కుల వ్యవస్థే నిదర్శనం. కుల వ్యవస్థను, బానిస వ్యవస్థనువారు నిర్మూలించరు. వాటిని మరింత పెంచి పోషించడానికే ఉత్సాహం చూపుతారు. కారణం- ఈ దుష్టవ్యవస్థతోనే, ప్రజలను అజ్ఞానంవైపు మళ్ళించడంలోనే వారి మనుగడ ఆధారపడి వుంది.

బ్రాహ్మణిజంపై బాబాసాహెబ్ అంబేద్కర్ జరిపిన అజేయమైన సామాజిక విప్లవం భారతదేశానికి నిజమైన స్వర్ణయుగం. అంబేద్కర్ నినదించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం బ్రాహ్మణ వాదులకు ఏ మాత్రం గిట్టవు. సమానత్వంలో హిందువులకుమనుగడలేదు. సమానత్వం వైపు ప్రజలు మళ్ళకుండా వారు ఎలాంటి అఘాయిత్యాలనైనా ప్రోత్సహిస్తారు. చివరకు ప్రాణత్యాగానికి కూడా వారు సిద్ధమే. దళితుల విముక్తి కోసం అనేక మార్గాలను వారి ముందుంచారు. బ్రాహ్మణిజాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి బౌద్ధంవైపు దళితులు పయనించాలి. బౌద్ధం ఉన్నంతకాలం ఈ దేశంలో దళితులు అద్వితీయంగా వెలుగొందారు. సమానత్వంతో భారతదేశం పునీతమైనది. బౌద్ధంలోనే తిరిగి దళితులు తమ పూర్వ వైభవాన్ని సంతరించు

కొగలరనడంలో సందేహం లేదు. అంబేద్కర్ బావజాలాన్నా మట్టుపెట్టడానికి, దళితులను మరింత హీనస్థితికి దగజార్చడానికి అగ్రకుల పెత్తందారీ వ్యవస్థలు ఉచ్చులు పన్నుతున్నాయి. దళిత కులాల మధ్య హైందవ కులాలు ఏర్పరచే అగాధాలకు దళితులు మోనపోకుండా జాగ్రత్త పడవలసిన అవసరం వుంది. అంబేద్కర్ చూపిన మార్గంలో వారి పయనం సాగవలసి వుంది. దళిత రాజ్యస్థాపనకు దళితులుసన్నద్ధులు కావాలి. ఆ రోజు తొందరలోనే ఉందని ఆశిద్దాం.


ఎంతో కష్టించి సంపాదించన ఈ దళిత ప్రజాహక్కుల ఉద్యమ రధాన్ని చేతనైతే మీరూ ముందుకు తీసుకు వెళ్ళండి. దయచేసి వెనక్కు తీసుకెళ్ళవద్దు.

...డా॥బి ఆర్ అంబేద్కర్

# రిఫరెన్స్ బుక్స్


| | | |
|---|---|---|
| 1 | చరిత్ర అంటే ఏమిటి? | ఇ.హెచ్.కార్ |
| 2 | ప్రాచీన భారతదేశ చరిత్ర | డి.డి కోశాంబి |
| 3 | ఆంధ్రుల చరిత్ర, సంస్కృతి | కంబంపాటి సత్యనారాయణ |
| 4 | మానవ జాతులు | డా॥.జి.గొల్లారెడ్డి |
| 5 | దళితుల చరిత్ర | కత్తిపద్మారావు |
| 6 | మాల-మాదిగల ప్రాచీన చరిత్ర | బొనిగల రామారావు |
| 7 | కులం పునాదులు | కత్తిపద్మారావు |
| 8 | అస్పృశ్యులెవరు | అంబేద్కర్ |
| 9 | శూద్రులెవరు | అంబేద్కర్ |
| 10 | తరతరాల భారత చరిత్ర | రొమిల్లా థాపర్ |
| 11 | భారతీయ సంస్కృతి | బి ఎస్.ఎల్. హనుమంతరావు |
| 12 | భారతదేశచరిత్ర-ప్రాచీనయుగం | కె కృష్ణారెడ్డి |
| 13 | ఋగ్వేద ఆర్యులు | రాహుల సాంకృత్యాయన్ |
| 14 | బాబాసాహెబ్ అంబేద్కర్ | బి.విజయభారతి |
| 15 | బాబాసాహెబ్ అంబేద్కర్ | వసంతమూన్ |
| 16 | హిందూ సామ్రాజ్యవాద చరిత్ర | స్వామి ధర్మ తీర్థ |
| 17 | భగవద్గీత-ఒక పరిశీలన | బి.ఆర్ అంబేద్కర్ |
| 18 | బౌద్ధ దర్మాన్ని గురించిన అంబేద్కర్ ప్రసంగాలు | బొజ్జా తారకం |

| | | |
|---|---|---|
| 19 | గౌతమ బుద్ధుడు-బౌద్ధ ధర్మము | బి.హెచ్.తిరుపతి |
| 20 | వేదాల్లో ఏమున్నది | కొడవటి గంటి కుటుంబరావు |
| 21 | కుల నిర్మూలన | డా॥బి.ఆర్.అంబేద్కర్ |
| 22 | మనుస్మృతి | |
| 23 | మహాభారతం | |
| 24 | రామాయణం | |
| 25 | అంబేద్కర్ ఆలోచనావిధానం | డా॥ యెండ్లూరి |



72,858

THE GAZETTE OF INDIA New Delhi, Monday, June 4,1990 Seperate paging is given to this part in order that it may be filed as a seperate compilation MINISTRY OF LAW AND JUSTICE (Legislative Department) New Delhi the 4th June 1990 Jyeistha 14, 1992 (Saka) The following Act of Parliament recieved the assent of the President on the 3rd june 1990, and is here by published for generel information THE CONSTITUTION (SHEDULED CASTES) ORDERS (AMENDMENT) ACT 1990 No 15 of 1990 (3rd june 1990) An Act further to amend the Constitution (Sheduled Castes) Order, 1950 and the Constitution (Sheduled Castes) (Union Terntones) Order,1951 and to amend the Constitution (Jammu Kashmir) Sheduled Castes Order,1956, the Constitution (Dadra and Nagar Haveli) Sheduled Castes Order, 1962, the constitution (Pandicherry ) Sheduled Castes Order, 1964and the constitution (Sikkim) Sheduled Castes Order,1978 Be it enacted by Parliament in the Forty first year of the Republic of India as follows Short title

1 This Act may be called the Constitution Sheduled Castes Orders (Amendment) Act, 1990 Amendment of the Constitution (Sheduled Castes) Order, 1950

2 In paragraph 3 of the Constitution (Sheduled Castes) Order, 1950, for the words "or the Sikh" the words "the Sikh and the Buddhist" , shall be substituted

V S RAMADEVI Secy to the Govt of India

GOVRNMENT OF ANDHRA PRADESH SOCIAL WELFARE (J) DEPARTMENT Memo No 23143/J1/90-1 Dated 28-8-1990 sub -Removel of bar on the Sheduled Castes Converts to Buddhism from being deemed to be members of the Sheduled Castes Ref - Govt of India, Ministry of Welfare, New Delhi Lr No 12016/28/90-SCD(R Cell), dt 31-7-1990


A copy of the reference cited together with the Gazette of India, dt 4-6-1990 is communicated here with to all the concerned mentioned here under for information

K A V SRI RAMA SARMA Deputy Secretary to Government

Copy of : From Govt of India, Ministry of Welfare, New Delhi , Lr No 12016/38/90- SCD(R Cell), dt 31-7-1990 addressed to the Secretary Sch Castes/Sch Tribes Welfare Department of all the State Governments/U T. Administrations Sub - Removel of bar on the Sheduled Castes Converts to Buddhism from being deemed to be members of the Sheduled Castes

Sir, A copy of the Constitution (Sheduled Castes) Orders (Amendment) Act 1990 which recieved the assent of the President on the 3-6-1990 and published in the Gazette of India on 4-6-1990, is enclosed for taking further necessary action at your end

Yours Faithfully Sd/- (B N SRIVASTAVA ) DIRECTOR


दीक्षा भूमि - नागपुर

పిల్లి రాంబాబు

# ఆది భారతీయులు

Adi Bharateeyulu



1. సింధూనాగరికతా నిర్మాతలు దళితులు
2. శివభక్తులైన దళితులు
3. చక్రవర్తులుగా వెలుగొందిన నాగులు
4. నాటి ద్రావిడ, నాగ వంశీయులే నేటి దళితులు
5. గోమాంసాన్ని భక్షించినది బ్రాహ్మణులా ? దళితులా ?
6. రామాయణ కథానాయకుడు రావణుడే
7. బౌద్ధ ఆరామాలపై హిందూ దేవాలయాలు.
8. మౌర్య వంశం దళితులదా?
9. దళితులు బౌద్ధాన్ని ఎందుకు స్వీకరించాలి?